తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 89, పేజీలు : 12 వెల : 8.00











శనివారం తిరుమలలో గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

## సాంప్రదాయదుస్తుల్లో వెంకన్న ఆశీస్సులందుకున్న గవర్నర్ జస్టిస్ నజీర్

**తిరుమల, ఏప్రిల్ 29ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా మంచిజరగాలని, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ ప్రార్థించారు. గవర్నర్ హోదాలో తొలిసారిగా శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో సాంప్రదాయ దుస్తులు ధరించి కుటుంబ సభ్యులతో కలసి తిరుమల ఆలయ వద్దకు విచ్చేశారు. ఇక్కడ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరుని దివ్యమంగళరూపాన్ని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రం అందజేశారు.
ఆలయంలోపల అద్యంతం ఆధ్యాత్మికతతో స్వామి వారిసేవలో తరించారు. అంతకుముందు గవర్నర్ జస్టిస్ నజీర్ తిరుమల క్షేత్రసాంప్రదాయం ప్రకారం తొలుత వరాహ స్వామిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.
గవర్నర్ పర్యటనలో ప్రిన్సిపల్ కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, 1టౌన్ సిఐ జగన్మోహన్‌రెడ్డి, వసతి కల్పన డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ పాల్గొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7156, మృతి 25 మంది

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7156 కేసులు నమోదయ్యాయి. మృతి 25 మంది. ఆగస్టువరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,39,515కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,56,693మంది కోలుకోగా 51,314మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,508 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,64,977కి చేరగా, 80,11,747మంది వరకు కోలుకున్నారు.1,48,513మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,93,429కి చేరింది.అందులో 68,09,803మంది కోలుకున్నారు.71,815మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,083కి చేరింది.అందులో 40,44,331 మంది కోలుకున్నారు.40,347మంది మరణించారు.

# ఇక పట్టణాలకు కొత్త శోభ

>>ట్రాఫిక్ జంక్షన్లు, వాటి నిర్మాణాంశాలపై పర్యవేక్షణకు వీలుకుదురుతుందన్నారు. రాష్ట్రంలోని 4,119 వార్డు సచివాలయాల పరిధిలో ఈ మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలన్నారు.వార్డు సచివాలయాల కార్యదర్శులు తమ పరిధిలో ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు తనిఖీలు చేయాలన్నారు.తమ పరిధిలోని సుమారు ఆరు/ఏడు కిలో మీటర్లు మేర నిరంతర పర్యవేక్షణతో పాటు పైన పేర్కొన్న వాటిపై నిరంతర తనిఖీలు చేస్తామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడేళ్లలో టిడ్కో ఇళ్ల కోసం రూ.4500లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారులు నివేదికను అనుసరించి సీఎం జగన్ తెలిపారు.కనీసంగా మరో రూ.6వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు,మంచినీరు,మురుగునీటి శుద్ధి వంటి కనీస సదుపాయాలు లేకుండా టిడ్కో ఇళ్ల గతంలో ప్లాన్ చేసారన్నారు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిపై దృష్టి పెట్టిందన్నారు.పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు, మురుగునీటి శుద్ధి వంటి కనీస సదుపాయాలను ఏర్పాటు చేస్తోందన్నారు.ఇవి లేక పోతే టిడ్కో ఇళ్లన్న కాలనీలు మళ్లీ మురికి వాడలుగా మారుతాయన్నారు. టిడ్కోఇళ్లను అత్యంత సుందరంగా, సమస్త సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు.నగరపాలక సంస్థలు,పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్ధిని కీలకంశంగా తీసుకోవాలన్నారు.16762 రోడ్లకు సంబంధించి 4396.65 కిలో మీటర్ల మేరకు రోడ్ల నిర్మాణం కోసం రూ.1826.22 కోట్ల ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు..ఎయిర్‌పోర్టుల నుంచి నగరాలకు వెళ్లే రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విజయవాడ (గన్నవరం) నుంచి విజయవాడ నగరంలోకి వచ్చే రోడ్డును, భోగాపురం విమానాశ్రయంనుంచి విశాఖపట్టణం నగరంలోకి వెళ్లే రహదారులు అందంగా తీర్చిదిద్దాలన్నారు. మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేకదృష్టి పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. శుద్ధి చేసిన తర్వాతనే అవి కాల్వల్లోకి, నదుల్లోకి చేరాలన్నారు.ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఎక్కడెక్కడ మురుగునీటి శుద్ధి సదుపాయాలు ఉన్నాయి, లేదని గమనించాలన్నారు.
విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు.విజయవాడ నగరంలోని కాల్వ గట్లపై ఉద్యానాల ఏర్పాటు కీలక కావాలన్నారు.వీటిని పర్యాటకులను విశేషంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గమనించి,ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటి వరకు విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు అందివ్వాలన్నారు.నగరాలు,పట్టణాల్లో నిర్మాణంలో వున్న ఫ్లైఓవర్లను,ఆర్వోబీలను సత్వరమే పూర్తి చేయాలన్నారు.అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల కేటాయిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.నగరపంచాయతీ,పురపాలక,నగరపాలక పరిపాలనా వ్యవస్థల్లో ప్రజలకు సదుపాయం కల్పించేందు కోసమే ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువస్తోందన్నారు. మంచినీటి, అంతర్గత రహదారులు, మురుగునీటి పారుదల తదితర వ్యవస్థల్లో అత్యంత ప్రయోజనకరమైన మార్పులను తెస్తామని స్పష్టం చేసారు. సామాన్య,మధ్య తరగతి కుటుంబాలన్నింటికీ కచ్చితంగా ఇంటి సౌకర్యం కల్పిస్తామన్నారు. విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదికను తీసుకురావాలన్నారు.సుమారు 75 కిలోమీటర్ల మేరకు మెట్రో రైల్ ప్రతిపాదనలను జరిగినట్లు వివరించారు.రాష్ట్రంలో మహిళా మార్ట్‌ల విజయవంతంగా నడుస్తున్నాయన్నారు.వీటికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం అవసరమన్నారు.జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్(ఎంఐజీ అవుట్లు) కోసం ఇప్పటి వరకు 82 అర్బన్ నియోజకవర్గాల్లో 6791 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు.అమరావతి కరకట్టరోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే విద్యుత్తు స్తంభాలు తొలిగించినట్లు అధికారులు నివేదిక స్పష్టం చేసిందన్నారు. సీడ్‌యాక్సెస్ రోడ్డు(ఇ-3)పైన దృష్టి పెట్టి అధికారులు పనిచేయాలన్నారు.
శ్రీకాకుళం,విజయనగరం, గుంటూరు, వైఎస్సార్ కడపజిల్లా, కర్నూలు,శ్రీసత్యసాయి,తిరుపతుల్లో రెండు చోట్ల మొత్తం 854.9 లేఅవుట్లలో పనులు వేగవంతంగా సిద్ధం చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలు, కార్పోరేషనుల్లో రహదారి వ్యవస్థపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు.గుంతలు పడితే వెంటనే పూడ్చి వేయాలన్నారు. నాడు,నేడు పథకం కింద మున్సిపాలిటీలు,కార్పోరేషనుల్లో రోడ్ల నిర్మాణం,మరమ్మత్తులు,నిర్వాహణ పనులు జూన్ నాటికి అధికారులు దృష్టి పెట్టి పూర్తి చేయాలన్నారు.విశాఖ మెట్రోపాలిటీన్ పనులను ప్రతిష్టాత్మంగా తీసుకోవాలన్నారు.ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికలను రూపొందించాలన్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లో భాగంగా కోచ్‌ల డీజైన్,దీంతో పాటుగా స్టేషన్లులో ఉండే సౌకర్యాలు తదితర వివరాలు సమగ్రంగా ఉండాలన్నారు.విశాఖ,విజయవాడ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.నగరాల సుందరీకరణ విషయంలో శ్రద్ధ పెట్టాలన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే దిశలో రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్‌లు తీర్చిదిద్దబడాలన్నారు.



నృత్యకళాకారులతో కలిసి నాట్యం చేస్తున్న మంత్రి రోజా

# ఆంధ్ర నాట్యాన్ని విశ్వవిఖ్యాతం చేస్తాం

## మంత్రులు రోజా, అంబటి

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర నాట్యాన్ని విశ్వవిఖ్యాతం చేస్తామని మంత్రులు ఆర్కే రోజా,అంబటి రాంబాబు అన్నారు. విజయవాడ శ్రీ తుమ్మలపల్లివారి కళా క్షేత్రంలో ప్రపంచ నాట్యదినోత్సవాల్లో భాగంగా శనివారం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కూచిపూడి, భారత నాట్యంతో పాటు సంప్రదాయ నాట్యాలకు మంచి ప్రోత్సహం ఇస్తామన్నారు. మన సంప్రదాయక నృత్యరీతిలకు ప్రాశ్చాత్య నాట్యాలు ఎంత మాత్రం సరితూగవన్నారు.
నాట్యంలో అపార ప్రతిభను కన్పరిచిన వారికి సాంస్కృతికశాఖ పూర్తి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. నృత్య కళాకారులు ప్రత్యేక ప్రోత్సాహాలు, క్షేత్ర స్థాయి నుంచి నృత్యపోటీలు నిర్వహించి అవార్డులు ఇస్తామన్నారు. నాట్యరీతులన్నింటికి ప్రభుత్వం మంచి ప్రోత్సహం అందిస్తామన్నారు.వివిధ ప్రాంతాల నుంచి ప్రఖ్యాత నృత్యకులు తమ ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో చేసారు.అత్యంత ఆహ్లాదకరంగా ఈ ప్రదర్శనలు చేసారు.
ఈ నృత్య ప్రదర్శకులతో కలిసి మంత్రి రోజా నర్తించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక అంశాలను హవభావాలతో నృత్యరూపకంగా ప్రదర్శించే అవకాశం భారతీయ నృత్యరూపకాలకే ఉందన్నారు. కూచిపూడి సహజత్వానికి దగ్గరైన అంశాలతో ఉంటుందన్నారు. భామా కలాపం నృత్యరూపక ప్రదర్శన అద్భుతమన్నారు.కూచిపూడితో కలిపి భారత నాట్యం చేసే మంచి డ్యాన్సర్లు మనకు ఉన్నారన్నారు. ప్రపంచ నాట్య దినోత్సవాల్లో భాగంగా రోజా పలువురు నృత్యకారిషణిలు అవార్డులతో, ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు.

# కార్మికులు

>> తాలు వచ్చాయన్నారు. ఇదే సమయంలో కార్మికులు అందరూ నిరవధిక సమ్మెను విరమించి ఆదివారం నుంచి విధుల్లో చేరుతున్నట్లు హామీ ఇవ్వడంతో ఇకపై టిటిడిలో పారిశుధ్య కార్మికులకు కష్టాలు ఉండవన్నారు. అన్ని విధాలా ఆదుకుంటున్నామని, సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలిగించకుండా పనిచేస్తామని హామీ ఇచ్చారని డాక్టర్ చెవిరెడ్డి తెలిపారు. కార్మికుల కష్టాలు తెలుసుకుని కుటుంబసభ్యుడిగా వారిపట్ల సానుకూలంగా స్పందించిన చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి 3వేలమంది కాంట్రాక్టుకార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొట్టివేత

>>బెయిల్ ఇవ్వాలని న్యాయవాదులు కోరారు. వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి సిబిఐ అధికారులకు సహకరించారని వారు తెలిపారు. అయితే సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌నువ్యతిరేకించారు. వివేకా హత్యకేసులో భాస్కర్ రెడ్డి కీలకమైన నిందితుడని, ఈ కేసు విచారణ కీలక దశలో వున్నందున, ఈ తరుణంలో ఆయ నకు బెయిల్ ఇవ్వడం సరైంది కాదని వారు కోర్టుకుతెలిపారు. ఇదే సమయంలో భాస్కర్ రెడ్డి సాక్షులను ప్రభావితం చేసే అవకాశం వుంద ని వారు తెలిపారు. ఇరువ ర్గాల వాదనలు విన్న సిబిఐ కోర్టు భాస్కర్ రెడ్డికి మే నెల 10వ తేదీ వరకు రిమాండు విధించింది. దీంతో సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డిని తిరిగి చంచల్‌గూడ జైలు కు తరలించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:29/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 274348
2nd Prize Rs.7000/- 85014
3rd Prize Rs.3500/-
05324 12224 19250 46372 59733
75702 85695 90524 97870 97911
4th Prize Rs.200/-
1638 4208 4646 4922 6434 6531 7099
7769 8082 9849
5th Prize Rs.100/-
1409 1466 2561 3451 3866 4144 4741
5238 6602 8775
6th Prize Rs.50/-
0127 1904 2710 4119 5390 6739 8818
0613 1939 2961 4222 5511 6761 9296
0672 1942 2982 4232 5540 6767 9300
0772 1987 3188 4386 5585 6921 9306
1042 2118 3194 4458 5613 7487 9584
1061 2187 3197 4655 5800 7666 9615
1184 2249 3257 4671 5804 7803 9648
1437 2272 3453 4709 6028 7831 9821
1472 2281 3461 4852 6090 7989 9902
1521 2282 3675 4868 6137 8088 9935
1562 2328 3725 4924 6466 8101
1703 2333 3889 5006 6472 8118
1705 2361 3913 5021 6614 8333
1729 2418 3992 5132 6617 8410
1774 2493 4084 5372 6716 8478

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 449973
2nd Prize Rs.7000/- 49560
3rd Prize Rs.3500/-
14802 38678 61787 64097 75075
84557 86307 86425 96277 96788
4th Prize Rs.200/-
0137 3349 3421 3546 5448 5728 6093
6220 8482 8586
5th Prize Rs.100/-
0083 4089 4717 5451 5845 6046 8188
8249 9085 9155
6th Prize Rs.50/-
0037 0943 2573 4291 5583 7846 9111
0064 1073 2599 4667 5677 7911 9451
0094 1129 2670 4703 5768 8074 9471
0144 1302 2716 4707 5841 8141 9555
0154 1532 2723 4750 6119 8309 9564
0202 1536 2759 4757 6681 8319 9685
0285 1607 2859 4792 6691 8371 9720
0286 1616 3050 4828 6709 8382 9789
0287 1702 3123 5022 6943 8483 9831
0331 1738 3248 5108 7032 8689 9833
0340 1925 3567 5181 7126 8767
0501 1938 3621 5316 7293 8838
0548 1982 3766 5369 7362 8926
0670 2275 4103 5406 7608 9075
0757 2356 4269 5447 7736 9078

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:29/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 742159
2nd Prize Rs.7000/- 72099
3rd Prize Rs.3500/-
01506 01968 19627 54599 57721
65010 65066 71079 77384 83389
4th Prize Rs.200/-
0304 0403 0910 1538 5778 7167 7707
7888 8962 9134
5th Prize Rs.100/-
4592 4821 4881 4892 5565 6054 7309
8397 9494 9809
6th Prize Rs.50/-
0162 1837 3875 5104 6673 7940 9352
0208 1845 3934 5111 6814 8005 9499
0246 1896 4075 5143 7070 8199 9526
0298 2077 4082 5152 7235 8506 9549
0577 2486 4145 5202 7236 8708 9617
0591 2643 4196 5453 7250 8758 9648
0614 2819 4225 5653 7251 8764 9687
0675 2892 4276 5726 7405 8891 9775
0713 2944 4311 5737 7439 8915 9793
0965 3046 4322 5999 7481 8976 9914
1011 3164 4486 6032 7520 9079
1042 3284 4629 6417 7567 9222
1121 3434 4773 6466 7585 9239
1275 3621 4784 6512 7621 9302
1794 3662 4826 6660 7725 9318

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 983864
2nd Prize Rs.7000/- 63093
3rd Prize Rs.3500/-
08784 13909 14117 16405 42607
47180 65397 84484 86643 88192
4th Prize Rs.200/-
2227 2456 2567 3849 5875 5927 6307
6549 7515 8571
5th Prize Rs.100/-
1765 2288 3188 4600 4604 4994 7164
7338 9412 9930
6th Prize Rs.50/-
0049 0921 2922 4413 6264 7615 9229
0094 0937 2955 4671 6356 7835 9294
0147 1018 2968 4969 6488 7850 9369
0212 1105 3394 5060 6616 7962 9501
0422 1384 3578 5292 6638 8165 9521
0471 1496 3726 5344 6774 8467 9556
0506 1687 3770 5371 6793 8524 9617
0533 1709 3888 5468 6833 8588 9632
0536 1859 3961 5528 6915 8671 9825
0577 1973 4042 5574 7034 8945 9927
0655 2026 4182 5777 7146 9001
0668 2296 4238 5843 7178 9002
0805 2538 4261 5985 7199 9066
0870 2565 4278 6005 7418 9086
0894 2819 4287 6169 7563 9181

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:29/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 614537
2nd Prize Rs.7000/- 14592
3rd Prize Rs.3500/-
02100 21144 37355 39225 47077
49395 64921 76231 79755 93248
4th Prize Rs.200/-
0000 2171 2412 5035 5120 5184 5616
7196 8638 9146
5th Prize Rs.100/-
1251 1772 2557 3075 3399 6504 6741
8420 8563 9959
6th Prize Rs.50/-
0067 1124 3015 4550 6320 7531 9090
0179 1342 3033 4650 6611 7627 9202
0262 1403 3099 5094 6706 7711 9203
0306 1457 3105 5186 6720 7725 9262
0410 1476 3121 5247 6731 7902 9382
0608 1611 3174 5305 6830 8091 9526
0632 1781 3445 5456 6847 8139 9613
0640 2217 3791 5458 6983 8250 9646
0648 2321 4020 5509 7036 8304 9669
0708 2365 4071 5567 7078 8400 9986
0725 2566 4193 5756 7114 8449
0773 2783 4206 5817 7125 8505
0811 2914 4482 5860 7399 8517
0903 3004 4522 6032 7415 8713
1043 3011 4532 6280 7467 8961

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 314482
2nd Prize Rs.7000/- 37793
3rd Prize Rs.3500/-
07928 11860 18582 20843 42442
44462 44900 58626 63667 86736
4th Prize Rs.200/-
0192 1437 1902 3063 4193 4352 7740
7856 8341 8412
5th Prize Rs.100/-
0681 1103 1202 4515 4751 5223 6713
8504 8928 9085
6th Prize Rs.50/-
0011 1115 2366 3593 6034 7717 8975
0040 1134 2379 3876 6138 7749 9024
0111 1227 2405 4062 6252 7788 9130
0221 1290 2610 4476 6283 7810 9218
0357 1308 2653 4548 6288 8013 9368
0376 1328 2692 4680 6334 8422 9417
0443 1522 2716 4715 6424 8477 9437
0458 1623 2938 4730 6528 8544 9589
0462 1681 2958 4762 6754 8702 9696
0582 1781 3008 4785 6784 8712 9987
0594 1954 3025 4808 6960 8848
0813 1961 3058 5347 7083 8863
0884 2017 3191 5723 7165 8890
0973 2065 3209 5771 7323 8917
1047 2138 3484 5841 7407 8918

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:29/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 252914
2nd Prize Rs.7000/- 91355
3rd Prize Rs.3500/-
07319 13093 20622 21067 22366
61478 64430 71645 80298 99112
4th Prize Rs.200/-
0376 0709 2946 3012 3223 4134 4837
6846 9427 9509
5th Prize Rs.100/-
0793 1537 2399 2721 2863 4475 7011
7707 8962 9116
6th Prize Rs.50/-
0023 1601 2455 4024 5434 7108 8585
0080 1671 2504 4028 5527 7295 8721
0106 1702 2633 4176 5584 7349 8796
0164 1738 2787 4454 5645 7430 8863
0270 1758 2811 4491 5664 7441 8972
0336 1764 2944 4676 5784 7590 9038
0423 1792 3127 4737 5872 7695 9328
0441 1870 3343 4784 5886 7702 9480
0588 1908 3463 4821 6177 7804 9674
0614 1983 3575 4825 6339 7866 9787
0822 2221 3707 4856 6438 7885
0937 2245 3756 4899 6609 7927
1395 2265 3783 5075 6619 8399
1507 2326 3901 5303 6649 8412
1546 2347 3912 5319 6952 8422

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 746790
2nd Prize Rs.7000/- 76566
3rd Prize Rs.3500/-
03515 05678 13357 20941 35691
42624 45110 52105 80721 84842
4th Prize Rs.200/-
2152 2500 2949 3740 4918 7251 7506
8208 8327 8458
5th Prize Rs.100/-
0605 0670 2812 3312 3898 4503 6674
6785 7632 8187
6th Prize Rs.50/-
0056 1670 2946 4666 5781 7423 8941
0252 1825 3077 4674 5889 7548 9143
0255 1867 3204 4742 5923 7578 9154
0309 1875 3320 4779 5928 7655 9239
0462 2036 3339 4898 5996 7692 9616
0629 2112 3399 5155 6197 7716 9721
0747 2162 3486 5158 6361 7760 9753
0760 2178 3555 5308 6550 7902 9765
0846 2220 3758 5473 6555 7981 9842
0911 2421 3920 5512 6579 8198 9907
1161 2505 3927 5552 6638 8279
1179 2577 4012 5641 7275 8299
1249 2810 4021 5666 7358 8605
1360 2819 4156 5744 7404 8841
1528 2861 4181 5766 7407 8912

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:29/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 422907
2nd Prize Rs.7000/- 37421
3rd Prize Rs.3500/-
01963 22000 34461 44611 56256
77348 77974 79943 81835 86263
4th Prize Rs.200/-
0807 1413 1603 1677 4529 4850 5081
7779 8539 8866
5th Prize Rs.100/-
0144 2480 2734 3368 4153 5331 7032
7528 9441 9715
6th Prize Rs.50/-
0029 1339 3082 4877 6138 7397 9262
0119 1349 3153 4927 6183 7449 9273
0171 1376 3412 5035 6211 7618 9453
0237 1437 3457 5040 6234 7889 9530
0240 1547 3627 5116 6524 7990 9543
0278 1597 3756 5246 6541 8003 9564
0459 1709 3770 5364 6706 8067 9735
0475 2242 3843 5623 6813 8212 9785
0744 2321 3882 5637 6821 8259 9852
0857 2496 3917 5668 6830 8269 9873
0939 2760 4046 5720 6999 8319
1007 2880 4149 5935 7007 8507
1028 2887 4178 5955 7069 8703
1070 2987 4266 6065 7204 8760
1297 3081 4838 6135 7245 9168

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 137510
2nd Prize Rs.7000/- 54295
3rd Prize Rs.3500/-
06074 11510 15685 24719 29077
30358 52030 54811 55792 82046
4th Prize Rs.200/-
0199 1549 2542 2654 6084 6369 7069
8040 8121 8944
5th Prize Rs.100/-
0276 1769 4258 4991 5163 5242 6930
7084 8168 8886
6th Prize Rs.50/-
0134 1212 2986 4498 5592 8457 9559
0163 1341 3007 4553 5804 8731 9633
0202 1389 3153 4658 5976 8812 9635
0393 1632 3255 4744 6357 8822 9648
0440 1961 3318 4831 6470 8824 9693
0443 1976 3320 4958 6514 8855 9733
0482 2038 3514 5042 6543 8856 9759
0507 2107 3662 5116 6566 8916 9850
0760 2226 3719 5305 6784 8975 9871
0800 2279 3758 5328 7042 8981 9988
1123 2369 3764 5337 7358 9029
1134 2482 3836 5343 7359 9158
1142 2573 4004 5434 7511 9374
1144 2663 4381 5446 7980 9480
1190 2773 4442 5572 8437 9511

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:29/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 948703
2nd Prize Rs.7000/- 83207
3rd Prize Rs.3500/-
15627 26658 37126 48306 59165
61238 72269 83731 83926 94408
4th Prize Rs.200/-
0684 1763 1806 2972 3435 5361 5411
5767 9156 9434
5th Prize Rs.100/-
0014 0376 0745 2001 3804 4237 5617
5709 6176 8308
6th Prize Rs.50/-
0019 1722 3988 5277 6861 7996 8996
0045 1791 4054 5516 7084 8041 9004
0055 1937 4133 5793 7147 8069 9070
0069 2131 4199 5822 7153 8140 9074
0099 2155 4285 6014 7251 8184 9541
0475 2237 4388 6052 7274 8191 9587
0608 2290 4405 6081 7408 8192 9654
0659 2675 4472 6150 7475 8193 9777
0665 3106 4547 6338 7493 8230 9871
0702 3230 4774 6389 7518 8275 9899
0837 3459 4888 6521 7520 8329
0862 3566 4900 6602 7642 8484
1108 3615 5073 6629 7883 8514
1269 3766 5092 6690 7955 8852
1643 3805 5268 6741 7987 8943

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 214236
2nd Prize Rs.7000/- 82751
3rd Prize Rs.3500/-
14788 25505 36446 47452 58534
69220 69890 71294 82275 93113
4th Prize Rs.200/-
0671 2094 3173 3350 3463 3549 5797
6357 6839 8895
5th Prize Rs.100/-
0595 0821 1560 2828 3296 4034 4917
5213 6180 8675
6th Prize Rs.50/-
0562 1873 3333 5288 6732 7822 9059
0736 1989 3771 5437 6762 7875 9123
0746 2055 3805 5447 6850 7891 9164
0847 2126 3927 5563 6980 7933 9312
0911 2147 4021 5740 7054 8102 9334
0967 2372 4268 5991 7276 8134 9367
0971 2540 4280 6026 7284 8467 9455
1128 2690 4537 6045 7356 8485 9550
1131 2729 4576 6189 7392 8511 9677
1320 2962 4608 6261 7440 8531 9855
1625 3111 4870 6402 7588 8549
1634 3145 4890 6449 7591 8640
1649 3172 5069 6467 7639 8900
1826 3238 5075 6520 7800 8947
1834 3241 5262 6544 7805 8974

# అన్ని వసతులతో ఇళ్లు

>> ఇంట్లో ఉన్నవారు వచ్చే నెల నుంచి అద్దెచెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాంతంలో మహిళామార్ట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో భూమి విలువ పెరుగుతుందన్నారు. గృహాలన్ని మహిళలు పేరున రిజిస్ట్రేషన్ జరిగినట్లు వివరించారు. 4 ఏళ్లలో సంక్షేమ పథకాలు అమలు చేయడమైందని, ప్రతీ ఇంటిలో ఏదో ఒక పథకంతో ఒకరైనా లబ్ధి పొందేవాడు ఉంటారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, జిల్లాలో పోర్టు నిర్మాణంకు శంకుస్థాపన జరిగిందని, జిల్లాకు అందుబాటులో అంతర్జాతీయ విమానాశ్రయం ఉంటుందన్నారు. 30 ఏళ్ల వరకు తాగునీటి సమస్య ఉండదని అన్ని హంగులతో నివాసయోగ్యమైన గృహాలను లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు.
టిడ్కో చైర్మన్ జమాన్మన ప్రసాద్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు 24 పట్టణాలలో పూర్తి చేయగా శ్రీకాకుళం 25 పట్టణంగా పేర్కొన్నారు. ఇప్పటి వరకు 50వేల గృహాలు లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. పేదోడి సొంతింటి సాకారమైందన్నారు. తాగునీటికి సుమారు 16 కోట్లు వెచ్చించి నాగావళి నది ఉంచి పైపులు ద్వారా నీరు తీసుకు వచ్చి 24 గంటలు ఉంటుందన్నారు. ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్ చేసినట్టు వివరించారు. అన్నిసదుపాయాలతో లబ్ధిదారులకు గృహాలు అందించినట్లు ఆయన తెలిపారు. ఏపీ టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ చిత్తూరు శ్రీధర్ మాట్లాడుతూ పాత్రునివలస టిడ్కో గృహాలకు 5 కిలోమీటర్ల నుంచి నాగావళి నది నుంచి తాగునీరు తీసుకు వచ్చేందుకు 16 కోట్లురూపాయలు వెచ్చించినట్లు వివరించారు. పట్టాలు ఇవ్వడం అనేది దేశంలో ఎక్కడా లేదన్నారు. 30లక్షల మందికి పట్టాలు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. గృహనిర్మాణానికి అధికారులు అందరూ సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.
జిల్లాకలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు పూర్తిస్థాయిలో పూర్తి చేసి నివాస యోగ్యత కలిగిన గృహాలను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అధికారిగా, జిల్లా కలెక ్టర్‌గా ఉంటూ లబ్ధిదారులకు గృహాలు అందించడం వలన చాలా సంతోషంగా ఉందన్నారు. పాత్రునివలస సైట్‌లో మొత్తం 1280 ప్లాట్లుకు 1280 ప్లాట్లు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ పూర్తి అయినట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ, మురుగునీటి శుద్ధి కేంద్రం వంటి మౌళిక సదుపాయాలతో లబ్ధిదారునికి అందజేస్తున్నట్లు తెలిపారు. గృహాలు నిర్మాణంలో రాష్ట్రస్థాయిలో జిల్లా 3వ స్థానంలో ఉందన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల జిల్లాకు 74 వేలు మంజూరైనట్లు వెల్లడించారు. 7 పంచాయతీలు మున్సిపాలిటీలో విలీనం చేయడమైందని ఆ గ్రామాలకు పూర్తి సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం, మూలపేట పోర్టునిర్మాణం వలన శ్రీకాకుళం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాపు కార్పోరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ కళింగ కోమటి కార్పోరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, మాజీ సర్పంచ్ గాంధీ, మున్సిపల్ కార్పోరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, పద్మావతి మాట్లాడుతూ అన్ని హంగులతో పూర్తిస్థాయిలో గృహాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించినట్లు పేర్కొన్నారు.

# తెలుగు విద్యార్థుల హవా

>> నిర్వహించారు. శనివారం పేపర్-1 ఇంజనీరింగ్‌కు సంబంధించిన ఫలితాలను ప్రకటించారు. పేపర్-2ఏ(బీఆర్క్), పేపర్-2బి(బి ప్లానింగ్) ఫలితాలను సపరేట్‌గా విడుదల చేయనుంది. జేఈఈ మెయిన్-2023కి సంబంధించి జనవరి 24, 25, 29, 30, 31 ఫిబ్రవరి1 తేదిల్లో మొదటి సెషన్‌ను.. ఏప్రిల్ 6, 8, 10, 11, 12, 13, 15 తేదిల్లో రెండో సెషన్‌ను నిర్వహించారు. తెలుగుతోపాటు 13 ప్రాంతీయ భాషల్లో పరీక్షను నిర్వహించారు. దేశంతోపాటు ఇతర దేశాల్లో కలిపి 325 నగరాల్లో 457 పరీక్షా కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. ఇతర దేశాల్లోని 23 నగరాల్లోనూ జేఈఈ మెయిన్ పరీక్షను నిర్వహించారు. రెండు సెషన్‌లలో 11,62,398 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో.. 11,13,325 మంది పరీక్షలకు హాజరయ్యారు.

**తెలంగాణకు చెందిన 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థుల వివరాలు..**

మొదటి ర్యాంకు సాధించిన సింగరాజు వెంకట్ కౌండిన్య, అల్లం సుజయ్ (6) వావిలాల చిద్విలాస్ రెడ్డి (7), బిక్కిన అభినవ్ చౌదరి (8), అభినీత్ మాజెట్టి (10), గుత్తికొండ అభిరామ్ (17), మేడపురం లక్ష్మీనరసింహ మాధవ్ భరద్వాజ్ (18), పాలూరి జ్ఞాన కౌశిక్‌రెడ్డి (20), రమేష్ సూర్య తేజ (21), నందిపాటి సాయి దుర్గరెడ్డి (40), ఈవూరి మోహన శ్రీధరరెడ్డి (41).

**100 పర్సంటైల్ సాధించిన ఎపి విద్యార్థులు**

కల్లకూరి సాయినాథ్ శ్రీనాథ్ (2), పునుమల్లీ లోహిత్ ఆదిత్య సాయి (12), సి మిఖిల్ (35), నిమ్మకాయల ధర్మతేజ రెడ్డి (37), దుగ్గినేని వెంకట యోగేష్ (38),

**నేటి నుంచి అడ్వాన్స్‌డ్ దరఖాస్తుల స్వీకరణ**

నేటి(ఆదివారం) నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు రిజిస్ట్రేషన్లను ప్రారంభించనున్నారు. ఆన్‌లైన్‌లోనే రిజిస్ట్రేషన్లను తీసుకోనున్నారు. మే 7 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. అయితే దరఖాస్తు ఫీజును మాత్రం 8 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. మే 29 నుంచి జూన్ 4 వరకు అడ్వాన్స్‌డ్ అడ్మిట్ కార్డ్స్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 పరీక్ష జూన్ 4న పేపర్-1ను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారు. పేపర్-2 ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్‌కు సంబంధించిన ప్రాథమిక కీని జూన్ 11న విడుదల చేసి.. జూన్ 18న అడ్వాన్స్‌డ్ ఫలితాలను విడుదల చేయడానికి ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రణాళికను సిద్ధం చేసింది.

## వారం - వర్జ్యం

**30-4-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
దశమి సా.06-46; మఖ మ.02-10
వర్జ్యం రా.10-56 ల 12-41
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్మహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** మానసిక భయం. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.
**వృషభం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. చర్చలు వాయిదా.
**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. వ్యాపారులకు ఆశించిన లాభాలుంటాయి.
**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.
**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.
**కన్య:** మానసిక సంఘర్షణకు లోనవుతారు. ప్రముఖులను సందర్శిస్తారు.
**తుల:** విశేష వస్తువులు కొనుగోలు. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.
**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీరుస్తారు. వాహన యోగం.
**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. చిన్ననాటి మిత్రులను కలుస్తారు.
**మకరం:** ఆలోచనలు ఫలిస్తాయి. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.
**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. సంయమనం పాటించండి.
**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు విజయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 89, పేజీలు : 12 వెల : 8.00



కర్ణాటక ఎన్నికలపై ఇప్పటి వరకు పెద్దగా మాట్లాడని బిఆర్‌ఎస్ జెడిఎస్‌కు మద్దతుగా విస్తృతప్రచారం చేయనున్నట్లు తెలుస్తోంది.తమ జెడిఎస్ పార్టీతరఫున అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోపాల్గొనాలని కర్ణాటకమాజీ ముఖ్యమంత్రి, జెడిఎస్ అధినేత కుమారస్వామి సిఎంకెసిఆర్‌కు ఫోన్‌చేసి ఆహ్వానించారని సమాచారం.రాష్ట్రానికి సరిహద్దుల్లో ఉన్న రాయచూర్,గుల్బార్గా,బీదర్, గంగావతి, కొప్పళతో సహా తెలుగు మాట్లాడే ఓటర్లు అధికంగా ఉన్నజిల్లాలు, నియోజకవర్గాల్లో జరిపే ఎన్నికలు బహిరంగసభల్లో కుమారస్వామితో కలిసివేదిక పంచుకోవాలని కెసిఆర్ ప్రణాళికను సిద్ధంచేసినట్లు సమాచారం.కర్ణాటక – తెలంగాణసరిహద్దులో నివసించే తెలుగు ఓటర్లను జెడిఎస్ వైపుమళ్లించేందుకు బిఆర్‌ఎస్ ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు,రైతు భీమా,24గంటల ఉచిత కరెంట్‌వంటి పథకాలను అమలు చేస్తామంటూ కర్ణాటకలో జెడిఎస్ ప్రచారంచేస్తోంది. 2018లో జరిగినఎన్నికల్లో కర్ణాటక-తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో దక్షిణ బీదర్, గుర్మత్‌కల్, మాన్వి, సింధనూర్ సహా నాలుగు నియోజకవర్గాల్లో కుమారస్వామిపార్టీ విజయం సాధించింది. వీటితో పాటు బిఆర్‌ఎస్ మద్దతుతో మరిన్నినియోజకవర్గాల్లో కూడా గెలవాలనే వ్యూహంతో ముందుకెళ్తోంది. కర్ణాటకలోని బీదర్,బళ్లారి, రాయిచూర్,కొప్పళ, గంగావతి,యాదగిరి,కలబురగి,చిక్కబళ్లాపురం,బాగేపల్లి,గౌరిబిదనూరు, కోలార్, చింతామణి జిల్లాలు తెలంగాణతో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ ప్రాంతాల్లో కెసిఆర్‌తో ప్రచారం చేయిస్తే లాభపడొచ్చనేది జెడిఎస్ వ్యూహమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.బిఆర్‌ఎస్‌పార్టీవిస్తరణ వ్యూహంలో భాగంగా తెలంగాణ సరిహద్దులోని కళ్యాణ కర్ణాటకలోని కొన్ని జిల్లాలపై గులాబీ పార్టీకి కొంత పట్టున్న నేపథ్యంలో జెడిఎస్–బిఆర్‌ఎస్‌ల దోస్తీఏమేరకు ఫలితాలనిస్తుందో మే13న తేలిపోనుంది.వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో పోటీచేసేందుకు బిఆర్‌ఎస్ సిద్ధమవుతోంది.ఇందుకోసం ఇప్పటికే జెడిఎస్‌తో మంచిసంబంధాలు కొనసాగిస్తోంది.

# కర్ణాటకలో తెలుగు ప్రజల ఓటే శాసనం

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సరిహద్దులు పంచుకుంటున్న కర్ణాటకలో తెలుగువారి ప్రభావం అక్కడి అసెంబ్లీ ఎన్నికల్లో కీలకం కానుంది. అనేక ప్రాంతాల్లో గెలుపు ఓటములను తెలుగువారు నిర్దేశించనున్నారు. పదేళ్లుగా కర్ణాటకలోని తెలుగు ఓటర్లలో చైతన్యం పెరిగింది. కర్ణాటక కేబినెట్ లోనూ తెలుగు నేతలకు ప్రాధాన్యమివ్వటంతో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. కన్నడ రాజకీయాల్లో తెలుగువాళ్ల భాగస్వామ్యం పెరుగుతోంది. వ్యవసాయం, ఐటీ ఉద్యోగులు,స్థిరాస్తి వ్యాపారం, ఉన్నత విద్య, ఉద్యోగాల నిమిత్తం కర్ణాటకలో స్థిరపడిన తెలుగువారు గణనీయంగా ఉన్నారు.సంఖ్యాపరంగా 12జిల్లాల్లో తెలుగుప్రజలు ఎక్కువగా ఉన్నారు. ఉమ్మడి బళ్లారి, కోలారు, బెంగుళూరు గ్రామీణ,బెంగుళూరు నగరం, రాయచూరు,కొప్పళ, తుమకూరు, చిత్రదుర్గ, చిక్కబళ్లాపుర,యాదగిరి,బీదర్, కలబురగి జిల్లాల్లోని నియోజకవర్గాల్లో తెలుగువారి సంఖ్య స్థానికుల కంటే ఎక్కువ. సాధారణంగా అయితే కర్ణాటకలో లింగాయత్, ఒక్కలిగ,ఎస్సీ,ఎస్టీలు,పార్టీల ప్రణాళికలు,ప్రాంతాల అభివృద్ధి, ప్రస్తుత పాలన వంటి అంశాలు ఎన్నికల్లో ఫలితాలను నిర్ణయిస్తుంటాయి. కానీ ఈ 12 జిల్లాల్లో తెలుగు వారు కీలకంగ మారుతుంటారు. ఎన్నికలు పోటాపోటీగా సాగే ప్రతిసారీ గెలుపు ఓటములను వెయ్యినుంచి ఐదువేల ఓట్లు శాసిస్తుంటాయి. కర్ణాటకలోని మొత్తం 224 నియోజకవర్గాల్లో దాదాపుగా ప్రతీసారి కనీసం 17శాతం సీట్లయినా ఇలాంటి స్వల్ప తేడాలతో ఉంటున్నాయి. 2008లో 30 స్థానాల్లో ఐదువేల కంటే తక్కువ, 34 స్థానాల్లో వెయ్యి ఓట్ల కంటే తక్కువ తేడాతో అభ్యర్థులు గెలిచారు. 2013లో 49 స్థానాల్లో 2018లో 52 స్థానాల్లో ఐదు వేలు అంతకంటే తక్కువ ఓట్లు మెజారిటీతో అభ్యర్థులు విజయం సాధించారు. ఇలాంటి సందర్భాల్లో తెలుగు ఓటర్ల పాత్రకీలకం కాబోతోంది. ఈసారి ఎన్నికల్లోనూ తక్కువ ఓట్ల ఆధిక్యం నమోదయ్యే స్థానాల సంఖ్య 50కి పైగా ఉండబోతోందని సర్వేలు చెబుతున్నాయి. అందుకే అభ్యర్థులు తెలుగుఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. కర్ణాటకలోని తెలుగు ఓటర్ల నాడిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రాజకీయ సమీకరణాలు కొంత మేరకు ప్రభావితం చేస్తున్నాయి. 2018 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ఎన్డీయే నుంచి బయటకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను ప్రధాని మోడీ నెరవేర్చలేదని చంద్రబాబు బహిరంగంగా విమర్శించటంతో టిడిపిని అభిమానించే కర్ణాటక తెలుగు ప్రజలు సహజంగానే బిజెపి పట్ల వ్యతిరేకత చూపారు.2018 ఎన్నికల్లో తెలుగు ఓటర్లు ఎక్కువగా ఉన్న ఉమ్మడి బళ్లారి,కొప్పళ, రాయచూరు, కోలారు, చిక్కబళ్లాపుర, బెంగుళూరు నగరం, బెంగుళూరు గ్రామీణల్లో మొత్తం 64 స్థానాలకుగానూ బిజెపి కేవలం 20 చోట్ల గెలవటం గమనార్హం. ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా అక్కడ గెలిచిన పార్టీ ప్రభావం ఉండనుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి తిరిగి గెలిస్తే, తెలంగాణలో ఆ ఫలితాల ప్రభావం తీవ్రంగా ఉండనుంది. దక్షిణ భారత్‌లో పెద్ద ఎత్తున అడుగు పెట్టేందుకు యత్నిస్తున్న బిజెపి అధిష్ఠానం గురి కర్ణాటక తర్వాత రెండో రాష్ట్రంగా తెలంగాణ మీదనే పెట్టనుంది. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు కోసం ఆ పార్టీ నేతలకు శాయశక్తులా పని చేసే మనోధైర్యం పెరుగుతోంది. బిజెపి నేతలు కుంగిపోయే అవకాశం ఉంటుంది. జాతీయ పార్టీలైన బిజెపి,కాంగ్రెస్‌తో పాటు స్థానిక పార్టీలు సైతం కర్ణాటక ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న అధికారాన్ని నిలబెట్టుకోవాలని కమలం పార్టీ చూస్తుండగా, గతంలో కోల్పోయిన అధికారాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలని కాంగ్రెస్, జెడిఎస్‌లు ఉవ్విళ్లూరుతున్నాయి. కాగా, రాజకీయ చరిత్రను పరిశీలిస్తే 1985 తర్వాత అక్కడ జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీలు కూడా వరుసగా రెండుసార్లు గెలిచింది లేదు. అక్కడ జరిగిన తొలి ఆరుఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించగా, అనంతరం జరిగిన రెండు ఎన్నికల్లో జనతా పార్టీ గెలుపొందింది. తర్వాత నుంచి ఏ పార్టీ కూడా వరుసగా రెండు సార్లు రాష్ట్రంలో స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఇప్పుడు ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి చరిత్ర సృష్టించాలని బిజెపి యోచిస్తోంది. కర్ణాటక రాష్ట్రంలో అధికార పార్టీ, తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోవడం మూడు దశాబ్దాలుగా జరుగుతోంది. అక్కడి ఓటర్లు ప్రభుత్వాలను మార్చడం, వేరు వేరు పార్టీలకు ఓటు వేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది. దీంతో వారి నాడి పట్టడం కోసం అన్ని పార్టీలకు సవాలుగా మారింది. మొదటి అసెంబ్లీఎన్నికల నుంచి మరో అసెంబ్లీ ఎన్నికలవరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జయకేతనం ఎగురవేసింది. తర్వాత 7,8వ ఎన్నికల్లో జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం జరిగిన 9వ ఎన్నికల్లో మళ్లీకాంగ్రెస్ అధికారాన్ని చేపట్టింది. పదోసారి జరిగిన ఎన్నికల్లో జనతాదళ్ విజయం సాధించగా,11వ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారాని తిరిగి చేపట్టింది.12సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది. ఒకసారి కాంగ్రెస్–జెడిఎస్,మరోసారి బిజెపి– జెడిఎస్‌కూటములు ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. తర్వాత జరిగిన 13వ అసెంబ్లీఎన్నికల్లో తొలిసారి బిజెపిపార్టీ విజయం సాధించింది. అనంతరం 14వ అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 15వ అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి అస్థిరత ఏర్పడటం వల్ల కాంగ్రెస్–జెడిఎస్‌లు ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. కొంత కాలం తర్వాత అది కూలిపోయి బిజెపి అధికారంలోకి వచ్చింది. కర్ణాటకలో 16వ అసెంబ్లీ ఎన్నికలు మే 10న జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది.ఫలితాలు అదే నెల 13న వెల్లడించనున్నాయి.అక్కడ మొత్తం 224 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.మే 8వ తేదీ సాయంత్రం ప్రచారానికి తెరపడనుంది. కాగా,వివిధ పార్టీలకు చెందిన తెలుగురాష్ట్రాల నేతలు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తమ తమ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ అధిష్ఠానాల ఆదేశాల మేరకు అక్కడే మకాంవేసి ప్రచారహోరు పెంచుతున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి కాంగ్రెస్,బిజెపి నేతలు అక్కడే తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే సీతక్క, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఆదివాసీ జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్య నాయక్‌లు తదితరులు కర్ణాటకలో ప్రచారం చేస్తున్నారు. బెంగుళూరు పరిశీలకుడిగా రఘువీరారెడ్డి, మరో ప్రాంతానికి మాజీ మంత్రి శైలజానాథ్‌ను నియమించారు. వీరిద్దరూ కర్టాటక సరిహద్దు రాష్ట్రమైన అనంతపురం జిల్లాకు చెందినవారు కర్ణాటకలో విస్తృత పరిచయాలు ఉన్నాయి. కర్ణాటక పీసీసీ చీఫ్ శివకుమార్‌తో రేవంత్‌రెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉంది. ఆయన కర్ణాటకలో సిఎం అయితే ఇక్కడ తెలంగాణలో ఎలక్షన్ సింపుల్‌గా చేసుకోవచ్చని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. కర్ణాటకలో ఏ పార్టీ గెలిస్తే ఇక్కడ ఆ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది.అందుకే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా యాక్టీవ్ పార్ట్ తీసుకోవాలని కోరుతున్నట్లుగా తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీకి కర్ణాటక ఎన్నికలు అత్యంత కీలకం. అక్కడ అధికారాన్ని నిలబెట్టుకుంటే ఆ తర్వాత టార్గెట్ తెలంగాణ అవుతుంది. అక్కడ అధికారాన్ని పోగొట్టుకుంటే మొదటికే మోసం వస్తుంది. అందుకే తెలం గాణ బిజెపి నేతలు కూడా కర్ణాటకలో తమ పార్టీ అభ్యర్థులు గెలవడానికి తమ వంతు ప్రచార సాయం చేయడానికి బెంగుళూరు వెడుతున్నారు. బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ కర్ణాటకలో ప్రస్తుతం ప్రచారం చేస్తున్నారు. తాజాగా అక్కడ కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా జోరుగా ప్రచారం చేశారు. ప్రస్తుతం అక్కడ ప్రధాని నరేంద్ర మోడీ ప్రచారంలో బిజీగా ఉన్నారు. ●




# సరిహద్దు శాంతి..

ఈశాన్యం

అసోం

**ఎ.వి.వి ప్రసాద్**

అయిదు దశాబ్దాల కల మొత్తానికి ఫలించింది. ఈశాన్యంలో శాంతి గతవారం కొత్త చిగురుతొడిగింది. అసోం, అరుణాచల్‌ప్రదేశ్ మధ్య రావణకాష్ఠంలా రగులుతున్న సరిహద్దు సమస్య పరిష్కారం కనుగొనడంతో ఉభయ రాష్ట్రాల పాలనా యంత్రాంగాలేకాక ప్రజలు కూడా హాయిగా ఊపిరిపీల్చుకున్నారు. అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, అరుణాచల్ సిఎం పెమాఖండు వివాద పరిష్కార ఒప్పందంపై సంతకాలు చేయడంతో అటు కేంద్రానికి కూడా పెద్ద తలనొప్పి తొలగినట్లయింది. నిజానికి ఈ వివాదం గత 50యేళ్లుగా సృష్టిస్తున్న సమస్యలు అన్నీఇన్నీ కావు. అవిభక్త అసోంలో ఉన్నప్పుడు ప్రజలకు గల సౌకర్యాలలో మార్పురావడంతో దాదాపు 123 గ్రామాల ప్రజలకు కొత్త సమస్యలు తలెత్తాయి. అరుణాచల్ ఏర్పడిన తరువాత నుంచి తమ సమస్యలు పరిష్కరించవలసిందిగా వారు కేంద్రాన్ని కోరుతూనేఉన్నారు. అయితే వారికల ఫలించే సమయం ఇప్పటికి వచ్చింది. ఈ రెండు రాష్ట్రాల నడుమ 804 కి.మీ సరిహద్దు ఉంది. అరుణాచల్ ఏర్పడిన తర్వాత కొంత కాలం సజావుగానే సాగినా,క్రమంగా వివాదం ముదిరి ఆ రెండు రాష్ట్రాలతోపాటు, కేంద్రానికి కూడా పెద్ద తలనొప్పి మొదలయింది. ఉమ్మడి రాష్ట్రంలో కలిసిమెలసి ఉన్నవారిమధ్య వైషమ్యాలు మొదలయ్యాయి. భూముల ఆక్రమణ ప్రధాన సమస్యగా మారింది. ఇక్కడి వారు అక్కడి భూములను, అక్కడి వారు ఇక్కడి భూములను ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు ఎక్కువయ్యాయి.ఇది వివాదంగా పరిణమించడమేగాక, కొన్ని సందర్భాలలో హింసకు కూడా దారితీసింది. 1989 నుంచి ఈ సరిహద్దు వివాదం సుప్రీంకోర్టులో కూడా నలుగుతోంది. బ్రిటిష్ హయాంలో కొండ ప్రాంతాలు మైదాన ప్రాంతాల మధ్య సరిహద్దుల నిర్ణయానికి పాటించిన విధానాలే తరువాత కూడా కొనసాగడంతో, కొత్త రాష్ట్రాలేర్పడినప్పుడు అవే సమస్యగా మారాయి. స్వాతంత్ర్యం రావడానికి ముందు ఏర్పడిన ఈశాన్య ప్రాంత సరిహద్దు సంస్థ అసోం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కొనసాగింది. 1972లో అసోంను విభజించి అరుణాచల్ ఏర్పాటు చేసిన తర్వాత అది 1987వరకు కేంద్ర పాలిత ప్రాంతంగానే ఉంది. ఎన్నో ఆందోళనలు జరిగిన తర్వాత గానీ అరుణాచల్‌కు రాష్ట్రప్రతిపత్తి ఏర్పడలేదు.దాదాపు 3000 చ.కిమీ భూమి అరుణాచల్ ప్రాంతం నుంచి అసోంకు బదలీ చేశారనీ,సరిహద్దు వివాదం ముదరడానికి అదికూడా ఒక కారణమైందనీ అంటారు. తమ నుంచి బదలీ చేసిన ఆ ప్రాంతానికి తాము అనుమతించలేదనీ, చట్టవిరుద్ధంగా అన్యాక్రాంతం చేశారనీ అరుణాచల్ అనేక సార్లు పేర్కొంది. అరుణాచల్‌కు రాష్ట్ర ప్రతిపత్తి ఏర్పడిన తర్వాత ఈ సమస్య పరిష్కారం కోసం ఒక త్రైపాక్షిక కమిటీ ఏర్పాటు చేశారు. ఈకమిటీ పలుమార్లు సమావేశమై చర్చలు జరిపినా, ఎక్కడి వివాదం అక్కడే కొనసాగింది గాని ఎటువంటి పరిష్కారం లభించలేదు. అరుణాచల్‌ప్రదేశ్ 'ఆక్రమణలు' జరుపుతోందంటూ 1989లో అసోం సుప్రీంకోర్టు గడపతొక్కింది. అది మొదలు వివాదం మరింత జటిలమై పలుసందర్భాలలో హింసాకాండకు కూడా దారితీసింది.కోర్టులో కూడా వివాదానికి పరిష్కారం లభించే సూచనలు కనిపించకపోవడంతో, కోర్టువెలుపల పరిష్కారానికి చర్చలు జరపవలసిందిగా నరేంద్రమోడీ ప్రభుత్వం సూచించింది. దాని వెనుక సూత్రధారి అమిత్‌షాయే అంటారు. షా చొరవతోనే ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు గత రెండేళ్లుగా మూడు పర్యాయాలు చర్చలు జరిపారు.గత సంవత్సరం జూలైలో ఉభయ రాష్ట్రాలు ఒక తాత్కాలిక ఒప్పందంపై సంతకాలుచేశాయి.దాని ప్రకారం అంతా సవ్యంగా జరిగితే తుది ఒప్పందం చేసుకోవాలనికూడా నిర్ణయించాయి. దాని ప్రకారం వివాదాస్పద గ్రామాల సంఖ్యను 123నుంచి 86కు తగ్గించుకోవాలి. కేబినెట్ మినిస్టర్ల నాయకత్వంలో 12కమిటీలను ఏర్పాటుచేసుకొని వివాద పరిష్కారానికి దారులువెతకాలి. ఆ ప్రకారమే కమిటీలు ఏర్పాటయ్యాయి.రెండు రాష్ట్రాల చారిత్రక దృక్పథం,జాతి సారూప్యతలను దృష్టిలో ఉంచుకొని అరుణాచల్‌లోని కొన్ని ప్రాంతాలను అసోంలోకి బదలీ చేయడంవల్ల ఏర్పడే కొత్త సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ కొన్ని సూచనలుచేసింది. అసోంనుంచి కూడా కొన్నిభూభాగాలను అరుణాచల్‌కు బదలీ చేయాలని కమిటీ చేసిన సిఫారసు విషయంలో కొంత కాలంనుంచి స్తబ్ధత ఏర్పడినా, అమిత్‌షా చొరవతో అదికూడా ఇప్పుడు పరిష్కారమైనట్లే కనిపిస్తోంది.123 గ్రామాలలో 71 గ్రామాలు పూర్తిగా పరిష్కారమైనా, దాదాపు 50గ్రామాల పరిస్థితి త్రిశంకు స్వర్గంలా మారింది.10 గ్రామాలు అసోంలోనే కొనసాగాలనీ, 60 గ్రామాలను అరుణాచల్‌లో చేర్చవచ్చనీ చివరికి ఒక అంగీకారానికి వచ్చారు.మిగిలిన51గ్రామాలలో 49గ్రామాల సరిహద్దులను ప్రాంతీయ కమిటీలు రెండు,మూడు నెలలోగా పరిష్కరించాలనీ, ఒమూడు గ్రామాలను మాత్రం ఆరునెలల్లో పరిష్కరించాలనీ తాజాగా కుదిరిన ఒప్పందంలో పేర్కొన్నారు. గతవారం కుదిరిన ఒప్పందమే ఆఖరిదని కూడా చెప్పవచ్చు. అసోంకు అరుణాచల్‌తో ఉన్నట్లుగానే మిజోరం, నాగాలాండ్‌తోకూడా సరిహద్దు సమస్యలు ఉన్నాయి. అవికూడా ఇదేవిధంగా పరిష్కామైతే ఈశాన్యంమొత్తం శాంతివనంగా మారుతుంది.మిజోరం రాష్ట్రంగా ఏర్పడడానికి ముందు అసోంలో ఒకజిల్లాగా ఉండేది.రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అక్కడక్కడా అరుణాచల్ తరహాలోనే సరిహద్దు సమస్యలు మొదలయ్యాయి. అసోం సిఎం శర్మకూడా అరుణాచల్‌తో పరిష్కారమైనట్లుగా మిజోతోకూడా పరిష్కారం కావాలనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.దానితోపాటు నాగా సమస్య కూడా పరిష్కారం కాగలదనే ఆశిద్దాం. మేఘాలయతో కూడా కొన్ని సరిహద్దు సమస్యలున్నాయి. వాటిని కూడా ఇదే తరహాలో పరిష్కరించుకోవలసి ఉంది. ●



హిమంత బిశ్వశర్మ

# అధ్యక్ష ఎన్నికలకు 'ట్రంప్' తీరే వేరు..!

అమెరికా

**గన్ని మోహన్**

ఆయన ఏ వ్యాఖ్యలుచేసినా సంచలనమే. ఆయన చేసే చేష్టలు, పలికే వ్యాఖ్యలు..సొంతపార్టీని సైతం ఇరుకున పెడుతుంటాయి. నిత్యం వివాదాలబాటన నడుస్తూ తరచూ న్యాయస్థానాల్లో వ్యాజ్యాలను ఎదుర్కొనే ఆ రాజకీయ వేత్త ఎవరోకాదు. అగ్రరాజ్యం అమెరికాకు గత అధ్యక్షుడుగా పనిచేసినవారే. ఇపుడు తనంతతాను 2024 అధ్యక్షఎన్నికలకు అభ్యర్థిగా ప్రకటించుకుని ప్రచారాన్నికూడా షురూచేసేసారు. అంతేకాకుండా ప్రత్యర్థి ప్రచారం ప్రారంభించిన ఘట్టంపై అప్పుడే జోకులు పేల్చడం కూడా ప్రారంభించారు. డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ అభ్యర్థిగా అమెరికాకు అధ్యక్షుడుగా పనిచేసిన సంగతి తెలిసిందే.పనిచేసిన తొలినాళ్లనుంచే ఆయన వివాదాలతో సవారీచేసారు. అఫ్ఘాన్‌నుంచి సేనల తరలింపునుంచి ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్, అఫ్ఘన్‌లో తాలిబన్లపట్ల అనుసరించిన వైఖరి, ఐసిస్ ఉగ్రవాదంపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాల్లోనే నడిచాయి.ఇపుడు తాజాగా అధ్యక్ష బరిలోకి దిగిన డొనాల్డ్‌ట్రంప్ తన ప్రత్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రచార భేరిని వెక్కిరిస్తుండటం విశేషం.వాస్తవానికి జోబైడెన్‌కు తాను మాట్లాడాల్సింది మరిచిపోయి మరికొన్ని అంశాలనుప్రస్తావిస్తూ చేసిన ప్రసంగ సందర్భాలు కొన్ని ఉన్నాయి. మసకబారిన బైడెన్ కంటిచూపును కూడా ట్రంప్ వెక్కిరింతకు సాధనంగా వాడుకున్నారు. న్యూహ్యాంప్‌షైర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఈ రిపబ్లికన్ నాయకుడు బైడెన్ మాట్లాడుతున్నట్లే అచ్చుగుద్దినట్లు మాట్లాడుతూ హేళనచేయడం, ఆపై తనప్రసంగం మధ్యలో బైడెన్ మాట్లాడాల్సింది మరిచిపోయినట్లు నటించి తర్వాత స్టేజి దిగేందుకు ఎటువెళ్లాలో తెలియక తికమకపడుతున్నట్లు కనిపించి తన మద్దతుదారులకు కనువిందుచేసారు. చివరకు ఎడమవైపు చేయి చూపిస్తూ అటువైపు మెల్లగా అడుగులో అడుగువేస్తూ ట్రంప్ నడవడం బైడెన్‌ను గుర్తుకు తెచ్చింది. ప్రచారసభల్లో ఇపుడు తొలి పర్వంగా ట్రంప్ బైడెన్‌ను హేళన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈ సందర్భం గుర్తుకు తెస్తోంది. వారం రోజుల క్రితమే బైడెన్ అధ్యక్షపదవికి తనను బలపరచాలంటూ ప్రతిపాదనలు తెచ్చారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ఇద్దరూ పాల్గొన్న ఈవిడియో అమెరికా మొత్తం ప్రసారమైన సంగతి తెలిసిందే. 80ఏళ్లకుపైబడిన బైడెన్ రెండోసారి ఎన్నికకు ప్రచారాన్ని షురూచేసారు. ఒక ప్రీప్యాకేజి విడియో విడుదలచసారని, ప్రత్యక్షంగా పాల్గొనే సత్తాబైడెన్‌కు ఉండదని, ఆయనకు మతిమరుపు ఎక్కువైందని ట్రంప్ తనప్రసంగంలో హైలైట్ చేస్తూ చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాదిజరిగే అధ్యక్ష ఎన్నికలకు రిపబ్లికన్లపరంగా ట్రంప్ అధ్యక్షరేసులో ముందున్నారు. ఆయనతోపాటు మరో అభ్యర్థిరాన్‌డే శాంటిస్ రెండోస్థానంలో ఉన్నారు. అధ్యక్ష రేసులో ఉన్న ట్రంప్ ఇప్పటికే పలు న్యాయపరమైన వివాదాల్లో ఉన్నారు. మాజీ పోర్న్‌స్టార్ వివాదం నుంచి బయటపడగలిగానని భావిస్తున్న ట్రంప్ తాజాగా ఒక డిపార్టుమెంటల్‌స్టోర్ లోతనపై అత్యాచారంచేసాడని ఒక మోడల్ ఆరోపించింది. అంతేకాకుండా న్యూయార్క్ కోర్టుల్లో తన వాణిజ్యలావాదేవీలకు సంబంధించి తప్పుడు లెక్కలుచూపించి పలు పన్నురాయితీలు అంచనాలకు మించి పొందారన్న వివాదాలు కూడా ఆయన్ను వెంటాడుతున్నాయి. అలాగే అమెరికా క్యాపిటల్‌భవనంపై దాడి కేసులో విచారణ,నల్లజాతీయునిపైదాడి ఆపై మృతి కేసులో వెల్లువెత్తిన నిరసనలు, మెక్సికో సరిహద్దు వివాదాలు ఇలా ట్రంప్ హయాంలో వివాదాస్పదంగా మారాయి.మాజీ పోర్న్‌స్టార్‌తో కలయిక బైటకు రాకుండా ఆమెకు సొమ్ములిచ్చారన్న అభియోగాలు కూడా ఆయనకు కొంత ప్రతికూలం అయ్యాయి. చివరకు న్యాయస్థానానికి హాజరై న్యాయమూర్తిముందు లొంగిపోవాల్సిన పరిస్థితులను కూడా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఎదుర్కొన్నారు. అమెరికా చరిత్రలో సాక్షాత్తూ ఒక మాజీ అధ్యక్షుడు కోర్టులో లొంగిపోయిన చరిత్ర ఒక్క ట్రంప్‌కే దక్కిందన్న విమర్శలు కూడా ఆయన ఎదుర్కొన్నారు.ఎన్ని వివాదాలు వెంటాడినా రిపబ్లికన్ అభ్యర్థిగా తనకే ఛాన్స్ ఎక్కువ అని చెపుతూ ట్రంప్ తన ప్రచారం షురూచేసేసారు.అక్రమవలసలు,మూడో ప్రపంచయుద్ధాన్ని నిరోధించే ఏకైకఅభ్యర్థిని తానేనని, బైడెన్ హయాంలో ప్రపంచానికి అమెరికాను డంపింగ్ యార్డ్‌గా మార్చివేసారని ఆరోపణలుచేస్తూ వచ్చారు. బైడెన్‌పాలనపై ధనుమాడిన ట్రంప్ అమెరికాను తెలివి తక్కువ నేతలు పాలిస్తున్నారని ఎద్దేవాచేస్తున్నారు. మరోవైపు బైడెన్ ఇటీవలి తనప్రసంగాల్లో సందర్భాలు మరిచిపోవడం,వయోభారం వంటివి ఆయనకు రెండోసారి ఛాన్స్ తెచ్చిపెట్టడం కొంత కష్టమేనన్న వాదన వినిపిస్తోంది. 38 శాతం మంది డెమొక్రాట్లు బైడెన్‌కు మద్దతుగా చెపుతుంటే 57శాతంమంది మరో శక్తివంతమైనఅభ్యర్థిని నిర్ణయించాలని చెపుతున్నారు. మొదటి హయంపై నిర్వహించిన సర్వేలో ట్రంప్‌కు 70శాతం రిపబ్లికన్ పార్టీమద్దతు లభిస్తే డెమొక్రాట్లపరంగా జో బైడెన్‌కు 50శాతం మద్దతు లభించినట్లు తెలుస్తోంది. అయినాకూడా బైడెన్ వ్యవహారశైలిపై ఇపుడు ప్రపంచ దేశాల్లో ఎంతమాత్రం వ్యతిరేకతలేదు. అగ్రరాజ్యాల పరంగా ఇప్పటికీ డెమొక్రాట్ల పాలన తీరును ఎక్కడా వేలెత్తిచూపించేంతగా లేకపోవడంతోబైడెన్‌కు మరోసారి అధ్యక్ష అభ్యర్థిగా ఛాన్స్‌లభించే అవకాశాలే ఎక్కువ ఉన్నట్లు ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఏది ఎలా ఉన్నా ట్రంప్ తనచేష్టలు, వ్యాఖ్యలతో ప్రజల్లోకి వెళ్లి తన ఓటుబ్యాంకును పెంచుకోవాలని భావిస్తున్న ధోరణి తిరిగితిరిగి ఆయనకే చేటు తెచ్చేదిగాపరిణమిస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. రిపబ్లికన్ అభ్యర్థిగా తానుసాధించిన విజయాలను చెప్పుకోవడంమాని ప్రత్యర్థిని హేళనచేస్తూ మాట్లాడినంతమాత్రాన అధ్యక్ష ఎన్నికల్లో తనకే ఓట్లు పడతాయని భావించడం భ్రమ మాత్రమేనని సొంతపార్టీ నేతలే వ్యాఖ్యలుచేయడం ట్రంప్‌కు ప్రతికూల అంశంగానే భావించాలి. ●



డొనాల్డ్ ట్రంప్

# తెలుగు కవితను భూమార్గం పట్టించిన మహాకవి శ్రీశ్రీ



**డా.దేవులపల్లి పద్మజ**

సాహితీ సంద్రంలో శ్రీశ్రీ, గాలి యొసగెడు క్రొత్త రెక్కలు ధరించి, అతినిరాఘాతముగా విహాయసపదాల నెరుక వడరాని యెచటకో ఎగసిపోదు అనే ప్రకృతి వర్ణన భావ కవితా విహాయసమే. గాలి క్రొత్త రెక్కలు ధరించుట అనే నూతన పదప్రయోగంతో అభ్యుదయ కవిగా నూతన ఒరవడి సృష్టించిన శ్రీశ్రీ ఆధునిక యుగ కర్తగా శ్రీశ్రీ సాహిత్యంలో జనజీవన పదప్రయోగాల్లో ఇబ్బడి ముబ్బడిగా ఉపయోగించి యువతకు కర్తవ్యబోధ చేసిన గేయ రచయిత. సాహిత్యం ప్రజల కోసమే అనే లక్ష్యం విద్యాగంధం లేని, కార్మిక, కర్షక,కూలి ప్రజల కోసం హరికథ, బుర్రకథ, వీధికథలు, భాగవతములు, గొల్లసుద్దులు, జంగమకథలు, జముకుల కథలు మొదలైన ప్రక్రియల ద్వారా సాహిత్యంలో ప్రజాజీవితానికి ప్రజలను ఉత్తేజపరిచారు. దీని ద్వారా సాహిత్యంతో ప్రజాజీవితానికి గల అనినాభావ సంబంధాన్ని తెలియచేశారు. శ్రీశ్రీలో ప్రపంచాన్ని అవగాహన చేసుకున్న మార్క్సిస్టు భావాలు ఎక్కువ.రచనతో విప్లవాత్మక ధోరణి ప్రవేశపెట్టినవాడు అభ్యుదయ కవిత్వంలో ఈనాడే నరజాతికి పరివర్తన శుభసమయం అభ్యుదయం అని ఎలుగెత్తి చాటాడు.ఆకలి, పేదరికం నిర్మూలనకు కృషి చేయవలసిన పద్ధతులను తన రచనలలో వివరించారు. మూఢనమ్మకాలపై తిరుగుబాటు చేశారు. హేతువాద దృష్టికి ప్రాధాన్యతనిచ్చి స్పష్టమైన అవగాహనకు, విస్పష్టమైన జీవనానికి పునాదులు వేశారు. ప్రజలను సంఘటితపరుస్తూ వాక్స్వాతంత్ర్యాన్ని రచనా స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి ప్రణాళికలు రూపొందించారు. చారిత్రక నేపథ్యం దాటి వాస్తవిక విధానానికి వస్తే అభ్యుదయ కవితా వికాసానికి ఆరంభం నుంచే వాస్తవిక దృక్పథం కనిపిస్తుంది. అంటే ఇది భావకవిత్వంపై చేసిన తిరుగుబాటుగా వర్ణించవచ్చును. ఊహాలోకాల విహారానంతరం మానవుణ్ణి భూమి మీదకి దించినదీ కవిత్వం. పైగా సామాన్య జనజీవితంలో కవితాస్పందన కలిగించిన అభ్యుదయ కవిత్వం, అవగాహనతోపాటు అందుబాటైన కవిత్వంగా పరిణతి చెందిన ప్రక్రియగా భావించవచ్చును. ఇటువంటి ప్రయోగాలకు ఆద్యులైన వారిలో శ్రీశ్రీ ఒకరు. ప్రారంభంలో చందశ్శాస్త్రాన్ని నేర్చిన శ్రీశ్రీ కందాలు అందంగానే చెప్పాడు. సంప్రదాయ కావ్యాలు స్పష్టంగా చదివి అవగాహన చేసుకొన్నాడు. వెంగట పార్వతీశ కవుల ప్రభావంతో సంప్రదాయ పద్యాలు రచించారు. అనంతరం అపరాద పరిశోధక నవలలు రచించాడు. పురిపండా అప్పలస్వామి, కాళూరి నరసింగరావు, వడ్డాది సీతారామాంజనేయులు, నారాయణబాబు లాంటి మహామహులతో కలిసి కవితా వ్యాసంగం విశాఖపట్టణంలో నిర్వహించేవారు.తొలినాళ్లల్లో శ్రీశ్రీపై సంప్రదాయ ముద్ర ఉందనడానికి హేతువుగా ప్రభవలోని కవితా ఖండికలే ఆధారం. భావ కవిత్వ ధోరణికి సంబంధించిన ఈ కవితా ఖండికల్లో ప్రకృతి గీతాల్లోని స్వేచ్ఛా ప్రియత్వం, మేఘశకల వర్ణనం, రజనీముద్ర, ప్రకృతి వర్ణనం,మృత్యు ప్రబోదం కనిపిస్తాయి. ప్రణయానికి సంబంధించి అభిసారిక, వియోగశాంతి, నిరీక్షణ మొదలైన ఖండికలున్నాయి. ఇతరమైన వాటిల్లో తాండవ శివుని ప్రళయనర్తనం, అంతిమ యాత్ర అనుతాత్విక గేయం,మతస్వీకృతి అనే లఘు కథాకావ్యం ఉన్నాయి. ఈ శీర్షికలను బట్టి చూస్తే అన్నీ భావకవితా శాఖకు సంబంధించినవిగానే తోస్తాయి. మహాప్రస్థానం ఆవిర్భావానికి కాస్తయించుమించుగా భారతదేశంలో స్వాతంత్ర్యాభిలాష పెరిగింది. కవితాపరంగా చూస్తే భావకవిత్వంపై తిరుగుబాటుగా అభ్యుదయ కవిత్వం వచ్చింది. 1929లో సుప్తాస్థికలు అనే గీతం శ్రీశ్రీ రచించారు. ఆధునిక భావాలు కలిగిన ఈ గీతం చందోబందోబస్తులను విదిలించుకుని అభ్యుదయ కవితకు అంకురార్పణ గావించినదని చెప్పవచ్చును. 1934లో రచించిన ఆకాశదీపం అనే వచన కవిత తొలివ్యవహారిక వచన కవితగాపేర్కొనవచ్చును. ఇది 1934 డిసెంబరు భారతిలో అచ్చయింది. పీడించేవాళ్లు, పీడించబడేవాళ్లు, బూర్జువాలు, పేదలు, భూస్వాములు, రైతు కూలీలున్న ఈ సమాజం ఆర్థిక, సాంఘిక, సామాజిక అసమానతలకు గురవుతూ వచ్చింది. ప్రజాచైతన్యం రావడంతో జమీందారీ వ్యతిరేకోద్యమం కూడా ఏర్పడినది. ఇది ప్రజాచైతన్య ఉద్యమ కాలమనే పేర్కొనవచ్చును. ఈ కాలంలో వెలువడినదే మహాప్రస్థాన గేయం. ఇరవయ్యో శతాబ్దంలో తెలుగుసాహిత్యాన్ని శాసిస్తూ, సంప్రదాయ చందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరిస్తూ అభ్యుదయ భావాలతో ప్రజల మనసులలో శాశ్వతంగా నిలిచిపోయారు. ఇది శ్రీశ్రీగారి కవితా ప్రస్థానంలో మైలురాయి. ఇందులో వాస్తవిక దృక్పథంతో రచించిన గేయాలెన్నో ఉన్నాయి.ఫ్రెంచి వారి జాతీయగీతం, హరేంద్రనాథ ఛటోపాధ్యాయ రచించిన'షురుహువా హైజంగ్' అనే గీతం, నజ్రుల్ ఇస్లాం విప్లవ గీతాలు వంటివి మహాప్రస్థానం రచనకు దోహదపడినాయి.ప్రపంచ కవుల అధ్యయనంలో లామర్సెయ్యెలా, ఇంటర్నేషనల్ బరసస కవి రచించిన బెన్నాక్‌బరస్, అలెగ్జాండర్ బ్లాక్ రచించిన ది 'ట్వెల్వ్' ఎడ్గార్ అలెస్‌పో రచించిన గీతాలు మొదలైన వారితోపాటు కవి కొండల వెంకటరావు రచించిన శివరాత్రిప్రభ, గురజాడ ముత్యాల సరాలు,వేమన ఆట వెలదులు బరంపురం నవ్యసాహితీ పరిషత్తులో శిష్ట్లా చదివిన మారో మారో అనే గీతం, శంకర భగవత్పాదుల భజగోవింద శ్లోకాలు, జయదేవుని గీత గోవిదం, ద సీ, ద స్మైలింగ్ సీ అనే గీతం, తిక్కన అశ్వాసాంత గద్యాలు మొదలైనవి శ్రీశ్రీని జలపాతంగా ప్రవహింపచేసే అంతర్లీన విద్యుత్తుకు కారణాలు.తన అమోఘమైన శబ్ధశక్తితో ఆధునిక ఆంధ్ర కవితా ప్రపంచానికి యుగకర్తగా భాసించారు శ్రీశ్రీ.వారి పూర్తిపేరు శ్రీరంగంశ్రీనివాసరావు. సామాజికస్పృహతో కూడిన రచనలతో సమాజాన్ని చైతన్య పరచడం జనులను విరాజిల్లింపచేయడం శ్రీశ్రీగారి అపురూప ఆశయం.విశ్వాసంతో నిరంతరాభ్యాసాన్ని చేస్తూ మనసు పొరలలో నిబిఢీకృతమైన కొత్త విషయాలను అనుభవిస్తూ, క్రొంగొత్త రచనలు చేస్తూ ఊహాతీత వ్యక్తిత్వాన్ని వికసింపచేసుకోవడానికి ప్రేరణ శ్రీశ్రీ. 1928 సంవత్సరంలో విశాఖపట్టణంలో జన్మించిన శ్రీశ్రీ చిన్నతనం నుంచే పద్యాలు రాస్తూ,తన తండ్రి ప్రోత్సాహంతో పదహారు సంవత్సరాలకు ప్రఖ్యాత రచయితగా పేరు పొందారు. ప్రకృతితో తాదాత్మ్యం చెంది ఆ చైతన్యంలో విరాజిల్లే అంతర్ముఖ చైతన్య స్వరూపుడు, ఆధునిక యుగకర్త శ్రీశ్రీ.ఆయన రచనలలో మార్క్సిస్టు భావాలు ఎక్కువగా కనబడతాయి. 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతినిచ్చాను,నేను సైతం భువన భవనపు బావుటానై పైకిలేస్తా' అంటూ ఎలుగెత్తిన భావం శ్రీశ్రీగారి ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధైర్యం మనకు కనబడతాయి. సమాజ ప్రభావం సాహిత్యంపై ఉంటుంది.ఆయన రచనలు వాస్తవిక దృక్పథానికి ఆదర్శమై యదార్థఘటన ప్రతిబింబించే విధంగా ఉండేవి. సమాజాన్ని ముందుకు నడిపించడమే నవ్యదృక్పథం. అచేతన వస్తువులకు చేతన ధర్మాన్ని అలంకరింపచేశారు. ప్రపంచంలో ప్రతీదీ కవితామయమేననే భావన స్ఫురింపచేశారు శ్రీశ్రీ. కళ్లుంటే చూచి, వాక్కుంటే వ్రాస్తే ప్రపంచమొక పద్మవ్యూహం, కవిత్వమొక తీరని దాహం అన్నారు. శ్రీశ్రీ ప్రముఖ సినీగేయ రచయిత.ఆయన రాసిన అనేక గేయాలు ప్రజలను పరవశింపచేసాయి. ఆహుతి, అల్లూరిసీతారామరాజు, నిర్దోషి, డాక్టరు చక్రవర్తి, ఆరాధన, ఇద్దరు మిత్రులు వంటి అనేక సినిమాలకు గేయ రచనను చేశారు. అనేక డబ్బింగ్ సినిమాలకు మాటలు, పాటలు వ్రాసారు. ఆయనస్వయంగా 'చెవిలో రహస్యం' అనే సినిమా తీయడానికి ప్రయత్నించి నష్టపోయారు. ఎన్నోరేడియో నాటికలువ్రాసారు. వారు అనేక దేశాలలో పర్యటించారు. అనేక బిరుదులను, సత్కారాలను సొంతం చేసుకున్నారు.విప్లవ రచయితల సంఘంస్థాపించి దానికి అధ్యక్షునిగా పనిచేశారు.నిత్యసాహితీ కృషీవలుడు. జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదు ర్కొన్నారు. సంపాదించిన మొత్తం పోగొట్టుకోవటం,తన అస్థిరత వల్లసాహిత్య సంఘాలలో కలహాలు రావటం వంటివి అనేక ఆయన చవిచూశారు. అయినప్పటికి ధైర్యంకోల్పోకుండా అడుగు ముందుకేశారు. ఆయన ఆలోచనలలో దాపరికం లేకపోవడంవలన అనేక సందర్భాలలో సమస్యలను ఎదుర్కొన్నారు. చమత్కార సంభాషణలలో మర్మగర్భిత మాటలలోను శ్రీశ్రీదిట్ట. ఏదీ తనం తటాతానై నీ దరికిరాదు, శోధించి సాధించాలి' కుదిరితే పరిగెత్తు, లేకపోతే నడువు,అదీ చేతకాకపోతే పాకుతూపో, అంతేకాని ఒకేచోట కదలకుండా ఉండిపోకు' నువ్వు పడుకునే పరుపు నిన్ను చీదరించుకోక ముందే బద్ధకాన్ని వదిలించుకో' ఈ జన్మని సద్వినియోగం చేసుకోకుండా లేని జన్మ గురించి ఆలోచించటం వ్యర్థం. వంటి అనేక ప్రేరణాత్మక సందేశాలిచ్చి ప్రజలను ముఖ్యంగా యువతనుమేల్కొలిపారు. శ్రీశ్రీ శబ్దశక్తితో చాకచక్యం చూపడంతోపాటు వర్గసిద్ధాంతాన్ని వరుస క్రమంగా నడిపించాడు. సమసమాజ సిద్ధాంతం కోసం కవిత్వంద్వారా శ్రమతో నూతన వ్యవస్థ నాంది పలికాడు. మార్క్సిస్టు తత్వానికి తెలుగులో భాష్యం చెప్పినవాడు శ్రీశ్రీ. ఆధునిక యుగ్గాన్ని కవిత్వం ద్వారా నడిపించగల శక్తి శ్రీశ్రీకి మాత్రం ఉందన్నా అతిశయోక్తికాదు.'అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల కాదేదీ కవితకనర్హం' అంటూ చైతన్యదిశగా నడిపించారు. చివరిదశలో కేన్సర్ వ్యాధితో బాధపడి 1983లో జూన్ 15న తిరిగిరాని లోకాలకు పయనమయ్యారు. శ్రీశ్రీగారి చరిత్ర అనంతం.నాటికీ,నేటికీ, ఏనాటికీ సాహిత్య లోకానికి ఆదర్శప్రాయుడై మనందరిలోను నిత్య నూతనంగా జీవిస్తున్న వ్యక్తి శ్రీశ్రీ.వారికి సాహిత్య నీరాజనాలు. ●



నేడు శ్రీశ్రీ జయంతి

# విజయవాడ వార్త

## మూడు రాజధానుల పేరుతో
# వైకాపా దోబూచులాట
### -బిఆర్ఎస్ ఏపి చీఫ్ డాక్టర్ తోట

**గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** దేశంలోనే రాజధానిలేని ఏకైక రాష్ట్రంగా ఏపిని నిలిపి,మూడు రాజధానుల పేరుతో రాష్ట్రప్రజలతో సీఎం జగన్మోహనరెడ్డి దోబూచులాడుతున్నారని భారత రాష్ట్ర సమితి ఏపి అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్ర శేఖర్ విమర్శించారు. శనివారం హైదరాబాదులోని బిఆర్ఎస్ ఏపి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తోట మాట్లాడుతూ జగన్ తన పాదయాత్రలో రాజధానిగా అమరావతికే తన మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించి అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి వీకేంద్రీకరణ పేరుతో



మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చి రాష్ట్ర ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు.అరకొర వసతులు,కొద్దిపాటి వరా నికే లీకులు,నాసిరకం పనులతో ఏపి సచివాలయం నిర్మితమవ్వగా తెలంగానా సచివాలయం అంతర్జాతీయ ప్రమాణాలు,అధునాతన సౌకర్యాలతో నేడు తెలంగాణ సీఎం కేసిఆర్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం కానుందన్నారు .అత్యున్నత ప్రమాణాలతో నిర్మితమైన తెలంగాణా సచివాలయానికి ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ వారి గోల్డ్ రేటింగ్ అవార్డు కు ఎంపికైనట్లు తెలిపారు.ఏపిలో అమరావతి రాజధాని రైతులపై జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తు బిఆర్ఎస్ రైతులకు తన సంపూర్ణ మద్దతు తెలుపుతుందని స్పష్టంచేశారు.రాష్ట్రంలో వైసీపీ గ్రాప్ నానాటికి పడిపోతుందన్నారు.ప్రభుత్వం పై ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను దృష్టి మళ్ళించేందుకు వైసీపీ పెద్దలు ప్రజల్లో కుల,మత,ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ తమ మనుగడ కొనసాగిస్తున్నారని ఆరోపించారు.తొలుత తిరుపతికి చెందిన జి.రాజు,గుంటూరుకు చెందిన జి.కృష్ణారెడ్డి,పీఠాపురానికి చెందిన డాక్టర్ ఆనందరాజు,పలు జిల్లాలకు చెందిన నేతలు పెద్దఎత్తున తోట సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## తిరువూరు డయాలసిస్ కేంద్రానికి పెరుగుతున్న ఆంధ్రా తెలంగాణ రాష్ట్ర రోగులు

**ఎ కొండూరు, ఏప్రియల్ 29, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి కృషితో స్థానిక ఏరియా ఆసుపత్రిలో కిడ్నీ డయాలసిస్ రోగులకు ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంలు రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతుంది. ఈ డయాలసిస్ కేంద్రానికి ఈ ప్రాంత కిడ్నీ డయాలసిస్ రోగులే కాకుండా సరిహద్దులో ఉన్న తెలంగాణ రాష్ట్రం నుండి కూడా రోగులు వచ్చి డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఈ డయాలసిస్ కేంద్రంలో ప్రతిరోజు సుమారు 20 నుండి 23 మంది వరకు రోగులు డయాలసిస్ చేయించుకోవడం గమనార్హం తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి ఎ కొండూరు, గంపలగూడెం



విస్సన్నపేట, తిరువూరు మండలాల్లో కిడ్నీ రోగులు ఎక్కువగా ఉండటం అలాగే డయాలసిస్ రోగులు ఈ నియోజకవర్గంలోని పై నాలుగు మండలాల నుండి విజయవాడ, నూజివీడు, పట్టణాలకు ఎంతో వ్యయప్రయాసలోర్చి ఎంతో డబ్బు ఖర్చుపెట్టి కిరాయి వాహనంలో వెళ్లేవారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ విషయాన్ని సిఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొనివెళ్లి యుద్ధ ప్రాతిపదికన డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి దళిత, గిరిజన బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన పేద రోగుల ఆరోగ్య సంరక్షణార్థం కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే రక్షణనిధి కృషిని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాల ప్రజలు, రోగులు ప్రశంసించారు. ఈ కేంద్రంలో ఐరన్ ఇంజక్షన్ల కొరతను వెంటనే నివారించి ఐరన్ ఇంజక్షన్లు అందుబాటులోకి తీసుకొచ్చి ఆదుకోవాలని రోగులు ఎమ్మెల్యే రక్షణనిధికి విజ్ఞప్తి చేశారు. ఈ నియోజకవర్గలోని ఎ కొండూరు మండల కేంద్రంఒ డయాలసిస్ యూనిట్ ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అలాగే కృష్ణాజలాల కోసం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు గిరిజన తండాలు, ఇంకా ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సింటెక్ ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్నారు. అలాగే కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా ఎ కొండూరు నుండి తిరువూరు వరకు సరఫరాకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ఆర్వో ప్లాంట్ల ద్వారా శుద్ధి నీరు సరఫరా జరుగుతుంది. గత ప్రభుత్వ కిడ్నీ, డయాలసిస్ రోగులకు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఎమ్మెల్యే రక్షణనిది ప్రత్యేక దృష్టి చొరవను రోగులు అభినందిస్తున్నారు

## చీమలపాడులో ప్రారంభానికి నోచుకోని గ్రామ సచివాలయం..
### అద్దె ఇంట్లో ప్రజల ఉద్యోగుల పాట్లు

**ఎ కొండూరు, ఏప్రియల్ 29, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేసుకొని నెలలు గడుస్తున్నా ప్రారంబానికి నోచుకోకపోవడంతో అటు గ్రామ ప్రజలు, ఇటు సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం అద్దె ఇంట్లో అరకొర సౌకర్యాలతో ఇరుకు గది, వరండాలో గత ఎన్నో ఏళ్లుగా సాగుతుండటం దీనికంటే నెలకు సుమారు 4 నుండి 5వేలు అద్దె చెల్లిస్తుండటంతో ప్రజలు ప్రభుత్వ తీరును ఆక్షేపిస్తున్నారు. ఈ సచివాలయం నిర్మించిన గుత్తేదార్లు వైసిపి నేతలు బిల్లులు రాకపోవడంతో నిర్మాణం జాప్యం అలాగే ఆఖరి బిల్లు రాకపోవడంతో ప్రారంబం ఆలస్యం అవుతుందని చెప్పడం గమనార్హ ం. ఇకనైనా ఈ గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంబానికి సిద్దంగా ఉన్న సచివాలయ భవన నిర్మాణాన్ని స్థానిక తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని



ప్రారంభించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మండలంలోని 14 సచివాలయాల్లో ఒక మాధవరం గ్రామంలోని సచివాలయం ఒక్కటే ప్రారంభించారు. చీమలపాడు భవనం పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. మండల కేంద్రంలో, కంభంపాడులో రామచంద్రాపురం తదితర గ్రామాల్లో నత్తనడకన నిర్మాణం నడుస్తుండగా, కృష్ణారావుపాలెం మరిన్ని గ్రామాల్లో ఇంకా నిర్మాణాలు ప్రారంభించకపోవడం శోచనీయం.

## గంపలగూడెం మండలంలో నకిలీ పురుగు మందుల విక్రయంతో రైతుల బెంబేలు.

**ఎ కొండూరు, ఏప్రియల్ 29, ప్రభాత'వార్త' :**ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం అమ్మిరెడ్డి గూడెం, గంగదేవరపాడు గ్రామాల రైతులు నకిలీ పురుగు మందులు విక్రయించి పంటలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ మండలంలో గత ఎన్నోఏళ్లుగా ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు నకిలీ ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయంచి తీవ్రంగా నష్టం కల్గిస్తున్న సంబంధిత తిరువూరు వ్యవసాయ శాఖ ఎడిఎ గాని మండల వ్యవసాయశాఖ ఏవో గాని ఎటువంటి షాపుల తనిఖీలు నిర్వహించకుండా



మామూళ్ల మత్తులో జోగుతున్నారని, ఆ అధికారుల ఉదాసీన వైఖరివల్ల ప్రతి ఏడాది నకిలీ ఎరువులు, పురుగు మందుల వల్ల పంటలు నష్టపోయి పెట్టుబడులు రాక, లక్షలాది రూపాయలు పెట్టుబడులు అప్పులు తెచ్చిపెట్టి పంటలపై పెడితే తీరా ఈ నకిలీ పురుగు మందల వల్ల ఆర్థికంగా నష్టపోయి, వడ్డీలు కట్టలేక పురుగుమందే శరణ్యమని బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ఈ షాపుల యజమానులపై చర్యలు తీసుకొని ఆత్మహత్యలే శరణం కాకుండా కాపాడి ఆదుకోవాలని బాధిత రైతులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ అధికారులను పురుగుమందుల షాపుల యజమానులపై చర్యలకు ఆదేశించారు.

## ఏఎన్‌యు డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్29, ప్రభాతవార్త:**

వర్సిటీల పరిధిలో ఫిబ్రవరిలో నిర్వహించిన డిగ్రీ కోర్సు 5వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ శనివారం విడుదల చేశారు. పరీక్షలకు 14177మంది హాజరవగా వారిలో 7987మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ఫలితాలకు సంబందించిన సందేహాలుంటే రీవాల్యుయేషన్‌కు మే నెల 15వ తేదీలోగా ఒక్కోపేపర్‌కు రూ.1130 చెల్లించాలని ఏసిఇ రెడ్డి ప్రకాశరావు వెల్లడించారు. పర్సనల్ వెరిఫికేషన్, జవాబుపత్రాల జిరాక్స్ కాపీలకు రూ.1540 చెలి ంచాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి పంపాలన్నారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోలే, ఓఎస్‌డి ఆచార్య సునీత, సిఇ సర్సారెడ్డి, సిటిఏ, ఏసిటిఏలు పాల్గొన్నారు.

# ప్రజసమస్యలను గాలికి వదిలేసిన వైకాపా

**పెదకాకాని,ఏప్రిల్29,ప్రభాతవార్త:** రాష్ట్రాలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని దోపిడిలకు కిరాయి హత్యలు చేసి రాష్ట్రాన్న తీవ్రమైన నేరగాళ్లకు అడ్డాగా మార్చిందని టిడిపి సీనియర్ నేత పొన్నూరుమాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు,మండల పరిధిలోని వడ్డెరకాలనీ,జాన్‌అప్పర్ కాలనీలలో ఇదేంఖర్మ మన రాష్ట్రాన్నికి కార్యక్రమంలో భాగంగా కాలనీలలో పర్యంటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న ఇల్లు స్థలాలు,పట్టాల సమస్యలు ,అంతరగతరోడ్ల సమస్యలు, సైడ్‌కాల్వలు లేక తాముఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర సమస్యలు స్థానికులు నరేంద్రకుమార్ దృష్టికి



తెచ్చారు.ఈసందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రజల అవసరాలనువిస్మరించి ప్రజలను గాలికి వదిలేసిందాని,సామాన్యప్రజలకు అవసరమైనా మౌలిక వసతులను కల్పించ లేదని,పేదప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు,స్థానిక ప్రజలు తమ సమస్యులను విన్నవిస్తూ నరేంద్రకుమార్‌కు అడుగడుగునా నీరాజనాలు పలికారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వలివేటి మురళి కృష్ణ,ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాస రావు ,గ్రామపార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున రావు, ప్రధానకార్యదర్శి బోయిపాటి రామ్మోహన్,శివాలయం మాజీ ఛైర్మన్ దర్శి భాస్కర్‌రావు, పి.నాగేశ్వరరావు, అత్మకూరి వెంకటేశ్వర్లు,షేక్. అల్లావుద్దీన్,లింగంగుట్ల సాల్మన్‌రాజు,షేక్.ఆజిత్, పార్టినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనుల పండువగా సీతమ్మవారి జయంతి

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**

స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీ రామనామక్షేత్రంలో శనివారం ఉదయం సీతమ్మవారి జయంతి సందర్భంగా శ్రీ రామనామ సంకీర్తన సంఘం ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి,మస్తాన్‌రావు దంపతుల నిర్వహణలో ఆలయ పూజారులు సీతమ్మవారి జయంతి ని పురస్కరించుకొని విశేషంగా వేదమంత్రాల నడుమ లక్ష మల్లెలార్చన కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుండి విశేషంగా భక్తులు,దాతలు కార్యవర్గం వారు పాల్గొని అమ్మవారి నామంతో అత్యంత భక్తిశ్రద్దలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంగణంలో ఉంచిన ఉత్స వ మూర్తులకు మూల విరాట్లకు లక్ష మల్లెలతో అనేక సుగంధ ద్రవ్యాలతో విశేష పూజలు నిర్వహించారు. మహాహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా లీలాసుందరి మాట్లాడుతూ సీతా



జయంతి మిథిలా నగరంలో విశేషంగా నిర్వహిస్తారని, మన రాష్ట్రంలో శ్రీ రామనామ క్షేత్రంలో ప్రతి ఏడాది విశేషంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా దాతలు శ్రీరాములవారికి సమర్పించిన వెండి జంద్యాన్ని అర్చకులు భక్తుల సందర్శనార్థం ఉంచారు.కార్యక్రమాలను కే.వి.సుబ్బారావు, అక్కిశెట్టి బాబురావు పర్యవేక్షించారు.

## జెఈఈ ఫలితాల్లో భాష్యం విద్యార్థుల అసామాన్య ప్రతిభ

**గుంటూరు విద్య, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**

జెఈఈ మెయిన్ 2023 ఫలితాల్లో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమి విద్యార్థులు ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు.చంద్రమౌళీనగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఆయన




విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం విద్యార్థులు ఎ.మౌర్యనందన ఆలిండియా 3వ ర్యాంకు,వై.మణింద్రారెడ్డి 6వ ర్యాంకు,పి.నిశ్చలుభాష్ 7వ ర్యాంక్,టి.బాలకోటయ్య 8వ ర్యాంకు,సిహెచ్ కుందన్‌సాయి 9, కె.లక్ష్మీసూర్య 14, ఆర్ అక్షయ్ కారీ క్ 24,వి.దిపేష్ 28, ఐ.శివరామ్ మణికంఠ 39, బి.లోకేష్ 46వ ర్యాంకు వంటి 50లోపు 10 అత్యుత్తమ ర్యాంకులతో పాటు ఆలిండియా స్థాయిలో అత్యధిక ర్యాంకుల కైవశం చేసుకొని 74.86శాతం సక్సెస్‌రేట్‌తో తమ సత్తా చాటారన్నారు.ఈ ఘన విజయాలకు భాష్యం ఐఐటి ఫౌండేషన్ బోధనా పద్దతులే కారణమన్నారు.ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు,అధ్యాపకులకు ఛైర్మన్ రామకృష్ణ,భాష్యం విద్యాసంస్థల డైరెక టర్ హనుమంతరావులు అభినందనలు తెలిపారు.

## జనసేన పార్టీలో పలువురు చేరిక

**రాజుపాలెం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

సత్తెనపల్లి జనసేన పార్టీ రూరల్ మండలం కార్యాలయంలో మొక్కపాడు గ్రామ మాజీ సర్పంచ్ నేలటూరి జగన్నాథం,



మొక్కపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్.భృగుబండ చిన్నసైదులు జనసేన పార్టీలో చేరారు. సత్తెనపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావులు వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మొక్కపాడులో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు భాషా, జాన్‌పీరా, ధూళిపాళ్ళ మాజీ సర్పంచ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసాగర్ రచించిన ఎలుతురు పుస్తకావిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్29, ప్రభాతవార్త:**

ప్రముఖ సామాజిక కార్యకర్త, కవిగా ఎన్నో రచనలు చేసిన ఎన్.జె.విద్యాసాగర్ రచించిన అంబేద్కర్ వాద రాజకీయ వ్యాసాలతో ముద్రించిన 'ఎలుతురు 'పుస్తకాన్ని శనివారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని అన్నారు. పుస్తక రచయిత విద్యాసాగర్ బహుముఖునిగా గుర్తింపుపొందారన్నారు. కవిగా, రయితగా, సామాజిక కార్యకర్తగా, పత్రికా సంపాదకునిగా, నిర్వాహకునిగా, రజాకీయ విశ్లేషకునిగా అనేక రంగాలలో ప్రతిభావంతునిగా నిలుస్తున్నారని కొనియాడారు. గడిచిన 10ఏళ్ళ నుంచి ,మట్టి చేతుల బాస' అనే పత్రికను నడుపుతున్నారని ఈపత్రికకోసం నిరంతరం వ్యాసాలు రాయడమేకా కుండా మరుగున పడిన అనేక కథలను అనేకమంది బహుజన సాంస్కృతిక యోధుల చరిత్రను తవ్వి వెలికి తీసి ఈ పత్రిక ద్వారా సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. విద్యాసాగర్ సేవలు అభినందనీయంగా వీసి పేర్కొన్నారు. ఈ సందర్భంలో దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు, పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ డా॥జి.అనిత, అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నా మాస్టారుకు డాక్టరేట్

**గుంటూరు విద్య, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** నగరంలో ఐదు దశాబ్దాలుగా ఉన్నత ఉదో ్యగాన్ని తృణప్రాయంగా వదిలి పేద,మధ్యతరగతి వర్గాల పిల్లలకు విద్యాబుద్దులు నేర్పుతూ



ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న కన్నా మాస్టారును ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ద్వారా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ వరించింది.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ద్వారా ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ అసిస్టెంట్ రీసెర్చ్ డైరెక్టర్ ఆచార్య బి.ప్రసాద్‌బాబు మార్గదర్శకంలో "ఏ స్టడీ ఆన్ టీచింగ్ ఆటిట్యూడ్ ఆప్టిట్యూడ్ అండ్ ఎఫెక్టివ్‌నెస్ యమాంగ్ ది ప్రొస్పెక్టివ్ టీచర్స్" అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు అందుకున్నారు.స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ బి.ప్రసాద్‌బాబు చేతుల మీదుగా కన్నామాస్టారు,రాజేశ్వరీ దేవి దంపతులను దుశ్శాలువా పుష్పగుచ్ఛంతో పీహెచ్‌డి పట్టాను అందజేశారు .కార్యక్రమంలో విశ్రాంత వాణిజ్య పన్నుల శాఖ అధికారి సత్యనారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్‌లు ఎం.పి.శ్రీకృష్ణదేవ రాయలు జన్మదిన కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. చల్లంచర్ల సాంబశివరావు, కళ్ళం విజయభాస్కరరెడ్డి, వైకాపా వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## డాక్టర్ 'కామని'కి రాష్ట్ర స్థాయి ఔట్ స్టాండింగ్ వెటర్నేరియన్ ఇన్ సర్జరీ' అవార్డు ప్రదానం

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త**పశువుల ప్రాణదాత,అత్యధిక సర్జరీలు చేసి పేరెన్నిక గన్న,పశు సంవర్థక శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కామని శ్రీనివాస్‌కు ఔట్‌స్టాండింగ్ వెటర్నేరియన్ ఇన్ సర్జరీ అవార్డుని పశు సంవర్థక శాఖ మంత్రి సిదిరి అప్పలరాజు తన చేతుల మీదుగా శనివారం అందచేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో డాక్టర్ ఎస్ఎస్‌కె ఫౌండేషన్



వారు శనివారం ప్రపంచ వెటర్నరీ డే సందర్భంగా రాష్ట్రం లోని పశు సంవర్థక శాఖలో వివిధ రంగాలకు చెందిన పశు వైద్యులను అవార్డు రూపంలో సన్మానించడం జరుగుతోంది.ఈయన 2018లో స్వాతంత్ర దినోత్సవం రోజున మెరిటోరియన్ అవార్డును కృష్ణాజిల్లా కలెక్టర్ ద్వారా అందుకున్నారు. 2020 బెస్ట్ వెటర్నేరియన్ అవార్డును,2021లో రాష్ట్ర స్థాయి బెస్ట్ ఫీల్డ్ వెటర్నేరియన్ ఇన్ సర్జరీ అవార్డును,డాక్టర్ సి.కృష్ణారావు ఎండోమెంట్ ట్రస్ట్ వారిచే అందుకున్నారు. మూగజీవాలైన పెంపుడు జంతువులకు 1620 రకాల ఆపరేషన్లు చేసి,పశువులకు ప్రాణం పోసి,రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా ఆపరేషన్లు మూగజీవాలకు చేసిన ఖ్యాతిని దక్కించుకున్నారు. అనేక మంది పశు వైద్యులకు ఆపరేషన్లపై శిక్షణ ఇస్తూ తన దైన శైలిలో ఆయన ముందుకెళ్తున్నారు. పలువురు వక్తలు ఆయన గురించి వేదికపై వివరించారు.మంత్రి చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన నేపథ్యంలో పలువురు పశు వైద్యులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## టైల్స్‌ను ఆకర్షణీయంగా కనిపించే విధంగా చేయాలి
### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త**

ఎయిర్‌పోర్ట్ కారిడార్ పనుల్లో టైల్స్‌ను ఆకర్షణీయంగా కనిపించేలా చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి జాతీయ రహదారి వెంట చేపడుతున్న



గన్నవరం ఎయిర్‌పోర్ట్ కారిడార్ పనులను పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగ్,ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న కారిడార్ పనుల్లో నూతన మోడల్ ఫ్లో రింగ్ టైల్స్‌ను పరిశీలించి,టైల్స్‌ను ఆకర్షణీయంగా కనిపించే విధంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రక్కన షాపుల ముందు వేసిన ర్యాంపులను పరిశీలించి, అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. కారిడార్ పనులకు సంబంధించి ఉన్న ఇబ్బందులనడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

## అతి తక్కువకాలంలోనే అత్యుత్తమ ర్యాంకులు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థలు విజయభేరి మోగించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జి విలేఖరులతో మాట్లాడుతూ ఎం.పూర్ణచందర్ రావు మాట్లాడుతూ విద్యాసంస్థలు స్థాపించిన అతితక్కువ కాలంలోనే అత్యుత్తమ ర్యాంకులు,ఫలితాలతో విజయఢంకా మోగిస్తూ ముందుకు సాగుతుందన్నారు .ఇద్దరు విద్యార్థులు 99కన్నా ఎక్కువ పర్సంటైల్,90 పర్సంటైల్ పైన 12మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు.పరీక్షకు హాజరైన ప్రతి ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారన్నారు.షేక్ అబ్దుల్ సమీర్ 99.91పర్సంటైల్‌తో జాతీయ స్థాయిలో 118వ ర్యాంకు,షేక్ ఆసీఫ్ 99.41పర ్సంటైల్‌తో 924వ ర్యాంకు,బాలవర్షిత 98.91పర్సంటైల్‌తో 1811వ ర్యాంకు సాధించారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అకడమిక్ డీన్ అప్పిరెడ్డి,ప్రిన్సి పాల్ పద్మాకర్ రెడ్డి,సురేష్,శశిధర్‌లు అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ ఏ.వరదారెడ్డి,డైరెక్టర్‌లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి,జిఎం రాజేంద్రప్రసాద్,గోవర్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ జోనల్ ఇన్‌చార్జి,మహేందర్‌రెడ్డి విద్యార్థులను అద్యాపక బృందాన్ని అభినందించారు.

# పీపుల్స్ సర్వేగా జగనన్నే మా భవిష్యత్తు

**రేపల్లె, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**

జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నీవే జగనన్న అనే కార్యక్రమం బాపట్ల జిల్లాలో రేపల్లె నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచిందని వైయస్ఆర్‌సిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. శనివారం స్థానిక వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా వైసిపిలో వివిధ హోదాలకు చెందిన



నాయకులు 1.45 కోట్ల గృహాలను సందర్శించి వారి అభిప్రాయాలను సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80శాతం మంది ప్రజలు ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. 1.10 కోట్ల మంది మిస్ కాల్డ్ ఇచ్చారని తెలియచేశారు. రాష్టంలోనే రేపల్లె నియోజకర్గం 10వ స్థానంలో నిలిచిందన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు సూచనల మేరకు నియోజకవర్గంలోని వివిధ హోదాలలో ఉన్న నాయకులు ఇంటింటికెళ్ళి జగనన్నే మా నమ్మకం...జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతం చేశారన్నారు. ప్రతిపక్షాలు వారి నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని అధికార పార్టీకి ప్రజలు మద్ధతు తెలియచేయటానికి చెప్పటానికి నిదర్శనం ప్రజలు నుంచి వచ్చిన స్పందనేనన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కంటా మంగా సుబ్బారావు, వైస్ చైర్మన్లు జి. ప్రశాంత్‌కుమార్, పి.కె.వి.గుప్తా, నాయకులు చదవలవాడ శ్రీనివాసరావు, అల్లం శెట్టి శ్రీనివాసరావు, బేతపూడి కోటేశ్వరరావు, చిమటా బాలాజి తదితరులు పాల్గొన్నారు.

# దాడిని కప్పిపుచ్చేందుకే నిజనిర్ధారణ కమిటీ

### ప్రతిపక్ష కౌన్సిలర్ల ఆరోపణ

**తెనాలి, ఏఫ్రియల్ 29, ప్రభాత వార్త :** గత కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించిన ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లపై ఉద్దేశ్యపూర్వకంగా చైర్‌పర్సన్ సమక్షంలోనే అధికార పార్టీ పక్ష కౌన్సిలర్లు దాడి చేయడమే కాక వారిపైనే కేసులు పెట్టి అరెస్టులు చేయించే సంస్కృతికి తెరతీయడమే కాక తాజాగా నిర్ధారణ కమిటీ వేశామని చెప్పడం దాడిని కప్పిపుచ్చుకునేందేనని తెలుగుదేశం కౌన్సిలర్లు తమ నిరసనను వినూత్నంగా తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ సాధారణ సమావేశం శనివారం కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్



అధ్యక్షతన నిర్వహించిన క్రమంలో ప్రతిపక్ష తెలుగుదేశం కౌన్సిలర్లు గత కౌన్సిల్‌లో జరిగిన దాడికి నిరసన తెలుపుతూ దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలని వినూత్నంగా నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ప్లే కార్డులు



చేతబట్టుకుని కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. కౌన్సిల్ సమావేశం జరుగుతున్నంత సేపు వారికి కేటాయించిన ప్రదేశాల్లో నిలబడి ప్లే కార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేయగా ఓ వైపు అజెండాలోని అంశాలను ఆమోదించుకుంటూ కౌన్సిల్ సమావేశం కొనసాగింది. 17అంశాలను అధికార పక్ష కౌన్సిలర్లు ఆమోదించారు. ఈ క్రమంలో అధ్యక్షత స్థానంలో ఉన్న చైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ మాట్లాడుతూ గత కౌన్సిల్‌లో జరిగిన గందర గోళ పరిస్థితిపై నిజనిర్ధారణ కమిటీని వేశామని ఇందులో ప్రతిపక్ష కౌన్సిలర్లు కూడా కమిటీలో అవకాశం కల్పించామని, తద్వారా వచ్చే రిపోర్టుకు అనుగుణంగా నెలరోజుల తరువాత చర్యలు తీసుకోవడం జరుగుతుందని చైర్‌పర్సన్ తెలిపారు. అజెండా అంశాలు ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉండగా ప్రతిపక్ష తెలుగుదేశం కౌన్సిలర్లు అధికార పక్షం తీరును దుయ్యబట్టారు. గతంలో ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి చూడలేదని, కళ్ళుండి కబోదిలాగా వ్యవహరించే తీరు సరికాదన్నారు. గత కౌన్సిల్‌లో జరిగిన దాడి కళ్ళతో చూసి కూడా తాజాగా నిజనిర్ధాణ కమిటీ అని చైర్‌పర్సన్ చెప్పడం హాస్యస్పదమన్నారు. ఇదంతా దాడికి పాల్పడిన వారిని రక్షించే విధానమేనని ఆరోపించారు. తొలుత మున్సిపల్ కార్యాలయం ఎదుట గల మహాత్మగాంధీ, నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలదండలు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి మహాత్ములారా అంటూ టిడిపి కౌన్సిలర్లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గత కౌన్సిల్ సమావేశం గందరగోళ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కౌన్సిల్ సమావేశంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# మా నమ్మకం నువ్వే జగన్‌కు విశేష ఆదరణ

**తెనాలి,ఏఫ్రియల్ 29, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందని అందుకు నిదర్శనం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పట్ల ప్రతిచోట ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం తాడికొండ నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, సమన్వయకర్త కత్తెర



సురేష్‌కుమార్‌లు మీడియా సమావేశంలో మాట్లాడారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విశేష ఆదరణతో కొనసాగుతుందన్నారు. రాష్టంలో 7లక్షల మంది వైఎస్ఆర్‌సిపి సైనికులు పని చేయగా ఒక కోటి 45లక్షలగృహాల సందర్శన జరుగగా ఒక కోటి 10లక్షల మిసడ్‌కాల్స్ వచ్చాయని వివరించారు. అదే విధంగా తాడికొండ నియోజకవర్గంలో 73వేల450గృహాల సందర్శనలో 48వేల629మిసడ్‌కాల్స్ వచ్చాయన్నారు. ఏ గడపకు వెళ్ళినా ఆనందంతో తమను ఆహ్వానించారని జగన్మోహనరెడ్డిపై విశ్వాసాన్ని ప్రకటించడమే కాక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మరోసారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిస్తామనే భరోసా ప్రజల నుండి వస్తోందని పేర్కొన్నారు. చంద్రబాబు 14ఏళ్ళ పరిపాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నూటికి నూరు శాతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా పటిష్టమైన కార్యచరణతో పని చేస్తున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో మేడికొండూరు ఎంపిపి మన్నవ స్వప్న, జెసిఎస్ కన్వీనర్లు బండి ప్రసాద్, బాబు, అబ్బాస్, వంశీకృష్ణ, సుధాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెనాలిలో సినీ నటి భారతికి ఎన్టీఆర్ లెజ్రండరీ పురస్కారం

**తెనాలి, ఏఫ్రియల్ 29, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా ఈనెల 30వ తేది ఎన్‌విఆర్ కనెక్వషన్ హాల్ వేదికగా సినీనటి భారతికి, ప్రముఖ దర్శకుడు టి.వాసుకు ఎన్టీఆర్ లెజ్రండరీ పురస్కారాన్ని బహుకరించనున్నట్లు శకపురుషుడు శత జయంతి కమిటీ సభ్యులు వివరించారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్



మాట్లాడుతూ ప్రతి నెల చివరి ఆదివారం ఎన్టీఆర్ సినీ లెజ్రండరీ అవార్డును సినీ రంగంలో విశిష్టతను సాధించిన నటీనటులకు అందించడం ఓ కార్యచరణగా కొనసాగుతున్న క్రమంలో సినీనటి భారతి ఈ దఫా ఎన్టీఆర్ పురసారాన్ని అందుకోనున్నారని, అదే విధంగా ఎన్టీఆర్ ఆంతరంగిక మేకప్ మ్యాన్ బక్తవచలం కుమారుడు, సినీ దర్శకుడు పి.వాసుకు ఎన్టీఆర్ పురస్కారం బాలకృష్ణ 2వ కుమార్తె ఎం.తేజశ్విని అల్లుడు భరత్ చేతుల మీదుగా పురస్కార కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహిస్తారని పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆత్మీయ అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో సోమవరపు నాగేశ్వరరావు, ఈదర పూర్ణచంద్, కేసన కోటేశ్వరరావు, మల్లవరపు విజయ్, గుమ్మడి ప్రసాద్, దేవరపల్లి భవాని, తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత గాంధేయవాది,ఉద్యమ జ్వాల వావిలాల

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : ప్రజాసమస్యలపై అలుపెరగకుండా 8దశాబ్దాల పాటు అవిశ్రాంత పోరాటం జరిపిన మహోన్నత గాందేయవాది,ఉద్యమజ్వాల వావిలాల గోపాలకృష్ణయ్య అని అవగాహన సంస్థ ఆద్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో సంస్థ సభ్యులు నివాళులర్పించారు.కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమం,ఆం ధ్రరాష్ట్ర ఉద్యమం,విశాలాంధ్రోద్యమం,గ్రంధాలయోద్యమం,రైతాంగ ఉద్యమం లాంటి అనేక ఉద్యమాలతో మద్యనిషేధం ఉద్యమాన్ని నిర్వహించిన గొప్ప ఉద్యమకారుడు వావిలాల అన్నారు.కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత కావూరి సత్యనారాయణ,యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్,నరసింహారావు,సుబ్బారెడ్డి,హనుమంతరావు తదితరులు ప్రసంగించారు.

బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# డిఎస్పీకి బదిలీ వీడ్కోలు ఆత్మీయ సత్కారం

**బాపట్ల.ఏప్రిల్29,ప్రభాతవార్త :** విధులను అంకిత భావంతో నిర్వహించి అందరిని సమన్వయ పరుస్తూ బాధ్యతలను ఎంతో గొప్పగా నిర్వహించి పలువురి మన్నలను పొందిన వ్యక్తి డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు అని మాజీ డిపూ ్యటీ స్పీకర్ ,శాసన సభ్యుడు కోనా రఘుపతి అన్నారు.స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో బదిలీపై వెలుతున్న డిఎస్పీ శ్రీనివాసరావుకు బిసి జాయింట్ యాక్షన్ కమిటి అధ్వర్యంలో శనివారం ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కోనా



రఘుపతి మాట్లాడుతూ బాపట్లలో రెండు సార్లు డిఎస్పీగా విదులు నిర్వహించ గలిగారంటే ఆయన పనితిరు తెలిసిపోతుందన్నారు. ఎన్ని ఇబ్బ ందులు వచ్చిన నిబద్దతతో విదులు నిర్వహించి పేదలకు,బాధితులకు న్యాయం అందించారన్నారు. నూతనంగా ఏర్పడి న బాపట్ల జిల్లా తొలి దశలో జిల్లా కార్యాలయం ఎర్పాటుకు అన్ని వసతులు కల్పించగలిగారన్నారు.అనంతరం డిఎస్ీ ్ప దంపతులను దుశ్శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్‌యార్డు కమిటి చైర్మన్ గవిని కృష్ణమూర్తి,బిసి జాయింట్ యాక్షన్ కమిటి అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు,సోహిత్,మార్కెట్‌యార్డు కమిటి ఉపాధ్యక్షులు పిన్నిబోయిన ప్రసాద్,ఎజి కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాసరావు,విలియమ్‌బూత్ విశ్రాంత ప్రిన్సిపల్ శ్యామ్‌లివింగ్‌స్టన్,లంబుసాంబు, ఆవుల వెంకటేశ్వర్లు,కోటి ఉమామహేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పౌష్టికాహారం చాలా ముఖ్యం

**బాపట్ల.ఏప్రిల్29,ప్రభాతవార్త :** రోగులకు ఫౌష్టికాహారం చాలా ముఖ్యమని డాక్టర్ రమాదేవి తెలిపారు.స్థానిక ఎన్జీవోహో ంలో శనివారం క్షయ రోగులకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ క్షయరోగులకు ఫౌష్టికారం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సాధిక్,కోటేశ్వరరావు,సిబ్బ ంది నరేంద్ర,మల్లికార్జునరావు,మేరీ,రియాజ్, దనుంజయరావు,తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సహకారంతో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**మంగళగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ఉపాధి కోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర ్గంలోని ప్రతి మహిళా స్వయం ఉపాధి పొందాలని,తన కాళ్ళపై తానునిలబడాలన్న ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల అన్నారు.స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి రూరల్,పట్టణంలో 60రోజులపాటు శిక్షణపూర్తిచేసుకున్న 9వ బ్యాచ్‌కు చెందిన 35మంది మహిళలకు




శనివారం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ఆద్వర్యంలో మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్సెస్ భవన్‌లో కుట్టుమిషన్లు,సర్టిఫికేట్లు పంపిణీచేశారు.ఈ సందర్భంగ రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల మాటా ్లడుతూ మహిళలు ఇంటి దగ్గరే ఉండి పనిచేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ ఆసరా కల్పిస్తున్నట్లు తెలిపారు.టిడిపితోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.మహిళల అభ్యున్నతి కోసం వారి జీవనోపాధి కోసం కృషిచేస్తున్న నారా లోకేష్‌కు కుట్టుమిషను ్ల అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర అధికారి ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి,నియోజకవర్గ టిడిపి అంగన్‌వాడీ సెల్ అధ్యక్షురాలు గడ్డం లక్ష్మీ,మాజీ జెడ్పిటీసీ కట్టేపోగు రత్నమాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మా నమ్మకానికి 84శాతం మద్దతు

**తాడేపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**


మంగళగిరి నియోజకవర్గంలో జగనన్నే మా నమ్మకం,జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి 84శాతం మద్దతు ఇచ్చారనే నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ అన్నారు



.నియోజకవర ్గంలో ఈనెల 7వ తేది నుంచి 29 వరకు జరిగిన జగనన్నే మా నమ్మకం,జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శనివారంతో ముగిసిన సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియాతో మాటా ్లడారు.నియోజకవర్గంలో గృహసారధులు,వాలంటీర్లు,ప్రజా ప్రతినిధులు ఈనెల 7నుంచి తిరగడం ప్రారంభిస్తే నియోజకవర్గంలో లక్ష 19వేల 700ఇళ్లుంటే లక్ష ఒక వెయ్యి ఇళ్ళు తిరగడం జరిగిందన్నారు.65 నుంచి 70వేల కుటుంబాల వరకు ముఖ్యమ ంత్రి జగన్మోహనరెడ్డి సంక్షేమ అభివృద్ధి పథకాలపై సంతృప్తి వ్యక్తంచేస్తూ మద్దతు తెలుపుతూ మిస్డ్ కాల్ పంపారన్నారు.సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి ని చేసుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని పిల్లలు,మహిళలు,వృద్ధులు,అందరూ భావిసు ్తన్నారన్నారు.రాష్టంలో 7లక్షల మంది జగనన్న జనసైన్యం ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని ఇంత వ్యవస్థ,అభిమానులు ఉన్న రాజకీయ పార్టీ దేశంలో ఏది లేదని భవిష్యత్తులో రాదని ఆయన అన్నారు.కార్యక్రమంలో మల్లేశ్వరరావు,సునీత,మైనార్టీ నాయకుడు ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీగా బందెల దయాకర్ నియామకం

**తాడేపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీగా గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన బందెల దయాకర్ నియమితులయ్యారు.ఈ మేరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్,యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.ఎస్.జోతీశ్వర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.నేషనల్ హ్యూమన్ రైట్ ్స స్టేట్ సెక్రటరీగా దయాకర్ ఏడాది పాటు పదవీ బాద్యతలు నిర్వర్తించనున్నారు.మంళగిరి నియోజకవర్గ మహాన్యూస్ చానల్ రిపోర్టర్‌గా,మంగళగిరి ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్ ప్రధాన



కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న దయాకర్ ఇటీవల ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కార అందుకుని తాజాగా నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీగా నియమితులు కావడం విశేషం.

# విజ్ఞాన్స్ లారాకు ప్రతిష్టాత్మక నాక్‌ఏ +అక్రిడిటేషన్

**పొన్నూరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక నాక్‌ఏ+(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అతికొన్ని ఇంజనీరింగ్ కళాశాలకు మాత్రమే ఉన్న నాక్ అక్రిడిటేషన్ గుర్తింపు ఉన్న సందర్భంలో





లారా ఇంజనీరింగ్ కళాశాలకు గుర్తింపు లభించడం సంతోషదాయకమన్నారు. అక్రిడేషనల్ లబించిన కోర్సులలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్రా ్టనిక్స్ తదితర కోర్సులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# వైకాపా కంచుకోట పొన్నూరు నియోజకవర్గం

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంతో పొన్నూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారిందని, రానున్న ఎన్నికల్లో కూడా మళ్ళీ వైకాపా నియోజకవర్గంలో పాగా వేస్తుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ కన్వీనర్లులతో కలిసి జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కిలారి మాట్లాడారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా 90శాతం మంది మద్దతు తెలిపారన్నారు. 70శాతం మిస్డ్ కాల్స్ నియోజకవర్గం నుంచి సెంట్రల్ ఆఫీసుకు చేరాయన్నారు. దీంతో నియోజకవర్గంలో పార్టీ బలోపేతమైంద



న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పథకాలను పక్కాగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదం వచ్చిందన్నారు. ప్రతిపక్షపార్టీల నాయకులు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమ పథకాలపై ఎక్కడా విమర్శలు చేయడంలేదన్నారు. అంటే పథకాలలో ఎలాంటి అవినీతి లేకపోవడం వల్లే జగన్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మేనిఫెస్టోను అమలు చేసిన ఘనత జగన్మోహనరెడ్డిదైతే, మేనిఫెస్టోను తుంగలో తొక్కి ఘనత చంద్రబాబుదన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చేందుకు అలవికాని హామీలు ఇచ్చాడన్నారు. అయితే వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమవడంతో ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయి కేవలం 23సీట్లకు పరిమితం అయ్యారన్నారు. చంద్రబాబునాయుడు, టిడిపి నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పట్టణ, మండల కన్వీనర్లు అమిరినేని సాంబశివరావు, భవనం వంశీరెడ్డి, జీడీసిఎమ్మెస్ డైరెక్టర్ కుర్రా పాములు తదితరులు పాల్గొన్నారు.

# జీవితాన్ని ఎలా మొదలెడతామనేది మీ చేతుల్లోనే!

### - అసెట్స్ అండ్ మోర్ సిఈవో హనుమంతరావ్ యడ్లూరి

**పొన్నూరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని సరికొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న మీరందరూ జీవితాన్ని ఎలా మొదలు పెడతారనేది మీ చేతుల్లోనే ఉంటుందని ఇన్‌స్టా ఈఎమ్ఐ, మయూర హాస్పిటల్, అసెట్స్ అండ్ మోర్ సిఈవో హనుమంతరావ్ యడ్లూరి తెలిపారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ ఈ ఏడాది ప్రాంగణ ఎంపికల ద్వారా వివిధ ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలుసాధించిన 585మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళావాలలో ఈ ఏడాది మొత్తం 585మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపిల ద్వారా 60కిపైగా



కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా హనుమంతరావ్ యడ్లూరి మాట్లాడుతూ ప్రపంచం మీ కోసం ఎదురు చూస్తోందన్నారు. ప్రతి విద్యార్థి జీవితమనేది బీటెక్ తర్వాత నుంచి ప్రారంభమవుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి ఎక్స్‌పీరియన్స్ లెర్నింగ్ అవసరమన్నారు.

**విజ్ఞాన్ మాత్రమే ఇలా: విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ రత్తయ్య**

విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఒక్క విజ్ఞాన్ విద్యా సంస్థలు మాత్రమే ఇలా తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమాన్ని ఆనవాయితీగా నిర్వహిస్తోందన్నారు. విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 585మంది పిల్లలు చాలా పెద్ద సంఖ్యలో మంచి ఉద్యోగాలు సాధించగలిగారన్నారు. దీని ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు.

**అప్రమత్తంగా ఉండండి: పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు**

విజ్ఞాన్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని అంశాలలో చాలా గుండబట్టే ఈ స్థాయిలో ఉన్నత ఉద్యోగాలు సాధించగలిగారన్నారు. ఈ ఉద్యోగంతోనే అంతా సాధించినట్లు కాదన్నారు. అసలు సిసలు జీవితం ఇక ఇప్పటి నుంచే మొదలు కానుందని విద్యార్థులను అప్రమత్తం చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నయనానందకరం హంసవాహనం...

**పొన్నూరురూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** టెంపుల్‌సిటిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత కన్నుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు అయిన శనివారం సాయంత్రం నిత్యహోమం, బలిహరణ తదితర పూజా కార్యక్రమాల అనంతరం శ్రీ స్వామివారికి సరస్వతీ అలంకరణలో హంసవాహనంపై భక్తులకు నయనానందకరంగా తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా యాజ్ఞీకస్వామి ఎన్.ఎస్.కె.ఆర్. భట్టాచార్యులు(రాంబాబు) హంసవాహన వైశిష్ట్యాన్ని వివరిస్తూ హంస పవిత్రతకు, స్వచ్ఛతకు, నిర్మలత్వానికి ప్రతీక. పాల నుండి నీటిని వేరు చేసి పాలను మాత్రమే స్వీకరించే అద్భుతమైన శక్తి హంసకు మాత్రమే ఉందన్నారు. అటువంటి హంసవాహనంపై భావదేవుడు భక్తుల మనస్సులలోని



చెడును తొలగించి మంచి గుణములతో, భక్తితో, భగవంతుని సేవించాలని చెప్పడానికి నిదర్శనమే ఈ హంసవాహనోత్సవం ప్రత్యేకత. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు పొన్నూరు, చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందారు. ఉదయం పెండ్లికుమారుని చేసి, వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాధబాబు, పరాశరం కిషోర్, తదితరులు కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ ఆధ్వర్యంలో దేవాలయం సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# అజెండాలోని 13 అంశాలు ఏకగ్రీవం

**రేపల్లె, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**పురపాలక సంఘం అభివృద్ధి కోసం మే నెలలో 49 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగా సుబ్బారావు తెలియచేశారు. శనివారం స్థానికమున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ అజెండాలో 13 అంశాలు పొందుపరచటం జరిగిందని, వీటిలో ప్రధానంగా 15వ వార్డులో



రూ.7.2లక్షలతో సిసి రహదారి నిర్మాణం, రూ.5లక్షలో 28వ వార్డులో డ్రైనేజి నిర్మాణం, రూ.5లక్షలతో ప్రధాన రహదారిలో సిల్ట్ తీసే కార ్యక్రమం, రూ.5లక్షలతో మున్సిపల్ కార్యాలయానికి రంగులు వేసేందుకు, 7వ వార్డులో సిసి డ్రైన్ నిర్మాణానికి రూ.2.5లక్షల నిధులు మంజూరు చేసినట్లు అజెండాలో పొందుపరచటం జరిగిందని అజెండాలోని అన్ని అంశాలను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిందని తెలియచేశారు. ఇటీవల 14వ వార్డు కౌన్సిలర్ అన్నె రామకృష్ణ మృతికి మున్సిపల్ కౌన్సిల్ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ నివాళుల ర్పించటం జరిగిందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.విజయ సారధి, టిపివో భవాణి, ఎఈ శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# కళాకారుడిగా ఎన్టీఆర్ అవార్డు అందుకోవడం ఓ సుకృతం

**తెనాలి, ఏఫ్రియల్ 29, ప్రభాత వార్త :** నాటక కళా రంగంలో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించి సుదీర్ఘకాలం నాటక రంగానికి సేవలందించిన వారిని గుర్తించి వారి ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించే సంస్కృతి ముదావహమని కళాకారుడిగా ఎన్నో మలుపులు చూసిన మహోన్నతుడైన ఎన్టీఆర్ అవార్డును స్వీకరించడం ఓ సుకృతమేనని సుదీర్ఘకాలం నాటక రంగానికి విశేష సేవలు అందించిన గోపరాజు రమణ పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతాబ్ది రంగస్థల పురస్కార మహోత్సవాల్లో భాగంగా శనివారం ఎన్జీవో కళ్యాణ మండపం వేదికగా ప్రముఖ సినీ మాటల రచయిత డాక్టర్ బుర్రా సాయిమాధవ్ అధ్యక్షతన రంగస్థల పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నటుడు పరిషత్ నిర్వాహకుడు గోపరాజు రమణ, సీనియర్ నటి దాసరి రమాదేవిలను ఎన్టీఆర్ రంగస్థల పురస్కారాలతో సత్కరించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహం చెంత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కార్యక్రమంలో వక్తలు తమ ప్రసంగాల్లో కళారంగానికి నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా నందమూరి తారక రామారావు విభిన్నమైన అంశాల్లో తనదైన విధానంతో సాధించిన ప్రగతిని అందుకున్న కీర్తి కిరీటాల గురించి వివరించారు. కార్యక్రమంలో షేక్ నాగూర్‌బీ, డిఎస్ఎన్ మూర్తి, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, అలపర్తి వెంకటేశ్వరరావు, గంగోత్రిసాయి పాల్గొన్నారు.

# సిఎం జగన్ పాలనలో ప్రజల్లో ఎంతో సంతృప్తి

**: మంత్రి రజనీ**

**చిలకలూరిపేట,ఏప్రిల్29,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగనన్న పాలనతో ప్రజలలో ఎంతో సంతృప్తి కనపడుతుందని, జగనన్నే తమ భవిష్యత్తుగా ప్రజలు భావిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం వైసిపి కార్యాలయంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో 83శాతం కుటుంబాలను ఇప్పటికే కలవటం జరిగిందన్నారు. ప్రజలనుంచి అద్భుతమైన స్పందన లభిస్తుందని ఈ సందర్బంగా మంత్రి వివరించారు. ఈ పరిస్దితులను చూసిన టిడిపి నాయకులు దిక్కుతోచని స్దితిలో ఉన్నారని మంత్రి అన్నారు. తాము ఏమిచేశామో చెప్పేందుకే ఈ రోజు ధైర్యంగా ప్రజలందరి ము oదుకు ధైర్యంగా వెళ్లి చెప్పగలుగుతున్నామని ఆమె వివరించారు. నేరుగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరుపై ప్రజలనుంచి వివరాలు తీసుకున్నామని వివరించారు. జగనన్నే మా భవిష్యత్ కార యక్రమంలో భాగంగా పార్టీనాయకులు, కార్యకర్తలు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, ప్రతి ఇంటికి వెళ్లారని, ప్రభుత్వ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం ఇప్పటికి 77,534 కుటుంబాలను కలవటం జరిగిందన్నారు. ఏ గడపకు వెళ్లినా పార్టీ నాయకులను చిరునవ్వుతో ప్రజలు ఆహ్వానిస్తున్నారని మంత్రి తెలిపారు. జగనన్న అందిస్తున్న సుపరిపాలనే దీనికి కారణమని పేర్కొన్నారు. దేశంలో ఏ పార్టీకూడా సాహసించని విధంగా జగనన్న పీపుల్స్ సర్వే చేపట్టటం టిడిపిని షాక్‌కు గురిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యార్డు పరిధిలో అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష

**చిలకలూరిపేట,ఏప్రిల్29,ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శనివారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటి సాధారణ సమావేశంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్బంగా యార్డు పరిధిలో చేసిన, చేస్తున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైస్ చైర్మన్ మానుకొండ వీరారెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, డైరక్టర్లు పమిడి శైలజ, షేక్ గని, బందారు దాసు, దావల రత్నకుమారి, జి వెంకటరత్నం, జాష్టి పార్వతి, డి నాగేశ్వరరావు, ఎం రమాదేవి, జి బాపారావు, కె అరుణ, పి సత్యనారాయణ, ఎస్ పోలయ్య, టి గీతారాణి తదితరులు పాల్గొన్నారు.



# చందవరంలో 'గడప-గడపకు-మనప్రభుత్వం'

**నాదెండ్ల,ఏప్రిల్29,ప్రభాతవార్త:**
మండలంలోని చందవరం గ్రామంలో శనివారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. మంత్రి విడదల రజినికి గ్రామ నాయకులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మంత్రి ఇంటింటికి తిరుగుతూ గత నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం నుండి లబ్దిపొందిన వివరాల బుక్‌లెట్‌ను ఆయా ఇంటి యజమానులకు అందచేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# నిరుపేదల హృదయాల్లో ఎన్టీఆర్ పదిలం

**చిలకలూరిపేట,ఏప్రిల్29,ప్రభాతవార్త:** నిరుపేదల హృదయాలలో సుస్దిర స్దానం సంపాదించుకున్న ఘనత అన్న నందమూరి తారకరామారావుది అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్స వాలలో భాగంగా అమరావతిలో తాడికొండ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు పేదవారైన బడుగు,బలహీన వర్గాలలో మార్పులు రావాలని తెలుగుదేశం పార్టీని స్దాపించారన్నారు. తెలుగుదేశం పార్టీకి అన్న నందమూరి చేసిన సేవల ఎనలేనివని ప్రత్తిపాటి అన్నారు. ఎన్టీఆర్ చలవతోనే పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని, పార్టీలో అవకాశాలు వచ్చినా, రాకపోయినా పార్టీ జెండా చూసినా, పార్ట్ పేరు విన్నా, అన్నా అని పిలిచినా ఉప్పొంగిన ఉత్సా హంతో పనిచేసే కార్యకర్తలు ఒక్క తెలుగుదేశం పార్టీకే సొంతం అని తెలిపారు. నందమూరి అడుగుజాడలలో నడుస్తూ కష్టానికి మారుపేరుగా ఈ ప్రపంచంలో కీర్తించబడే ఒకే ఒక వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని, అదేవిధంగా తాతకు తగ్గ మనవడిగా మంచి లక్షణాలు పుణికి పుచ్చుకున్న వ్యక్తి నారాలోకేష్ అని అన్నారు. నిన్నటిదాకా నారా లోకేష్ గురించి అవహేళన చేసిన నోళ్ళన్నీ ఈరోజున మూతపడ్డాయని, నారా లోకేష్‌పై కామెంట్స్ చేయటానికి భయపడుతున్నారని అన్నారు. హైదరాబాద్‌ని రాజధానిగా అభివృద్ధి చేసి ప్రపంచ చిత్రపటంలో నిలబెట్టిన ఘనత నారా చంద్రబాబునాయుడిది అని, పార్ట్ కార్యకర్తలపై ఎన్ని అక్రమాలు చేసినా, అరాచకాలు చేసినా పార్టీ పునాదులను ఎవరూ కదిలించలేరని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. అమరావతి రాజధానికి 33వేల ఎకరాలు జరిగిందంటే అది నారా చంద్రబాబునాయుడు అదే విధంగా స్దానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ కృషి అని అన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీయేనని రైతుల కష్టాలు తొలగిపోయి వారు ఆనందంగా ఉండే రోజులు దగ్గరలోనే తెలుగువారి ఆత్మగౌరవం నందమూరి తారకరామారావు అని నందమూరికి భారతరత్న ఇవ్వాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటిని, తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి తెనాలి శ్రావణ్‌కుమార్‌ను కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.





# తెదేపా నేత షేక్ నాగూర్ జన్మదిన వేడుక

**చిలకలూరిపేట,ఏప్రిల్29,ప్రభాతవార్త:** టిడిపి యువనాయకుడు షేక్ నాగూర్ (బేరింగ్ నాగూర్) పుట్టినరోజు వేడుకలను ప్రత్తిపాటి నివాసంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకుల సమక్షంలో ప్రత్తిపాటి కేక్ కట్‌చేసి నాగూర్‌కు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తేళ్ల సుబ్బారావు, జవ్వాజి బుచ్చిబాబు, పొన్నం రామాంజనేయులు, అమరా మణి, షేక్ రఫీ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని షేక్ నాగూర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఎంపి శ్రీకృష్ణదేవరాయలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**చిలకలూరిపేట,ఏప్రిల్29,ప్రభాతవార్త :** నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పుట్టినరోజు సందర్బంగా నరసరావుపేటలోని యంపి కార్యాలయంలో యంపిని శనివారం వైసిపి నాయకులు కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచే శారు. శుభాకాంక్షలు తెలియచేసిన వారిలో వైసిపి నాయకులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, సోమేపల్లి శ్రీనివాసరావు, కొండ్రగుంట రామకృష్ణ, ధశరధ రామయ్య, సాతులూరి కోటి, పేర్ల శరత్‌చంద్ర, జమీర్, హనుమంతరావు, అహ్మద్, శరత్, దాసు, బషీర్, మహబుల్లా, మస్తాన్ తదితరులు ఉన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల స్థల పరిశీలన

**రొంపిచర్ల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** సంతగుడిపాడు గ్రామంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల స్థలాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వచ్చే విద్యా సంవత్స రం నుండి మండలంలో వెటర్నరీ పాలిటెక్నిక్ తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. నియోజకవర్గంలోని రొంపిచర్ల మండలంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వెటర్నరీ పాలిటెక్నిక్ కోర్సు చదివే వారికి ఉద్యోగాలు త్వరగా వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ డీన్ సుందరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.



# మెగా పీపుల్ సర్వేతో వైకాపా గెలుపు నిర్ధారణ

**నరసరావుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 1.10 కోట్ల కుటుంబాలు మెగా పీపుల్ సర్వే ద్వారా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపి 2024లో వైకాపా విజయాన్ని నిర్ధారించారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, కార్పోరేషన్ ఛైర్మన్ ఇ.ఎం.స్వామి, పార్టీ నాయకులు మాగులూరి రమణారెడ్డి, ఎన్.కె.ఆంజనే యులు, పడాల శివారెడ్డి, కందుల ఎజ్రా, పంగులూరి విజయ్‌కుమార్ తదితరులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో 87 వేల కుటుంబాలు ఉంటే 80 వేల కుటుంబాలను (91.40) శాతం కుటుంబాలను తమ పార్టీ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు మెగా పీపుల్ సర్వే ద్వారా కలవడం జరిగిందన్నారు. వారందరూ వాలంటీర్ వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను సిఎం జగన్ పాలన పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. తమ సెల్‌ఫోన్ ద్వారా మిస్డ్ కాల్ ఇచ్చి జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్లను తమ ఇంటి తలుపుపై అంటించడం జరిగిందన్నారు. ఇచ్చిన 120 హామీలలో 98 శాతం ప్రజలకు చేతలలో నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్రం మొత్తం జగన్ ప్రభంజనం కొనసాగుతుందని, వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు కొనసాగాలని, ఉన్న పథకాలు ఇదే విధంగా అందించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.



# తిరుమల కళాశాలలో అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాపార నమూనా కాన్వాస్ అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని డాక్టర్ జి.గురునాథం ప్రారంభించారు. బిజినెస్ మోడల్ కాన్వాస్ కొత్త వ్యాపార నమూనా అని తెలిపారు. గరిష్ట విలువను అందించేందుకు వ్యాపారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. వ్యాపారానికి సంబంధించి కొత్త మెళకువలు కూడా ఈ విధానంలో తెలుసుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# రూ.50 లక్షలతో దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేత

**నరసరావుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** విర్కో ల్యాబ్స్ అధినేత ఎన్.వెంకటరెడ్డి రూ.50 లక్షల వ్యయంతో దివ్యాంగులకు ట్రై సైకిల్స్‌ను అందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ హాజరయ్యారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏవి రామలింగారెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. కేసానుపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి సేవలు వెలకట్టలేనివని వారు పేర్కొన్నారు. ఇండియాలోనూ, ప్రత్యేకంగా నరసరావుపేటలోనూ వైద్యునిగా తన జీవితాన్ని ప్రారంభించారన్నారు. నేడు ఏడాదికి ప్రభుత్వానికి రూ.430 కోట్ల ఇన్‌కం ట్యాక్స్‌ను చెల్లించే ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. తన సొంత ప్రాంతాన్ని మర్చిపోకుండా ఉప్పలపాడు పాఠశాలకు రూ.30 లక్షలు, బుచ్చిపాపన్నపాలెం గ్రామానికి రూ.15 లక్షలు, రెడ్డి బాలుర వసతి గృహానికి రూ.50 లక్షలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పేరుతో కేసానుపల్లిలో రూ. కోటి వ్యయంతో ఆయన సేవలందించారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లైసెన్స్‌ను అప్పటికప్పుడు ఇప్పించి ట్రై సైకిల్స్‌ను అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇటువంటి పెద్ద సహాయాన్ని అందించిన డాక్టర్ వెంకటరెడ్డికి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వినాయకం, డాక్టర్ సరస్వతీ, జెడ్పీటీసీ చిట్టిబాబు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, దివ్యాంగుల అసోసియేషన్ నాయకులు కర్నాటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేట కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

**-కార్తీక్ సిటీ సెంటర్‌పై చర్చించిన ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు**

**చిలకలూరిపేట,ఏప్రిల్29,ప్రభాతవార్త:** మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో పలు సమస్యలపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు తీవ్రస్దాయిలో ధ్వజమెత్తారు. కౌన్సిల్ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సాయికార్తీక్ సిటీ సెంటర్ యాజమాన్యం నిర్మాణ సమయంలో అన్ని అనుమతులు తీసుకుందని, 2016వ సంవత్సరంలో పైప్‌లైన్‌కు సంబందించి మున్సిపల్ అధికారుల అనుమతులతోనే పైప్ లైన్ నిర్మాణం జరిగిందని ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు అన్నారు. కాంప్లెక్స్ యాజమాన్యం అన్ని పన్నులు సక్రమంగా కడుతుందని, వారి సమస్యలు పరిష్కరించే భాద్యత మున్సిపల్ అధికారులకు లేదా అని గంగా శ్రీనివాసరావు ప్రశ్నించారు. లక్షల క్యూబిక్ మీటర్లు కాలువలో శిల్టు తీసామని బిల్లులు డ్రా చేస్తున్నారని, మరి ఆ సిల్ట్ ఎక్కడనుంచి వచ్చిందని గంగా శ్రీనివాసరావు నిలదీసారు. మున్సిపల్ కమీషనర్, చైర్మన్ ప్రెస్‌మీట్ పెట్టి సాయి కార్తీక్ థియేటర్ వారు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారని అనటం సరికాదన్నారు. థియేటర్ ముందు పైప్‌లైన్ పగులకొట్టాల్సిన అవసరం ఏమున్నదని ప్రశ్నించారు. థియేటర్‌కి ప్రక్కనే ఉన్న ఆస్తులు ఎవరివి,ఆ స్దలాలు తదితర కా oప్లెక్స్‌ల ముందు మీరు ఎందుకు పగలగొట్టలేదని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. సాయికార్తీక్ సిటి సెంటర్, వాణిజ్య సముదాయం విలువ రూ50 కోట్లు ఉంటే ఆ ఆస్దిని రూ10 కోట్లుకే మంత్రి కుటుంబసభ్యులు దక్కించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారని దాని యజమాని ఎన్‌ఆర్‌ఐ సాయికార్తిక్ ఆరోపించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సంజీవనగర్ వాసులకు నీటి ముంపు ఉన్నదని సాయికార్తీక్ ముందు పైపులు పగలకొడితే సరిపోతుందా, అడ్డరోడ్డు వరకు పగలకొట్టి పూడికలు తీయాలికదా అని ప్రశ్నించారు. కేవలం దీనిముందు మాత్రమే పైపులు పగలకొడితే సమస్య తీరుతుందా అని అన్నారు.అధికారపక్ష కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బారిన పడి ప్రజలు అనేకమంది గాయాలపాలై అసుప త్రులలో చేరారని సమావేశంలో ప్రశ్నించారు. తన వార్డు పరిధిలో తనను కూడా కుక్కలు వెంటపడ్డాయని, ఆ కుక్కలకు నేను కౌన్సిలర్‌నని తెలియదు కదా అని అనడంతో సభలోని సభ్యులంతా నవ్వారు. అదేవిధంగా ప్రతిపక్ష కౌన్సిలర్లు కూడా ఇదే కుక్కల బెడదపై చైర్మన్‌ను, అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్బంగా చైర్మన్ రఫాని అధికారులతో మాట్లాడుతూ పట్టణంలో కుక్కలను పట్టుకునేందుకు తగు చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అధికారపక్ష కౌన్సిలర్ జాలాది సుబా ్బరావు మాట్లాడు తూ గత రెండు సంవత్సరాల కాలంలో పసు మర్రు గ్రామానికి ఏ పని అడిగినా చేయటంలేదని, మేము కౌన్సిల్‌లో ఉండాలా, వెళ్లిపోవాలా అని చైర్మన్‌ని ప్రశ్నించారు. అదేవిధంగా మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పోలిశెట్టి మస్తాన్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ స్మశానవాటిక వద్ద 4 ట్రక్కులు మట్టి వేయమంటే ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు. మీ ఇష్టం వచ్చిన చోట్ల పనిచేస్తున్నారుగా అని అసంతృప్తితో మాట్లాడారు. అదేవిధంగా పట్టణంలో అనదికార కుళాయిలను క్రమబద్ధీకరణ చేయటానికి రూ5వేలు అపరాధ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చునని కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావే శంలో మున్సి పల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, టిపిఓ కె సునీత, పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్, శ్రీనివాస రావు, మున్సి పల్ ఎఈలు పాల్గొన్నారు.









# అవార్డు గ్రహీత డాక్టర్ సాయికృష్ణకు సత్కారం

**నరసరావుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** అవార్డు గ్రహీత డాక్టర్ సింగరాజు సాయికృష్ణను బిసి, ఎస్.సి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అభినందించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కరోనా వారియర్స్ హెల్త్‌కేర్ -2023 అవార్డును ఆయన పొందడం ఎంతో సంతోషమని నాయకులు తెలియజేశారు. కరోనా కష్టకాలంలో ఆయన అందించిన సేవలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. కుల,మతాలకు అతీతంగా కరోనా సేవలను అందించడంతో పాటు పోలీస్, రెవిన్యూ, పారిశుద్ధ్య కార్మికులకు సైతం డాక్టర్ సింగరాజు సాయికృష్ణ సేవలు అందించారని గుర్తు చేశారు. అవార్డు గ్రహీత డాక్టర్ సాయికృష్ణ మాట్లాడుతూ హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అందరి సహకారంతో సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు బాదుగున్నల శ్రీను, ఆంజనేయులు, అశోక్‌కుమార్, గోదా రమేష్‌కుమార్, అమ్మ జిలానీ, సతీష్ పాల్గొన్నారు.



# చలివేంద్రం ఏర్పాటు

**నకరికల్లు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**
మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో సర్పంచ్ అరవ ఆదిలక్ష్మి - నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా నాయకులు మేడికొండ రామిరెడ్డి హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టి నాగయ్య, అరవ కొండయ్య జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి చల్లని నీరు అందించడం అభినందనీయమన్నారు. గ్రామస్తులకు, బాటసారులకు ఈ చలివేంద్రం ఏర్పాటు వలన ఎంతో మంచి జరుగుతుందన్నారు. వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు చల్లని నీరు అందించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులతో పాటు పాదాచారులు, వాహనదారులు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రామస్తులకు మంచినీటిని అందించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె.అప్పారావు, నాయకులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా ఏపిపిహెచ్‌సిడిఏ అడహక్ కమిటీ ఏర్పాటు

**నరసరావుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఏపిపిహెచ్‌సిడిఏ అసోసియేషన్ నూతనంగా ఏర్పాటు చేసినట్లు పిహెచ్‌సి డాక్టర్లు శనివారం తెలిపారు. అడహక్ కమిటీ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ శోభారాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. తాత్కాలిక అధ్యక్షులు డాక్టర్ డి.నాగపద్మజ ఈ సందర్భంగా మాట్లాడారు. పిహెచ్‌సి వైద్యులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేందుకు అసోసియేషన్ ముందుంటుందని తెలియజేశారు.



# ఏఎంరెడ్డి కళాశాలలో డిప్లమో విద్యార్థుల ఫేర్‌వెల్ డే

**నరసరావుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**
ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమో ఫేర్‌వెల్ డే సెలబ్రేషన్స్ శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్స్ జయకృష్ణ, భార్గవభూషణ్‌రావు, కె.కృష్ణారెడ్డి, సురేఖ తదితరులు పాల్గొన్నారు. సెక్రటరీ అట్లూరి శాంతి మాట్లాడుతూ ఫైనల్‌ఇయర్ విద్యను పూర్తి చేసుకొని వెళ్తున్న విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడి జూనియర్ విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని సూచించారు. సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా, ఆదర్శప్రాయులుగా ఉండాలని సెక్రటరీ అట్లూరి శాంతి సూచించారు.

# 'మేడే ఘనంగా నిర్వహించాలి'

**పెదకూరపాడు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ని పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి, క్రోసూరు, బెల్లంకొండ, అచ్చంపేటలలో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం పెదకూరపాడులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 8 గంటల పని దినాల కోసం చికాగో నగరంలో ఉవ్వెత్తున సాగిన ఉద్యమం ఫలితంగా ఉద్భవించినది మే దినోత్సవం ఎర్రజెండా అండగా శ్రమ దోపిడి పై సమర శంఖం పూరించిన కార్మికవర్గం ఎనిమిది గంటల పని దినాలు సాధించుకున్నదని తెలిపారు. హమాలీ కార్యదర్శి టి.ప్రసాద్, సుధాకర్, నాగేశ్వరరావు, రత్నబాబు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకే ప్రజల మద్దతు

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**అచ్చంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలితాలు అందిస్తున్న జగనన్న పాలనకు ప్రజల మద్దతు లభిస్తోందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట మండలం కస్తలలో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చర్చి ప్రహరీగోడ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో గడపగడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి, జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. సంక్షేమ లబ్ధితో కూడిన కరపత్రాలు అందజేశారు.

అచ్చంపేట మండలం కస్తల గ్రామంలో ప్రభుత్వం మూడేళ్ళలో సుమారు రూ.9 కోట్లతో సంక్షేమ పథకాలు అందించిందన్నారు.

**కస్తలలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం...**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట మండలం కస్తలలో ఆదివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటించనున్నారు.

# విజయ్ అంటోనీ 'బిచ్చగాడు-2' ట్రైలర్



2016లో వచ్చిన బిచ్చగాడు సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు విజయ్ అంతోనీ.. ఈ మూవీతో తెలుగులో తిరుగు లేని మార్కెట్ క్రియేట్ అయ్యింది.. ఈచిత్రానికి సీక్వెల్ ప్రకటించినపుడు తమిళ్‌తోపాటు తెలుగులోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ మధ్య విడుదలైన పాటలు ఈ హైప్‌ను మరింత పెంచాయి.. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తాజాగా విడుదల చేసిన ట్రైలర్ కన్పిస్తోంది. కంప్లీట్ కమర్షియల్ అండ్ ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా కన్పిస్తూనే ఉంది.. ముఖ్యంగా విజయ్ అంటోనీ యాక్షన్ ఎపిసోడ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి.ఇక ట్రైలర్‌ను గమనిస్తే భారతదేశంలోని 7వ అత్యంత సంపన్నుడైన విజయ్ గురుమూర్తిగా విజయ్ అంటోనీ కన్పిస్తున్నారు.. అందుకు సంబంధఇంచిన ఎస్టాబ్లిష్‌మెంట్‌షాట్స్ అన్నీఅదిరి పోయాయి.. ఓ రేంజ్‌లోపరిచయమైన విజయ్ తర్వాత విమాన ప్రమాదానికి గురవుతాడు.. అందు కు కాకరణం యాంటీ బికిలీ అంటూ మళ్లీ విజయ్ ఆంటోనీనే పరిచయంచేయటం సినిమాపై అంచనాలను పెంచుతోంది.. విజయ్ గురుమూర్తి మరణానికి సంబంధించిన సన్నివేశాలు. యాంటి బికిలీ ఎంట్రీ కోర్టు డ్రామా ఇవన్నీ భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి.. విజయ్ అంటోనీ సరసన కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మే19న విడుదల చేయబోతున్నట్టు ట్రైలర్‌లోనే అనౌన్స్‌చేశారు. అంటే ఈ సమ్మర్‌లో బిచ్చగాడు 2తో ఆడియెన్స్ మరో ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చూడబోతున్నారని చెప్పొచ్చు.

# ఆశిష్ 'సెల్ఫిష్' ఫస్ట్‌సింగిల్



తొలి చిత్రం రౌడీ బాయ్స్‌తో ఆకట్టుకున్న యంగ్ హీరో ఆశిష్ రెడ్డి, నూతన దర్శకుడు కాశీవిశాల్ దర్శకత్వంలోసుకుమార్ రైటింగ్స్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వర క్రియే షన్స్ నిర్మిస్తున్నచిత్రం సెల్ఫిష్..తో వస్తున్నారు.. ఆశిష్ మాస్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు.. ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో తన నిర్లక్ష్య వైఖరిని చూపించటం గమనించ వచ్చు.. మిక్కీ జె.మేయర్ స్వరపరిచిన దిల్ ఖుష్ పాటను మే 1న ఆశిష్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేస్తున్నా రు.. పోస్టర్‌లో ప్యాషన్ స్పోర్టింగ్ షేడ్స్‌లోకన్పిస్తున్నారు. ఇందులో ఆశిష్ సెల్ఫిష్ ఓల్డ్ సిటీ వ్యక్తిగా కన్పించనున్నారు. ఆయన జీవితం లోని తీపిని మాత్రమే కోరుకుం టాడు.. ఈచిత్రంలో ఇవానా హీరోయిన్‌గా నటిస్తోంది.. హర్షిత్‌రెడ్డి, అశోక్ బండ్రెడ్డి, సహనిర్మాతలుగా వ్యవహరి స్తున్నారు.. మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది..

# జాన్వీ అందాలతో కవ్వింత





అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జన్వీకపూర్ టాలెంట్ తెలియంది కాదు. చేసింది కొన్ని సినిమాలే అయిన స్టార్‌స్టేటస్ అనతికాలంలోనే సొంతం చేసుకుంది.. జాన్వీ కొత్త ఫొటో ఒకటి ఇపుడు ఇన్‌స్టాని షేక్ చేస్తోంది.... అందులో జాన్వీ అచ్చంగా క్లబ్ డ్యాన్సర్ ఆహార్యంలో కన్పిస్తోంది.. ఓసారి ఆ ఫొటోను పరిశీలిస్తే. ఇట్టే తెలుస్తోంది.. అమె అందాలు అన్నీ కొత్త జాన్వీని పరిచయం చేస్తున్నట్టుగా ఉన్నాయనే కామెంట్లు విన్పిస్తున్నాయి.. దీంతో కుర్రాళ్ల కంటికి నిద్ర పట్టటం లేదంటూ కామెంట్లు వస్తున్నాయి.. ప్రస్తుతం ఈ ఫొటోలు అంతర్జాలంలో కాకపుట్టిస్తున్నాయి.. అమ్మడు ఏ సినిమాలోనైనా క్లబ్ డ్యాన్సర్ పాత్ర పోషిసు ందా... లేక ఫ్యాషన్ ఎంపికలో భాగంగా ఇలాంటి దుస్తుల్లో దూరిపోయిందా? అంటూ కామెంట్లు పెడుతున్నారు.. కెరీర్ విషయానికనొస్తే.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ 30వ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే..



న్యూ ఫొటోషూట్: జాక్వెలిన్ ఫెర్నాండెజ్



# 'ఆదిపురుష్' నుంచి సీతగా కృతిసనన్

భారత ఇతిహాసాల్లోనే అత్యంత గౌరవించదగిన మహిళా సాధ్వి సీత.. ప్రస్తుతం ఆదిపురుష్‌తో ప్రభాస్ కృతిసనన్ జంటగా రామాయణ గాధను తెరకెకి ్కంచారు ఔం రౌత్,,సీతా నవమి సందర్భంగా అంకితభావం, నిస్వార్ధత, శౌర్యం స్వచ్ఛతకు ప్రతిరూపం జానకి కృతిసనన్ నటించిన జానకి మంత్ర ముగ్ధమైన రూపంతో ఉన్న మోషన్ పోస్టర్‌తోపాటు రామ్ సియా రామ్ ఆడియో టీజర్‌ను విడుదలచేశారు.. జానకి పాత్రలో కృతిసనన్ స్వచ్ఛత, దైవత్వం మరియు ధైర్యాన్ని రాఘవ్ భార్యగా సూచిస్తుంది.. రాం సియా రామ్ ట్యూన్ జానకికి రాఘవ పట్ల ఉన్న అచంచలమైన భక్తిని తెలియజేసేలా ఉంది.. ఈపాట ప్రేక్షకులను ఆధ్యాత్మికత, భక్తి ప్రపంచానికి తీసుకెళ్తుంది.. ఈ గీతాన్ని సచేత్ పరంపర స్వరపరిచారు.. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్‌ను టిసిరీస్ భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్‌కు చెందిన రాజేష్ నాయర్‌తో పాటు యువి క్రియేషన్స్ ప్రమోద్, వంశీ నిర్మించారు. ఈఏడాది జూన 16న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

**'నాంది' మూవీతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ కనకమేడల మరో యూనిక్,ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. 00టమే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ఉగ్రం విశేషాలను దర్శకుడు విజయ్ కనకమేడల మీడియాకు వివరించారు.**

**ఉగ్రం ఎలా మొదలైంది?**

నాంది మొదటి షెడ్యూల్ అయిన తర్వాత లాక్‌డౌన్ వచ్చింది. 6 నెలలుఖాళీగా కూర్చున్న సమయంలో ఉగ్రం కథ చేసుకున్నాను.. ఈ కథ నరేష్‌గారికి అయితే బాగుంటుందని అన్పించింది.. ఆయన ఎమోషన్స్ చేశారు. కానీ పూర్తి రౌద్ర రసంతోచేయలేదు.. ఇది ఆయనకు కొత్తగా ఉంటుందని అన్పించింది.. ఆయనకి కథ చెబితే నచ్చింది.. తర్వాత కథపై ఆరు నెలలు పరిశోధన చేశాం.. నరేష్‌గారి ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం తర్వాత ఉగ్రం మొదలు పెట్టటం జరిగింది

## 'ఉగ్రం' హైఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్



**మిస్సింగ్ సబ్జెక్టుపై కథ చేయటానికి కారణం?**

నాంది సమయంలోనే దీనిపై ఆలోచన ఉంది.. నిత్యం మిస్సింగ్ వార్తలు కన్పిస్తూనే ఉన్నాయి.. తెలంగాణ హైకోర్టు కూడ మిస్ అవుతునన వారు ఏమవుతున్నారో నివేఇక ఇవ్వమని పోలీసు శాఖను కోరినట్టు ఒక ఆర్టికల్ చదివాను. ఈ అంశంపై తప్పిపోతున్న వారి కుటుంబ సభ్యుల్లోబాధ ఎలా ఉంటుందనే దానిపై కథచేస్తే బాగుంటుందని అన్పించింది.

**నాంది సినిమానే నరేష్ ఇమేజ్‌కు పూర్తి భిన్నంగా ఉంటుంది.. ఇపుడు ఉగ్రంలో కూడ పూర్తిమాస్‌ఎలిమెంట్స్‌తో చేయాలనే నమ్మకం ఎలా వచ్చింది?**

ఇందులో నాది కంటే ఎక్కువ ఎమోషన్స్, మాస్, ఇంటెన్స్ ఉంటుంది.. ఒక పోలీసు అధికారి పాత్ర తీసుకున్నాం కాబట్టియాక్షన్‌లోకి వెళ్లాల్సి వచ్చింది. ఉగ్రం మాంచి యాక్షన్ థ్రిల్లర్.. కథలో చాలా కొత్త ఎలిమెంట్స్ ఉంటాయి...

**మిర్నా మీనన్‌ని హీరోయిన్‌గా ఎంపిక చేయటానికి కారణం?**

ఇందులో హీరోయిన్ కాలేజీ అమ్మాయిగా, భార్యగా, తల్లిగా మూడు భిన్నమైన కోణాల్లో కన్పించాలి.. మిర్నా చేసిన గతసినిమాలు చూశాను. ఆడిషన్‌కి పిలిచి సినిమాలోని చాలా కీలకమైన సన్నివేశాన్ని ఇచ్చి నటించమన్నాం.తను చాలా చక్కగా చేసింది.. ఆ పాత్రకు సరైన ఎంపిక అని భావించి ఆమెను సెలక్ట్ చేశాం..

**ఈచిత్రం కోసం నరేష్ ఎలాంటి ప్రిపరేషన్ తీసుకున్నారు?**

కథ చెప్పినపుడే అందులో సీరియస్ నెస్ ఆయనికి అర్ధమైపోయింది.. ఆయన గెటప్, బాడీ లాంగ్వేజ్ ఎలా ఉండాలో క్లారిటీ వచ్చింది.. దీనికి సిక్స్ ప్యాక్ బాడీ పెంచాల్సి అవసరం లేదు.. అయితే స్టిఫ్‌గా ఉండటానికి కొన్ని వర ్కవుట్లు చేయటం, కాన్ఫిడెంట్‌గా మాట్లాడటం.. ఇవన్నీ షూటింఘ్‌కి ముందే చర్చించుకున్నాం.. ఇక యానక్షన్ సీన్స్ విషయానికొస్తే ముందే రిహార్సల్స్ చేశాం... యాక్షన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాం.

**ఉగ్రంలో సోషల్ ఎలిమెంట్స్ ప్రస్తావన ఉంటుందా?**

సినిమాలో కొంత సోషల్ ఎలిమెంట్స్ గురించి చెప్పటం నాకు ఇష్టం... అయితే ఇది కూడ కమర్షియల్‌గానే ఉంటుంది

**పోలీసు కథలపై మీకు ప్రత్యేకమైన శ్రద్ధ ఉందా?**

నాంది పోలీసు కథ కాదండి.. అందులో ఒక పాత్రగానే ఉంటుంది. సామాజిక అంశాలు తీసుకోవటం వలన పోలీసులు, లాయర్లు, రాజకీయ నేతలు భాగమవ్వటం వలన ఆ పాత్రలు వస్తుంటాయి.. కానీ ప్రత్యేకంగా ఏమీ కాదు.

**షైన్‌స్క్రీన్స్ ప్రొడక్షన్‌లో పనిచేయటం ఎలా అన్పించింది?**

నిర్మాతల గురించి ఎంత చెప్పినా తక్కువే.. బడ్జెట్ విషయంలో ఎక్కడారాజీపడకుండా క్వాలిటీ కోసం చాలా సపోర్ట్ చేశారు.. బాగా ఖర్చుపెట్టారు. బాగా ప్రమోట్ చేస్తున్నారు.

**కొత్త కథలపై పనిచేస్తున్నారా?**

నాగచైతన్యగారి కోసం ఓ కథ అనుకుంటున్నాం.. చాలా మంచి సోషల్ డ్రామా.. ఇంకొన్ని కథలు ఉన్నాయి.

# నాని మూవీ సెట్‌లో బ్యూటీ జాయిన్



నాచురల్ స్టార్ నాని ల్యాండ్ మార్క్ 30వ చిత్రం షూటింగ్ నూతన దర్శకుడు శౌర్యున్ దర్శకత్వంలో శరవేగంగా సాగుతోంది. ప్రస్తుతం గోవాలో ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి.. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ ఈచిత్రంలో కథానాయిక... తాజాగా శ్రుతిహాసన్ ఈ చిత్రంలో ఓ కీలకపాత్రలో నటిస్తు న్నారని మేకర్స్ ప్రకటించారు.. ఈ ఏడాది ఆరంభంలో బ్లాక్ బస్టర్ వీర సింహారెడ్డితో అలరించిన శ్రుతిహాసన్ ఇవాళ గోవాలో షూటింగ్‌లో జాయిన్ అయ్యింది. ఈ లెంగ్తీషెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా కోటి పరుచూరి సిఇఒగా వ్యవహ రిస్తున్నారు..

**ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్‌ప్రధానపాత్రల్లో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీమంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచాలను పెంచింది.. మే 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో కథానాయిక మాళవిక నాయర్ మీడియాతో మాట్లాడింది..**



**అన్నీ మంచి శకునములే..లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇప్పటి వరకు నేనుచేసిన పాత్రలు కొంచెం సున్నితత్వంలోనే ఉంటాయి. కానీ అన్నీ మంచి శకునములే లో మాత్రం కొంచెం భిన్నంగా ఉంటుంది. నా పాత్ర చాలా ఆర్గనైజ్‌గా ఉంటుంది. ధైర్యం, కోసం స్పష్టంగా ప్రదర్శించే పాత్ర.. అన్నీ తన చేతిలో ఉండాలనుకునే పాత్రలో కన్పిస్తా.

**ఇందులోమీ పాత్ర నిజజీవితంలో ఎవరికైనా సిమిలర్‌గా ఉంటుందా?**

ఎవడే సుబ్రహ్మణ్యంలో నా ఆనంది పాత్ర ప్రియాంకా గారికి దగ్గరగా ఉంటుంది.. తను హిప్పీ ఫ్రీ ఫ్లోయింగ్ , స్వప్నగారు మాత్రం చాలా ఆర్గనైజడ్ లీడర్.. ఇందులో పాత్ర స్వప్నగారికి దగ్గరగా ఉంటుంది.

**ఈచిత్రం షూటింగ్ అనుభవాలు చెప్పండి?**

కూనూర్ హిల్ స్టేషన్‌లో చాలా భాగం షూట్ చేశాం... దాదాపు నెల రోజులు అక్కడే ఉన్నాం.. రాజేంద్రప్రసాద్‌గారు, గౌతమిగారు., నరేష్‌గాఉ, వాసుకి ఇలా చాలా మంది అనుభవజ్ఞులైన నటులతో కలిసి నటించటం వారితో సమయం గడపటంచాలా మంచిఅనుభూతి... సినిమా గురించే కాకుండా చాలా అంశాలు గురించి మాట్లాడుకునేవాళ్లం..

**ఫారిన్‌లొకేషన్స్‌లో షూట్ చేశారు. మీ లుక్‌కూడ హాలీవుడ్ హీరోయిన్‌లా ఉంది.. లుక్ విషయంలో ఎలాంటి కేర్ తీసుకుంటారు?**

థాంక్స్.. మా పేరెంట్స్ చాలా గర్వపడతారు.. (నవ్వుతూ).. లుక్ పరంగా నేను పెద్దగా ఏమీచేయను.. డైట్ చూసుకుంటాను.. ఈ లుక్‌కి కారణం జెనిటిక్స్ అని నమ్ముతాను.. నిజాయితీగా ఉండటానికి ప్రయత్నిస్తాను.

**నటిగా మీ గోల్స్ ఏంటి?**

ఒక యాక్షన్ సినిమాచేయాలనిఉంది. అది నాకు చాలా ఇష్టం.

**కొత్త ప్రాజెక్టులు గురించి?**

డెవిల్ సినిమాలో ఆసక్తికరమైన పాత్ర చేస్తున్నాను.

# స్టీల్ ప్లాంట్ పోరాటం..'ఉక్కు సత్యాగ్రహం'

గతంలో సర్దార్ చిన్నపరెడ్డి, అయ్యప్ప దీక్ష, ప్రత్యూష, ప్రశ్నిస్తా వంటి హిట్ చిత్రాలతోపాటు 52 చిత్రాలునిర్మించిన సత్యారెడ్డి హీరోగా నటిస్తూ స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్న చిత్రం ఉక్కు సత్యాగ్రహం.. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతోంది.. ఈచిత్రాన్ని జనం ఎంటర్‌టైన్ మెంట్ సంస్థ నిర్మిస్తోంది... ఇటీవల చివరి షెడ్యూల్ పూర్తయింది.. విశాఖలో ఆర్‌కే బీచ్, అరిలోవా





, ఆంధ్రా యూనివర్సిటీ, రామానాయుడు స్టూడియోస్‌ల్లో తాజా షెడ్యూల్‌ను పూర్తిచేశారు.. ప్రజా గాయకుడు గద్దర్ కీలకపాత్ర పోషించారు. ఈచిత్రంతో పల్సర్ బైక్ ఝాన్సీ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. ప్రసన్నకుమార్, వైజాగ్ ఎంపి ఎంవివి సత్యనారాయణ, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు నటిస్తున్నారు.. ఈసినిమా గురించిహీరో, దర్శక, నిర్మాత సత్యారెడ్డి మాట్లాడారు.. స్టీల్ ప్లాంట్ సాధన కోసం జరిగిన పోరాటం, పరిరక్షణ కోసంజరుగుతున్న పోరాటాల నేపథ్యంతో ఈచిత్రం ఉంటుందన్నారు.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాట కమిటీ జెఎసి చైర్మన్ అయోధ్యరామ్, మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ, కెఎస్ఎన్‌రావుతోపాటు యూనియన్ లీడర్లు , ఉద్యోగులు, భూనిర్వాసితులు స్వచ్ఛందంగా ఈచిత్రంలో నటించారు. రియాలిటీకి దగ్గరగా ఉంటుందన్నారు. అతి త్వరలో ఆర్కే బీచ్‌లో ప్రీరిలీజ్ వేడుక జరుగుతుందన్నారు.

**వానిటీ** గత వారం పుస్తకాలపై సమీక్ష

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

30-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 89, పేజీలు : 12 వెల : 8.00



'ఆంధ్ర నాట్యాన్ని విశ్వవిఖ్యాతం చేస్తాం' 2లో

టూరిజం హబ్‌గా సూర్యలంక సముద్ర తీరం 10లో


## జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల హవా

### ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించిన తెలంగాణ విద్యార్థి

**100 పర్సంటైల్ సాధించిన 16 మంది**

**11 మంది తెలంగాణ, 5గురు ఎపి విద్యార్థులు**

**మొత్తం 43 మంది 100 పర్సంటైల్ సాధించారు**

**నేటి నుంచి అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తుల స్వీకరణ**



మొదటి ర్యాంకు సాధించిన సింగరాజు వెంకట్ కౌండిన్య

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ)-2023 మెయిన్స్ ఫలితాలను పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) శనివారం ప్రకటించింది. 100 పర్సంటైల్‌తో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను తెలంగాణకు చెందిన సింగరాజు వెంకట్ కౌడిన్య సాధించాడు. కౌడిన్యతోపాటు మరో 10 మంది తెలంగాణ విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. దేశ వ్యాప్తంగా 43 మంది విద్యార్థులు రెండు సెషన్‌లలో కలిపి 100 పర్సంటైల్(ఎన్‌టీఏ స్కోర్)ను సాధించారు. 100 పర్సంటైల్‌లో తెలుగు విద్యార్థులు హవా కొనసాగింది. తెలంగాణ, ఏపీ విద్యార్థులు 16 మంది 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో 11 మంది తెలంగాణ విద్యార్థులుండగా.. 5 మంది ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఉన్నారు. జేఈఈ మెయిన్‌లో నుంచి 2.50 లక్షల మంది విద్యార్థులకు అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించగా.. వారు నేటి(ఆదివారం) నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జెఇఇ మెయిన్-2023కి సంబంధించి ఇంజనీరింగ్‌లో ప్రవేశాల కోసం నిర్వహించే పేపర్-1 ను రెండు సెషన్‌లలో ≫2

# ఇక పట్టణాలకు కొత్త శోభ

## రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి

### మెరుగైన డ్రైనేజి వ్యవస్థ, మంచినీటి సౌకర్యం

### రాజమండ్రిలో వ్యర్థాల శుద్ధి ప్లాంటు: సిం జగన్



**విజయవాడ, ఏప్రిల్29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పట్టణాలు, నగరాలను ఆధునీకరించే దిశలో ప్రభుత్వం ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టింది. పట్టణాల్లో మౌలికవసతుల మెరుగుదల, రోడ్ల విస్తరణ, మరమ్మత్తులు,మంచినీటి వ్యవస్థ డ్రైనేటీ వ్యవస్థ, స్వచ్ఛతవంటి ఇతర సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని రానున్నది.నగర పంచాయతీ,మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోనిరంతరం పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.ఆ దిశలో సిఎం జగన్ అధికారులకు ప్రత్యేకాదేశాలను అంది స్తున్నారు. ఆయా నగరపంచాయతీలు, పురపాలక ,నగర పాలక సంస్థల్లో అత్యంతవసర సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజాప్రయోజనంశాల్లో అడుగులు వెనక్కిపడకూడదని సిఎం జగన్ ఆదేశించారు. ఆయా సంస్థల ద్వారా లభించిన ఆదాయాన్ని అక్కడే వినియోగించే దిశలో చర్యలకు ఉపక్రమించాలని అధికారులకు ఆదేశించారు. పట్టణాభివృద్ధి,పురపాలక శాఖలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు మౌలికాదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంలో ఆయన దీర్ఘకాలంలో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇందుకోసం సిఎం ఎంఎస్ (ఎపి కన్‌సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌ను అమలులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు.

ఈ యాప్‌తో రియల్‌టైం మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు.మరో నెల రోజుల్లో ఈ యాప్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.రాష్ట్రంలో వేస్ట్ నుంచి విద్యుత్తును తయారు చేసే ప్లాంట్లు ఏర్పాటు చురుగ్గా సాగాలన్నారు. రాజమండ్రిలో వేస్టటు ఎనర్జీప్లాంటు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ పరిధిలో 28 స్థానిక సంస్థలను కవర్ చేస్తామన్నారు. ఈ ప్లాంట్ ద్వారా 7.5 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు.శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోన్న యాప్ ద్వారా రోడ్లపై గుంతలు, మరమ్మత్తులు,పచ్చదనం, సుందరీకరణ, వీధిలైట్లు నిర్వహణ, పుట్‌పాత్‌లు, మురుగు కాల్వలో పూడిక తొలగింపు,భూగర్భ మురుగునీటి వ్యవస్థల నిర్వహణ,పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు, వాటి నిర్వహణ, ≫2



## భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితు డుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బె యిల్ పిటిషన్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు డిస్మిస్ చేసింది. దీంతో పాటు ఆయన రిమాండును మరోసారి పొడిగించింది. భాస్కర్ రెడ్డిని హైదరాబాద్ సిబిఐ అధికారులు అ రెస్టు చేసి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వుంచడం తెలిసిందే. ఆయన రిమాండు గడువు ముగియడంతో సిబిఐ అధికారులు శనివారం నాడు కోర్టులో హాజరు పరిచా రు. ఇదే సమయంలో భాస్కర్ రెడ్డి తరపున ఆయన న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలుచేశారు. భాస్కర్‌రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతున్నందున ఆయనకు ≫2

# అన్ని వసతులతో ఇళ్లు

## గృహనిర్మాణంలో శ్రీకాకుళం జిల్లాకు 3వ స్థానం

### రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు



ఎపి టిడ్కో గృహ సముదాయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి ధర్మాన

**శ్రీకాకుళం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** గృహాలు నిర్మాణంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా 3వ స్థానంలో ఉందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్ మంత్రి ధర్మాన ప్రసాదరావు వెల్లడించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం వైఎస్సార్ జగనన్ననగర్ పిఎంఎవై (అర్బన్) పాత్రునివలసలో లబ్ధిదారులకు అందించు ఎపి టిడ్కో గృహ సముదాయం ప్రారంభోత్సవంలో ఆయనతో పాటు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ చిత్తూరు శ్రీధర్, జిల్లాకలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడు కుటుంబంతో సంతోషంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. పాత్రునివలసలో నిర్మించిన టిడ్కో గృహాలు పూర్తిస్థాయిలో కాలువలు, విద్యుత్, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలతో నివాస యోగ్యత కలిగిన గృహాలను లబ్ధిదారులకు గృహాలు అందించినట్లు వివరించారు. పెద్దపాడు, పాత్రునివలస, చాపరాం, కిల్లిపాలెం, తదితర గ్రామాలకు పెద్దప్రాజెక్టు ఏర్పాటు చేసి 24 గంటలు విద్యుత్ ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాత్రునివలస, పొన్నాడ, తదితర గ్రామాల్లో మరో 12వేల గృహాలు నిర్మిస్తామన్నారు. గృహనిర్మాణాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా 3వ స్థానంలో ఉందన్నారు. లబ్ధిదారులకు నిష్పక్షపాతంగా లాటరీపద్ధతిలో గృహాలు కేటాయించినట్లు స్పష్టం చేశారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పోరేషన్‌లో పాత్రునివలసలో 1280 ప్లాట్లు ప్రాజెక్టు విలువ రూ.105.62 కోట్లుతో నిర్మించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు అమలుజరుగుతుందని, రహదారులు బాగున్నాయని, వంశధార, నాగావళి నదులనుంచి సాగునీరు అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అందించడంలో రాజకీయాలకు అతీతంగా జరుగుతుందన్నారు.

రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ప్రతీ పేదవారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పాత్రునివలసలో 1280ప్లాట్లును రూ.105.62 కోట్ల రూపాయలతో నిర్మించినట్లు వెల్లడించారు. పాత్రునివలసలో 40 బ్లాకులతో మొత్తం 1280 ప్లాట్లుకు (300 చ.అ. 480, 365 చ.అ. 192 మరియు 430 చ.అ.608) వాటి విలువ రూ.78.43 కోట్లని పేర్కొన్నారు. గృహాలు లబ్ధిదారుల పేరుతో ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు. గృహాలు పూర్తిస్థాయిలో నిర్మించి, మురుగునీరు శుభ్రం చేసే యంత్రం, 5లక్షలు లీటర్లు కెపాసిటీ గల నీళ్ల ట్యాంకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అద్దె ≫2



## సమ్మె విరమించిన కాంట్రాక్టు కార్మికులు

### సౌకర్యాలు వర్తింప చేస్తామని టిటిడి బోర్డు సభ్యుని హామీ

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** అంకితభావంతో పాతికేళ్లపాటు విధులు...చాలీచాలని వేతనాలు, విశ్రాంతి లేని సేవలు వెరసి కుటుంబ పోషణ కష్టంగా మారిన నేపథ్యంలో కాంట్రాక్టు సంస్థ యాజమాన్యం తీరుకు సుమారు 3వేల మంది కార్మికులు నిరవధిక సమ్మెతో ఎట్టకేలకు టిటిడి బోర్డు సభ్యుడు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హామీతో కార్మికులకు కొత్త వెలుగు నిచ్చినట్లయింది. కొత్తకాంట్రాక్టర్ల వద్ద పాతవారిని తీసుకుంటూ ఎప్పటిలాగే విధులు కేటాయిస్తామని, వారంలో ఒకరోజు సెలవు, ఇఎస్ఐ, పిఎఫ్, లడ్డూ కార్డు, దర్శనం సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆరురోజుల సమ్మెను విరమించారు. ఆదివారం నుంచి విధుల్లో చేరుతున్నట్లు కార్మికులు ముక్తకంఠంతో వెల్లడించారు. ఇది వరకు ఉన్న సులభ్ కాంట్రాక్టు సంస్థను తొలగించినట్లు తెలిపారు. కార్మికులతో చర్చలు అనంతరం నూతనంగా కల్పిస్తున్న సదూపాయాలు, విధులు తదితర వాటిపై శనివారం రాత్రి తిరుపతి పద్మావతి విశ్రాంతి భవనంలో చంద్రగిరి ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వివరాలను మీడియాకు వెల్లడించారు.

తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి (తాను)కలసి తీసుకున్న మంచి నిర్ణయాలు, కార్మికుల నేతలతో కలిసి చర్చించిన చర్చలు ఫలించడం, నిర్ణయాలకు సానుకూలంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అంగీకారం వంటివి సత్ఫలి ≫2

## పలువురు ఐఎఎస్‌ల ఆకస్మిక బదిలీ

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌అధికారులు ప్రభుత్వం బదిలీ చేసింది. శనివారం రాత్రి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. జి,అనంత రామును బిసి సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేసింది. ఆర్థికంగా వెనుబడిన సంక్షేమ విభాగానికి అదనపు బాధ్యతలు కుడా అప్పగించింది. సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా జి.జయలక్ష్మి బదిలీ అయ్యారు. రజత్ భార్గవ నుంచి స్టాంపులు, రిజిస్ట్రేషను శాఖను తప్పించింది. అయితే ఆయనను ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగించాలని నిర్ణయించింది. యువజన క్రీడలు,సాంస్కృతిక శాఖ అదనపు బాధ్యతలు రజత్ భార్గవ్ వద్దే ఉంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు స్టాంపులు, రిజిస్ట్రేషన్లు శాఖ బాధ్యతలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణలో ఉంటాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.సిసిఎల్‌ఏ కార్యదర్శి ఎండీ ఇంతియాజ్‌కు మైనార్టీ శాఖ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. జి,లక్ష్మిషాకు గ్రామ,వార్డు సచివాలయ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది.

**ప్రధాని మోడీకి జనసేనాని అభినందన**



శనివారం హైదరాబాద్‌లో చంద్రబాబుతో భేటీ అయిన పవన్ కల్యాణ్

## చంద్రబాబుతో పవన్ భేటీ

### తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్29:** తెలుగుదేశం అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. దాదాపు గంటసేపు ఇద్దరి మధ్య చర్చలు సాగాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తాజా పరిస్థితులు,ప్రజా సమస్యలపై ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో శనివారం సాయంత్రం ఇరువురు నేతలు సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది.

ఇటీవల కాలంలో ఇరువురు నేతలు భేటీ కావడం ఇది మూడోసారి. దీంతో వీరిద్దరి భేటీపై రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. చంద్రబాబు పవన్ భేటీతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి.

విశాఖలో మొదటిసారి జీవో నెంబర్1 అంశంపై వీరు సమావేశం కాగా, మరోసారి కుప్పంలో చంద్రబాబును ఆంక్షలు పెట్టి అడ్డుకోవటంతో పవన్ కలిశారు. ఇప్పటితో వీరు సమావేశం కావడం ఇది మూడోసారి. ప్రస్తుతం వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై కలిసి పోరాడే అంశాలపై కీలక చర్చ జరిగినట్లు సమాచారం. వైఎస్సార్సీ అరాచకాలను తిప్పికొట్టే అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.

# క్లైమాక్స్‌కు వివేకా హత్య కేసు

## అవినాష్ అరెస్ట్‌కు రంగం సిద్ధం?

### హైదరాబాదు నుంచి పులివెందులకు చేరుకున్న అవినాష్

### కడపలో రెండు సిబిఐ ప్రత్యేక బృందాలు

**కడప క్రైం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న హత్య కేసులో సీబీఐ తమ విచారణ క్లైమాక్స్ దశకు చేరినట్లు చెప్పవచ్చు. ఈ కేసులో ఇప్పటికే 7 మందిని అరెస్టు చేసిన సీబీఐ బృందం తాజాగా ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సోదరుడు అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కడపలో 2 ప్రత్యేక బృందాలు తమ టీంతో సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసిన సిబిఐ ఇటీవల ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్.భాస్కర్‌రెడ్డిని కూడా అరెస్టు చేశారు. ఆయనకు 14 రోజులు కోర్టు రిమాండ్ విధించగా జ్యుడీషియల్ కస్టడీ విదించడంతో మే 10వ తేదీ వరకు ఆయన రిమాండ్‌ను పొడిగిస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రధాన కుట్రదారుడిగా ఉన్నాడంటూ అవినాష్ తండ్రిని అరెస్టు చేసిన సీబీఐ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో వైఎస్.అవినాష్‌రెడ్డిని కూడా నిందితుడే అని అందులో ప్రస్తావించింది. ఎంపీ అవినాష్‌రెడ్డి ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని రాజకీయ కుట్ర కోణంతోనే తన్ను ఈ కేసులో ఇరికిస్తున్నారంటూ తెలంగాణ హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులో కూడా తన వాదనలు వినిపించారు. అయితే సుప్రీంకోర్టు సీజేఐ ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత విచారణ దశలో ఈ కేసు ఉన్న సమయంలో తాము జోక్యం చేసుకోలేమని ఆయన అరెస్టుఆపకుండా మధ్యంతర ఉత్తర్వులు కూడా ఇవ్వలేమని తేల్చిచెప్పింది. విచారణ దశలో సీబీఐకి ఉత్తర్వులు ఇస్తే సీబీఐ విచారణ ఎందుకని అవినాష్‌రెడ్డి తరుపు లాయర్లను ప్రశ్నించింది. అయితే తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఇంటీరియర్ బెయిల్‌ను కూడా సక్రమమైంది కాదని ఆ బెయిల్ ఉత్తర్వులను సుప్రీంకోర్టు అట్రాసిటీ సిటీగా భావించి టీ హైకోర్టుకు మొట్టికాయలు వేసింది.

ఈ తరుణంలో శుక్రవారం అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్ విచారించిన టి హైకోర్టు ఇప్పటికిప్పుడు బెయిల్ మంజూరు విషయంలో ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదని విచారణను జూన్ 5వతేదీకి వాయిదా వేసింది. అవినాష్‌రెడ్డి తరుపు న్యాయవాదులు సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ దాఖలు చేయాలా లేక ప్రత్యామ్నాయ మార్గాలపై అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాదులో ఉన్న ఎంపీ అవినాష్ శనివారం మధ్యాహ్నం బయలుదేరి పులివెందులలోని తన స్వగృహానికి చేరుకున్నారు. అప్పటికే కడప పులివెందుల్లో ఉన్న రెండు సిబిఐ బృందాలు అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తారా.. లేక నోటీసు ఇచ్చి విచారణకు పిలుస్తారా అన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అవినాష్‌రెడ్డి తన నియోజకవర్గ పరిధిలో ఆదివారం గడప గడపకు కార్యక్రమం షెడ్యూలు కూడా ఇప్పటికే సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ బృందంలో ఎస్పీ వికాష్‌సింగ్ ఆధ్వర్యంలో ఒక బృందం, ఏఎస్పీ ముకేష్ ఆద్వర్యంలో మరో బృందం తమ సిబ్బందితో కడప, పులివెందుల్లో మకాం వేయడంతో ఆయన అరెస్టు తథ్యమని దీన్నిబట్టి స్పష్టం అవుతోంది.

# భారీ గాలులకు విరిగిపడిన ధ్వజస్తంభం



**గండేపల్లి (అలమూరు), ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** శనివారం అకస్మాత్తుగా వచ్చిన భారీ గాలులకు రామాలయంలో గల ధ్వజస్తంభం విరిగి పడిన సంఘటన అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారు చిలకలపాడులో జరిగింది. చిలకలపాడు కాలనీలో యూపీ పాఠశాల వద్ద గల పూర్వపు రామాలయంలో భక్తులు ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం విరిగి పైన గల మేకులను శనివారం సాయంత్రం వీచిన భారీ గాలులకు భారీ శబ్దంతో ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రామాలయంలో పాత ధ్వజ స్తంభం స్థానంలో 10 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం పైభాగం విరిగిపోవడంతో ఎటువంటి అరిష్టం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

# వారాంతంలో లడ్డూకౌంటర్లు వెలవెల



**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులకు ముందు....వారాంతం శనివారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. టిటిడి ఊహించని రీతిలో భక్తులు శనివారం తిరుమలకు పెద్దగా చేరుకోలేదు. వారాంతం కావడం...వరుసగా సోమవారం వరకు సెలవులు వచ్చినా ఏడుకొండలవాడి దర్శనానికి భక్తుల సంఖ్య నామమాత్రంగా ఉంది. శనివారం ఉదయం నుండి భక్తులకు స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో అను మతించారు. ఉదయం 10గంటలకు వివిఐపి బ్రేక్ దర్శనాలు ప్రారంభ సమయంలోపే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్ట్మెంట్లలో ఎలాంటి టోకెన్లు లేని భక్తులు 3 కంపార్ట్మెంట్లలో ఉన్నా వారిని క్యూలైన్లో నేరుగా ఆలయంలోనికి అనుమతించారు. మధ్యాహ్నం 2గంటల వరకు కూడా భక్తులు తిరుమలలో పెద్దగా లేరు. సామాన్యభక్తులకు గదులు కూడా సులభంగా కేటాయించారు. శనివారం ఉదయం నుంచి సర్వదర్శనం టైమ్స్లాట్, 300 రూపాయలు టిక్కెట్లు కలిగిన భక్తులను నేరుగా వైకుంఠమ్ 1 నుంచి ఆలయంలోనికి అను మతించడంతో రెండుగంటల్లోనే వెంకన్న దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చారు. ఆలయం నుంచి వెలుపలకు వచ్చిన భక్తులు లడ్డూప్రసాదాల కోసం వచ్చిన వారికి వచ్చినట్లే అడిగినన్ని లడ్డూలు ఇచ్చారు. సాధారణంగా వారాంతం శనివారం భక్తుల రద్దీతో లడ్డూకౌంటర్లు కిటకిటలాడేవి. అయితే శనివారం మధ్యాహ్నం 2గంటల వరకు కూడా భక్తులు అడపాదడపా వచ్చి వెళ్లడంతో కౌంటర్ల వద్దకు చేరుకుని లడ్డూలు అందుకున్నారు. ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు లడూ కౌంటర్లు వెలవెలపోయాయి. శనివారం సాయంత్రం వరకు 42వేలమంది భక్తులకు మహాలఘులో గోవిందుని దర్శనం చేయించారు.

# గజవాహనంపై పరిణయమండపానికి శ్రీనివాసుడు: పల్లకీపై అమ్మవార్లు



**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి::** అలనాటి నారాయణవనంలో సాక్షాత్తు ఆకాశరాజు కుమార్తె పద్మావతిదేవిని వివాహమాడిన శుభముహూర్తం, శుభ ఘడియలను కలియుగంలో నేటికీ ఆచరిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం మూడురోజులు పద్మావతి పరిణయోత్సవాలు ఆనవాయితీగా జరిపిస్తున్నారు. ఈ పరిణయోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం తొలిరోజు ఏడుకొండలవాడు శ్రీదేవిభూదేవులతో కలసి ఆలయానికి చేరువలోని నారాయణగిరి ఉద్యానవనంలోని అందంగా తీర్చిదిద్దిన కల్యాణవేదికకు మంగళవాయి ద్యాల మధ్య,పచ్చని తోరణాలతో వేంచేశారు. ఇక్కడ గజవాహనంపై స్వామివారిని, పల్లకీలో అమ్మవార్లను కొలువుదీర్చి వివాహ మహోత్సవాన్ని జరిపించారు. ఆలయ అర్చకులు ముందుగా స్వామి అమ్మవార్ల తరపున పూలబంతులు విసిరేయడం, దండలు మార్చుకోవడం జరిగింది. ఓ వైపు అధికారులు మరోవైపు అర్చకులు ఈ తంతును జరిపించారు. అనంతరం ప్రత్యేక నివేదన సమర్పించి తిరిగి ఉత్సవ మూర్తులను ఆలయంకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీ కొట్టిన హార్టికల్చర్ వర్సిటీ విసి కారు

## విసి సతీమణి ఉషశ్రీ జానకిరామ్ దుర్మరణం

### ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విసి జానకిరామ్, డ్రైవర్



**తాడేపల్లిగూడెం,ఏప్రిల్29,ప్రభాతవార్త:** డాక్టర్ వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రయాణిస్తున్న కారు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు వద్ద శనివారం ప్రమాదానికి గుర యింది. అనంతరాజుపేట నుంచి తాడేపల్లిగూడెం వస్తుం డగా ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద సమయంలో కారులో వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.జానకిరామ్, ఆయన భార్య ఉషశ్రీ, కారు డ్రైవర్ శ్రీను ప్రసాద్ ఉన్నారు. చేబ్రోలు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వైస్ చాన్సలర్ భార్య ఉషశ్రీ జానకిరామ్ ను ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. వైస్ చాన్సలర్ జానకిరామ్ ప్రస్తుతం తాడేపల్లిగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్ శ్రీను ప్రసాద్ ను మెరుగైన చికిత్సకోసం రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న వైస్ ఛాన్సలర్ జానకిరామ్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, వైకాపా నాయకులు కొట్టు విశాల్ పరామర్శించారు. ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. వైస్‌ఛాన్సలర్ సతీమణి ఉషశ్రీ జానకిరామ్ మరణ వార్త ఉద్యాన విశ్వవిద్యాలయంలో విషాదం నింపింది.వర్శిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలంటూ రైతులు రాస్తారోకో



నందమూరు గ్రామం వద్ద ధాన్యం బస్తాలతో రాస్తారోకో చేస్తున్న రైతులు

**తాడేపల్లిగూడెం,ఏప్రిల్29,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ రైతులు శనివారం నిరసనకు దిగారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామం వద్ద రహదారిపై రాస్తారోకో చేసారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఆ తర్వాత మిల్లులు వద్ద ఎదురవుతున్న సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. నూక అయిపోతుందంటూ మిల్లర్లు ధాన్యం బస్తాలు దించుకోకుండా రోజులు తరబడి ట్రాక్టర్లు, లారీలను మిల్లులు వద్ద ఆపేస్తున్నారని, దీనివలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. మిల్లర్లు కటింగ్ పెడుతూ దానికి డబ్బులు కట్టాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని మిల్లులువద్ద ఎదురవుతున్న ఇబ్బం దులను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో రైతులకు మద్దతుగా తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు పాతూరి రామ్‌ప్రసాద్‌చౌదరి, శనగన రాంబాబు, అరసాల ప్రసాద్, గారుసుపూడి సర్వేశ్వరరావు, దానయ్య, ఆరుగొలను బాలయ్య, నిడదవోలు త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నిమిషాల్లో ముగిసిన హిందూపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

## అవినీతిచైర్‌పర్సన్ తప్పుకోవాలన్న అసమ్మతి: ఆధారాలు చూపాలని ఇంద్రజ కౌంటర్



నేలపై కూర్చొని ప్లకార్డులతో వైఎస్సార్సీ కౌన్సిలర్ల నిరసన ,ఆరోపణలు ఖండిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ్ బైఠాయించిన టిడిపి సభ్యులు

**హిందూపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ కౌన్సిల్‌లో అసమ్మతి మరింత ముదిరింది. శనివారం ఉదయం చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశం కేవలం రెండు నిమిషాల్లో ముగించడంపై కౌన్సిలర్ల నుండి తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. అజెండాలోని అంశాలపై చర్చ కూడా జరగకుండానే ముగించడం గమనించిన వైసిపి అసమ్మతి కౌన్సిలర్లు శివ కుమార్, అసిఫుల్లా, తదితరులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ దూసుకొచ్చారు. మున్సిపాలిటీలో పలు అంశాలపై చైర్‌పర్సన్ ఇంద్రజ అనుసరిస్తున్న విధానాలు అవినీతికి కారణమ వుతున్నాయని ఆరోపించారు. అజెండాలోని అం శాలే కాకుండా టేబుల్ అజెండా రూపొందించి అందులో పది వివాదాస్పద అంశాలను పెట్టి ఆమో దింపచేసుకోవాలని చైర్‌పర్సన్ ప్రయత్నిస్తున్నారని వారు మండిపడ్డారు. దీంతో ఒకే పార్టీకి చెందిన కౌన్సిలర్ల మధ్య రచ్చ ప్రారంభమైంది. తన సీటు నుండి చైర్‌పర్సన్ వెళ్లిపోవడంతో కౌన్సిల్‌హాల్‌లో అసమ్మతి వర్గానికి చెందిన 14 మంది వైసిపి కౌన్సిలర్లు ప్లకార్డులు చేతబూని నేలపై కూర్చుని నిరసనకు దిగారు. చెత్తపాలన చైర్‌పర్సన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం అసమ్మతి కౌన్సిలర్ శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ పరిగి బస్టాండ్‌లో మార్కెట్ హోల్‌సేల్ వ్యాపారులు, పూల వ్యాపారులకు దుకాణాలు కేటాయించేందుకు లక్షలాది రూపాయల అవినీతికి చైర్‌పర్సన్ పాల్పడ్డారని ఆరోపించారు. అంతేకాకుండా పట్టణ ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసినా ఎందుకు ప్రారం భించలేదని ప్రశ్నించారు. సంబంధిత కాంట్రాక్టర్ పర్సేంటేజీలు ఇవ్వలేదని అందుకే అది పెం డింగ్‌లో పడిందన్నారు. రైల్వేరోడ్డు విస్తరిస్తామని చెప్పిన చైర్‌పర్సన్ తన పదవీకాలం ముగిసేలోపు చేస్తారా అంటూ ప్రశ్నించారు. మున్సిపాలిటీలో చెత్తపాలన సాగుతోందని చేతకాకపోతే ఆ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోవాలని సలహా ఇచ్చారు. అసమ్మతి సభ్యులు ఆరోపణలపై ఇంద్రజ తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ తాను అవినీతికి పాల్పడి వుంటే ఆధారాలు వుంటే చూపాలని సవాల్ విసిరారు. మార్కెట్ వ్యాపా రులు, ప్రజలకు మంచి జరగాలన్నదే తమ ప్రయత్నమన్నారు. సెంట్రల్ లైటింగ్ సిస్టంట్‌లో సంబంధిత కాంట్రాక్టర్‌ను తాను పర్సేంటేజీలు అడగలేదని ఆర్అండ్‌బి శాఖ వారు రోడ్డు కటింగ్‌కు 15 లక్షలు కట్టాలని చెప్పడంతో ఆ డబ్బు చెల్లిం పులో జాప్యమవుతోందన్నారు. రైల్వేరోడ్డు విస్తరణ 70 శాతం పూర్తయిందని సకాలంలో పూర్తి చేస్తామన్నారు. మరోవైపు తెలుగుదేశంపార్టీకి చెందిన కౌన్సిలర్లు డిఇ రమేష్, సతీష్, రాఘవేంద్ర, తదితరులు చైర్‌పర్సన్ పోడియం వద్ద కూరి ్చన ఆందోళనకు దిగారు. పట్టణ ప్రజల సమస్యలు చర్చించకుండా రెండు నిమిషాల్లో కౌన్సిల్ సమావేశం ఎలాముగిస్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 మంది వైసిపి కౌన్సిలర్లను జనం గెలిపిస్తే మీరు డ్రామాలు ఆడుతూ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బాలకృష్ణ కృషితో మంచినీటి పథకం హిందూపురంకు రావడం వల్ల నేడు ప్రజలకు నీటి సమస్య లేదన్నారు. మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతంలోని పోచనపల్లి వద్ద పెన్నానది బ్రిడ్జి రెండేళ్ల క్రితం వరదకు కొట్టుకపోయిందన్నారు. తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేయడం వల్ల ఇటీవల రెండు లారీలు ఆ బ్రిడ్జి వద్ద బోల్తాపడ్డాయని స్కూల్ బస్సులు నిత్యం ఆ మార్గంలో వెళుతుంటాయని బస్సులకు ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక ్తం చేశారు. ఎంఎల్‌సి ఇక్బాల్ ఇప్పటికైనా స్పందించి అధికారులతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తెప్పించే ప్రయత్నం చేయాలని కోరారు. గతంలో కళాశాలల వద్ద ఈవ్‌టీజింగ్‌లు జరగకుండా పోలీసులు పర్యవేక్షణ చేసేవారని ఇప్పుడు అసలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు తమ విధులను ఎందుకు నిర్వర్తించడం లేదని వారు ప్రశ్నించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో గడప గడపకు సంక్షేమ పథకాలే : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేటలో విలేకరులతో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పార్టీలు, కుల, వర్గ, మత రహితంగా పథకాలను అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉదయభాను ప్రసంగించారు. అవినీతికి తావులేకుండా పరిపాలన జరుగుతుందని, అనేక రకాల సంస్కరణలను సిఎం జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం అయ్యిందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలపట్ల సంతోషంగా ఉన్నారని, రైతులు కూడా సంతృప్తి చెందుతున్నారని, పంట నష్టాలు వాటిల్లితే ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు. జగన్మోహనరెడ్డి మాకు మేలుచేశారు కాబట్టి ఆయన రుణం తీర్చుకుంటామంటూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు ఎంతో సత్వర ప్రయోజనం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో 15 వేల సచివాలయాలు పనిచేస్తున్నాయని, సన్నకారు-చిన్నకారు రైతుల అవసరాలు కూడా గుర్తించి ప్రభుత్వం తదనుగుణంగా వారి సమస్యలు పరిష్కరిస్తోందన్నారు. చంద్రబాబు సచివాలయ వ్యవస్థ బాగాలేదు అది తుగ్లక్ పరిపాలన అంటుంటే ఆయన కుమారుడు లోకేష్ తాము అధికారంలోకి వస్తే సచివాలయాలను కొనసాగిస్తామంటూ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. కాగా సమావేశంలో యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, మాజీ యార్డు చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్రరావు, పలువురు యార్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

**మా నమ్మకం నువ్వే జగన్ బైక్ ర్యాలీ:** రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌సిపి చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతం కావటంపై హర్షం వ్యక్తంచేస్తూ పార్టీ నాయకులు కాకర్యకర్తలు జగ్గయ్యపేట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జగన్మోహనరెడ్డికే మా మద్దతు అంటూ నినాదాలు చేశారు.

# ఏటిఎంలో అగ్నిప్రమాదం

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నగరంలోని వేదాయపాళెం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్న సమయంలో స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా ఏటిఎం గదిలో దట్టమైన పొగలతో కూడిన మంటలు రావడంతో దుకాణదారులు బెంబేలెత్తి బ్యాంక్ అధికారులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపకసిబ్బంది క్షణాలవ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు పక్క దుకాణాలకు వ్యాప్తిచెందకుండా సహాయక చర్యలు చేపట్టారు.




స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా సిబ్బంది మాత్రం అక్కడికి చేరుకోకపోవడంతో ఈ ఘటన పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులు షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఒకే మిషన్‌లో వుండే గదిలో గతంలోకూడ ఇలాంటి ఘటనే చోటుచేసుకోవడంతో పలుఅనుమానాలు రేకెత్తిస్తున్నాయి. సాధారణంగా ప్రతి బ్యాంక్ కూడా ఏటీఎం మిషన్లువుండే గదిలో ఎటువంటి ప్రమాదంజరిగిన వెంటనే దగ్గర్లో ఉన్నటువంటి ఆ బ్యాంక్ సంబందిత బ్రాంచ్‌కి అలారం మోగేల ఏర్పాట్లు చేస్తుంటారు. కాని ఈరోజు జరిగిన సంఘటనలో ఇలాంటి చర్యలు ఎందుకుచేపట్టలేదనే ప్రశ్నలు ప్రజలకు తలెత్తుతుంది. అసలు ప్రమాద సమయంలో ఆ మిషన్‌లో ఎంత నగదు ఉందనేది కూడా స్పష్టంచేయలేక పోతున్నారంటే సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం. పోలీసులు పూర్తి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# బాబు మాటలు నమ్మి బోల్తాపడకండి

## పీలేరులో మళ్లీ వైసీపీ విజయకేతనం ఎగురవేయాలి

## పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంత్రి పెద్దిరెడ్డి భరోసా




శనివారం పీలేరుఓ కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి పెద్ది రెడ్డి

**పీలేరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మాటలు నమ్మి ప్రజలు ఎవరు బోల్తాపడకండని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచ ంద్రారెడ్డి అన్నారు. శనివారం పీలేరు మండలంలో మంత్రి విస్తతంగా పర్యటించారు. ఈసందర్బంగా ఆయన మండలంలోని పలు గ్రామాల్లో శుద్ద నీటి ప్లాంట్లను ప్రారంభించారు. అనంతరం స్థానిక కడప రోడ్డులోని ఎంఎం ఫంక్షన్ హాల్‌లో జరిగిన పీలేరు, కేవి.పల్లె మండల నాయకులు, కార్యకర్తల సమావేశంలోనూ మంత్రి పాల్గొన్నారు. ఈసందర్బంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు బాబు వస్తే జాబు వస్తుందని, డ్వాక్రారుణాలతో పాటు రైతుల అనేక రకాల రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాన ఆమాటలు తుంగలో తొక్కారని చెప్పారు. అవసరానికి ఓ మాట చెప్పి ప్రజలను మభ్యపెట్టడం చంద్రబాబు నైజమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలోను విఫలమైయ్యారని ఆరోపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తాము ఎన్నికమ ముందు చెప్పిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98.44 శాతం నెరవేర్చామన్నారు. ఈఘనత దేశంలో ఏరాష్ట్ర సీఎంకు లేదన్నారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివద్ది పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా పీలేరు మండలంలో శుద్ద నీటి ప్లాంట్ల ఏర్పాటు జరిగిందని తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించలన్నదే తమ లక్ష్యం అన్నారు. రూ.2400కోట్లతో వైఎస్సార్ జిల్లా గండికోట రిజర్వాయర్ నుంచి వెనుకబడిన నియోజకవర్గాలైన పీలేరు, మదనపల్లె, తంభళ్లపల్లె, రాయచోటికి తాగు, సాగునీరు అందించడమే లక్ష్యం అన్నారు. సదుం మండలంలోని ఆవులపల్లె రిజర్వాయర్ నుంచి రూ.672కోట్లు వ్యయంతో సదుం, సోమల, పులిచెర్ల, రొంపిచెర్ల, పీలేరు మండలాలలకు తాగునీరు అందివ్వనున్నట్టు తెలిపారు. ఈసందర్బంగా సీఎం సహాయ నిధి నుంచి చంద్రయ్య అనే వ్యక్తికి రూ.4 లక్షలు, వెంకటలక్ష్మమ్మకు రూ.2.25లక్షల చెక్కులనులబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, సర్పంచి డాక్టర్‌హబీబ్‌బాషా, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎండీ రఫీ, నియోజకవర్గ పరిశీలకు సహదేవరెడ్డి, అన్నమయ్య జిల్లా మహిళా కన్వీనర్ మహిత ఆనంద్, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ భాస్కర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి, పీలేరు, కేవి.పల్లె మండలాల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా, డివిజన్ మండల స్థాయి నాయకులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో ప్లెక్సీల కలకలం

**అనంతపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో ప్రధాన వీధుల్లో పలుచోట్ల శనివారం వేసవి ప్లెక్సీలు చర్చనీయాంశంగా మారింది. డీజిల్ దొంగ ఎవరని ఎమ్మెల్యే పెద్దారెడ్డి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఫోటోలు వేసి ఏర్పాటు చేసిన ప్లెక్సీలు తాడిపత్రి పట్టణ ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. తాడిపత్రి పట్టణంలో ప్రధాన కూడలిలో అధికార వైసీపీ పార్టీ నాయకులు ప్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. గత కొంత కాలంగా తాడిపత్రి మున్సిపాలిటీలో అక్రమంగా డీజిల్ మాఫియా జరుగుతుందని మున్సిపల్ చైర్మన్‌జెసి ప్రభాకర్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాడిపత్రి పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన ప్లెక్సీలు చూసి చూసి నగర ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ ప్లెక్సీలో పేర్కొన్న వివరాలు పరిశీలిస్తే జేసి ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2014-19 వరకు డీజిల్ కొరకు చేసిన ఖర్చు 5.47 కోట్లు ఉండేది. అప్పట్లో లక్షల లీటర్లు సుమారు 70 రూపాయలు ఉండేది. 2014-2019 వరకు తాడిపత్రి మున్సిపాలిటీలో 8,39,931 లీటర్ల డివిజన్‌లో వినియోగించారు. పెద్దిరెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత వేల




లీటర్లు, డీజిల్ రేటు సుమారు 90 రూపాయలు ఉంది. 2019 నుంచి నేటి వరకు తాడిపత్రి మున్సిపాలిటీలో వినియోగించిన డీజిల్ 3,68,671 లీటర్లు వినియోగించారు. డీజిల్ కొరకు ఖర్చు చేసిన సొమ్ము 3.27 కోట్లు, ఎవరి పాలనలో ఎంత ఖర్చు చేశారో తాడిపత్రి ప్రజలే తెలుసుకోవాలని బ్యానర్లు ఏర్పాటు చేశారు. డీజిల్ దొంగ ఎవరు అనేది తాడిపత్రి ప్రజలే తెలుసుకో వాల్సి ప్లెక్సీలలో పేర్కొన్నారు.ఈ ప్లెక్సీలపై తాడిపత్రిమాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# సూర్యలంక ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తయారు చేస్తాం: మంత్రి రోజా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆర్‌కె రోజా

**బాపట్ల.ఏప్రిల్29,ప్రభాతవార్త:** బాపట్ల సూర్యలంక సముద్రతీర ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తయారుచేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని రా ష్ట్ర పర్యాట,సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు.బాపట్ల మడలం అడవి పల్లెపాలెంలో నిర్మించిన రిసార్ట్స్‌ను మంత్రి ఆర్‌కె రోజా శనివారం ప్రారంబించారు.ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ బాపట్ల పూర్యలంక ప్రాంతంలో టూరిజం ప్రదేశంగా విస్తరించడానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. సూర్యలకం ప్రాంతంలో ఉన్న 25 ఏకరాల అటవీశాఖ భూముల్లో రిసార్ట్స్ నిర్మించడానికి భూములను పరిశీలించడం జరిగిందన్నారు. దీనికి సంబం దించిన డిపిఆర్ ప్రభుత్వానికి పంపించామన్నారు. సూర్యలంక హరిత రిస్సార్ట్స్‌లో మరో 4 అదనపు సూట్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుం టున్నామన్నారు. బాపట్ల శాసన సభ్యులు,మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో బాపట్ల,చీరాల పట్టణాలు జంట నగరాలుగా రాబోయే రోజుల్లో తయారు అవుతా యన్నారు. బాపట్ల నుంచి అడవి పల్లెపాలెం మీదుగా జాతీయ రహదారి 216 వరకు 4లైన్‌ల రహదారిగా రూ.135 కోట్ల రూపాయలతో నిర్మిం చడానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్మలెంట్ సభ్యులు నందిగం సురేష్,చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి,చీరాల వైసిపి ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్‌బాబు,బాపట్ల జిల్లాజాయింట్ కలెక్టర్ సిహెచ్.శ్రీధర్,ఆర్‌డివో జి.రవీందర్ పాల్గొన్నారు.

# ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్‌కు పాలించే అర్హత లేదు

## జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ

**నెల్లూరు, ఏప్రిల్29 ప్రభాతవార్త-విద్య:** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్‌కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ పేర్కొన్నారు. శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని 7వ డివిజన్ నవాబుపేటలో పార్టీ జిల్లా అధ్యక్షులు మను క్రాంత్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరుగుతున్న జనంకోసం జనసేన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమె నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి అధికారంలోని వచ్చిన నాల్లుగేళ్ల కాలంలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందన్నారు. అభివృద్ధి అంటే ఏంటో తెలియని పరిస్థితి రాష్ట్రంలో దాపురిందించని దుయ్యబట్టారు. ప్రజలను పాలించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కార్మికులు, కర్షకులు, పేద, బడుగు బలహీన వర్గాలవారు, కాంట్రాక్టర్స్, ఉద్యోగులు,ఉపాధ్యాయులు , ఇలా అన్నీ వర్గాల వారు జగన్ చేతకాని పాలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మాట తప్పం, మడమ తిప్పం అని ప్రగలా ్బలు పలుకు తున్న వైకపా నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ బృతి, జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేదం అంటూ ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదన్నారు.



మాట్లాడుతున్న అరుణ

ఇషా ్టను సారంగా కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ ప్రజా జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతందని తెలిపారు. యువతకు ఉపాది అవకాశాలు లేక వలస వెల్లే పరిస్థిది ఏర్పడిందని, రాష్ట్రం గురించి, ప్రజల భవిష్యత్ గురి ంచి ఆలోచించే వారు రానున్న ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రజా శ్రేయస్సుకోసం విలాసవంతమైన జీవితాన్నివదిలి పార్టీని స్థాపించిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను రానున్న ఎన్నికల్లోముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, సుందర్రామిరెడ్డి, ఆలియా తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీల్లో శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి పెరగాలి

### హైదరాబాద్ యూనివర్సిటీ విసి ఆచార్య బిజెరావు ఘనంగా జరిగిన ఎపి ఎస్ఆర్ఎం రీసెర్చ్ డే రీసెర్చ్ స్కాలర్లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ ప్రదానం



**మంగళగిరి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లోనూ శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి అతివేగంగా పెరగాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ చాన్సలర్ ఆచార్య బిజె రావు సూచించారు.ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సునిశిత పరిశీలనా తత్వం పెరగాలని,అప ్పడే సమాజ ఉపయుక్తమైన ఆవిష్కరణలు వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.శనివారం ఉదయం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 16వ రీసెర్చ్ డే కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఆచార్య బిజె రావు విద్యార్థులు,రీసెర్చ్ స్కాలర్లను ఉద్దేశించి ప్రసంగించారు.దేశం కోసం శాస్త్ర సాంకేతిక పరంగా ఏదైనా చేయాలన్న తపన విద్యార్థుల్లో పెరిగితే,ఉత్తమ పరిశోధనలు ఆవిష్కృతమవుతాయంటూ,ఆ దిశగా బోధకులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.వర్సిటీల్లో ప్రొఫెసర్లు కేవలం విద్యార్థులకు విద్యను బోధిం చడమే కాకుండా విద్యార్థుల వైపు నుంచి ఆలోచించాలని సూచించారు.సీఎస్ఐఆర్-నేషనల్ ఫిజికల్ లేబోరేటరీ డైరెక్టర్ డాక్టర్ ఆచంట వేణుగోపాల్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాల బ్రాండును నిర్మించేది విద్యార్థులేనన్నారు.ఏదేని విశ్వవిద్యాలయం గొప్పదనాన్ని దాని పాత విద్యార్థులే ప్రతిబింబిస్తుంటారన్నారు. బోధన,పరిశోధనల్లో ఏపి ఎస్ఆర్ఎం ముందుండటం సంతోషకరమన్నారు. వచ్చే ఏడాది కాలంలో యూనివర్సిటీలో రీసెర్చ్ అండ్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా పేర్కొన్నారు.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ,గడచిన మూడేళ్లలో కేంద్ర ప్రభుత్వం జాతీయ హైడ్రోజన్ మిషన్,డీప్ ఓషన్ మిషన్,సూపర్ కంప్యూటింగ్ మిషన్,కా ్వంటమ్ కంప్యూటింగ్ మిషన్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రోగ్రాములను ప్రవేశపెట్టిందని,వీటిని జయప్రదం చేయడానికి యూనివర్సిటీలు ప్రయత్నం చేయాలన్నారు.ఈ సందర భంగా వేదికపై రీసెర్చ్ డే సావనీరు ఆవిష్కరించారు.

**విద్యార్థులకు గోల్డ్,సిల్వర్ మెడల్స్**

ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన 30మంది స్కాలర్లు,విద్యార్థులకు బంగారు పతకాలు,12 మందికి రజిత పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్, డీన్లు డాక్టర్ భరద్వాజ్,డాక్టర్ విష్ణుపథ్, డాక్టర్ రంజీత్ థాపా,రీసెర్చ్ డే కన్వీనర్ డాక్టర్ లక్ష్మీ శిరీష,డాక్టర్ మణికంఠన్ లు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ

### మంత్రి సిదిరి అప్పలరాజు

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** పశువుల ఆరోగ్యానికి సంబంధించి సీఎం జగన్ పూర్తి శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారని ఏపీ మత్స్య,పశుసంవర్ధశాఖా మంత్రి సిదిరి అప్పలరాజు వ్యాఖ్యానించారు.పశువుల ఆరోగ్యానికి భద్రత, భరోసా ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.పాడి రైతులకు, పశువుల పెంపకందార్లకు మేలు చేస్తూ సీఎం జగన్ విప్లవాత్మక కార్యక్రమాలు ప్రవేశపెట్టా రని రాష్ట్ర పశుసంవర్ధక ,డెయిరీ, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వెల్లడించారు.ప్రపంచ పశువైద్య దినోత్సవం -2023 సందర్భంగా శని వారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్ర య్య కళాక్షేత్రంలో పశుసంవర్ధక శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమంలో మంత్రి అప్పలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పశు వైద్య దినోత్సవం-2023 సందర్భంగా పశువైద్య వృత్తిలో వైవిధ్యం, సమానత్వం, సమగ్రతను ప్రోత్స హించడం అనే థీమ్‌పై ఆయప సుదీర్ఘంగా చర్చించి విలువైన,సలహాలు,సూచనలు అందించారన్నారు.నాలుగేళ్ళ పశు సంవర్ధక శాఖ సాధించిన పురోగతిని,సాధించాల్సి న ప్రగతిని, లక్ష్యాలను మంత్రి క్లుప్తంగా వివరించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు, ఉద్యోగులు,సిబ్బందిని అభినందించాల న్నారు. నోరులేని మూగజీవాలకు సేవ చేయడం దేవుడిచ్చిన అదృష్టంగా భావించాలని సూచించారు.

# జెఇఇ మెయిన్-2023లో శ్రీచైతన్య సంచలన రికార్డ్

### ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా 1,10ర్యాంకులు సాధించిన శ్రీచైతన్య

**సైబరాబాద్ జోన్ ప్రతినిధి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** జెఇఇ మేయిన్ 2023 పలితాలలో శ్రీచైతన్య సంచలన రికార్డ్ సృష్టించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే ఓపెన్ కేటగిరిలో 300కు 300.మార్కులతో ఆలిండియా 1.ర్యాంక్ (వెంకట కౌండిన్య అప్లికేషన్ నెంబర్ 230310124339)తో పాటు ఆలిండియా 10.ర్యాంకు (కె.సాయినాథ్ శ్రీమంత్ అప్లికేషన్ నెంబర్ 230310286801) , టాప్ 10.లోపు 2. ర్యాంకులు, వందలోపు 23. ర్యాంకులు, ఆలిండియా అన్ని బ్రాంచీల నుంచి టాప్ 100.లోపు 91.ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించింది శ్రీచైతన్య. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుష్మా మాట్లాడుతూ అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఆన్‌లైన్ యాప్, దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అందువల్లే ఐఐటి, ఎన్ఐటి ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. రాబోవు పరీక్షలలోనూ అద్భుత విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని శ్రీచైతన్య సంస్థల అధినేత డాక్టర్ బి.ఎస్.రావ్ అభినందించారు.




# జెఇఇ మెయిన్-2023 ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 2, 5, 6 ర్యాంక్‌లతో నారాయణ రికార్డ్



**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్తులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 2, 5, 6 వంటి 10 లోపు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో లోహిత్ ఆదిత్య సాయి 2వ ర్యాంక్, కౌషల్ విజయ్ వార్గేయ 5వ ర్యాంక్‌ను, సాయి దుర్గారెడ్డి ఎన్ 6వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 2, 5, 6, 12, 14, 25, 26, 30, 34, 38, 40, 45, 55, 57, 65, 66, 67, 71, 72, 73, 80, 82, 85, 100 వంటి 25 టాప్ ర్యాంకులతోపాటు 1000లోపు 160 ర్యాంకులతో నారాయణ విజయప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించినట్టు తెలిపారు. వీరిలో 85 మంది విద్యార్థులు నారాయణ స్కూల్ విద్యార్థులే కావడం గమనార్హం. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 1, 1, 1, 2, 3, 3, 4, 5, 5, 6, 6, 8, 9 వంటి 10లోపు 14 ర్యాంకులతోపాటు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 100లోపు 108 ర్యాంకులు కైవసం చేసుకుని జేఈఈ మెయిన్ కలలను సాకారం చేయడంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని సాటిరారని, మరోసారి నిరూపించామని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు.

జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ మెయిన్ పరీక్ష కోసం నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, పటిష్ట ప్రణాళిక, స్టడీమెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా ఎన్-లెర్న్ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. దీని ద్వారానే ప్రాక్టీస్, అనాలసిస్ జరుగుతోందన్నారు. వీటి కోసం ప్రతి క్యాంపస్‌లో ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్‌ను తీర్చిదిద్దినట్టు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశం కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యాసంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జేఈఈ మెయిన్ నుండి క్వాలిఫై కావటం గర్వంగా ఉందని వారు పత్రికాముఖంగా తెలిపారు. అందుకే ఐఐటీకి కేరాఫ్ అడ్రస్ నారాయణే అని మరోసారి నిరూపించామన్నారు.

# రజనీకాంత్ అబద్ధాలు మాట్లాడి పరువు పొగొట్టుకున్నారు: మంత్రి రోజా

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ స్టార్ రజనీకాంత్ చంద్రబాబును పొగడం ద్వారా తన పరువు మొత్తం పొగొట్టుకున్నారని ఏపీ పర్యాటకశాఖా మంత్రి ఆర్కెరోజా ఆరోపించారు.శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ నిన్న విజయవాడలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల అంకుర్పాణ సదస్సులో రజనీకాంత్ అవగాహన లేకుండా మాట్లాడారన్నారు.ఆయన మాటలతో ఎన్టీఆర్ ఆత్మ ఘోషిస్తుందన్నారు. చూడబోతే తనను పొడిగించుకుంటానికే రజినికాంత్‌ను చంద్రబాబు సభకు పిలిపించుకున్నట్లు కన్పిస్తోందన్నారు.ఎన్టీఆర్ శతజయంతి సభలో రజనీకాంత్ ఆయన గురించి ప్రస్తావించింది చాలా తక్కువన్నారు.చంద్రబాబును పొగిడిందేక్కువన్నారు.రజనీకాంత్‌తో చంద్రబాబు అబద్ధాలు చెప్పించారన్నారు. ఎన్టీఆర్ గురించి చంద్రబాబు ఏమన్నారో, రజనీకాంత్‌కు వీడియోలు ఇస్తానన్నారు.ఎన్టీఆర్‌పై దారుణంగా కార్టూన్‌లు వేసి అవమానించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.రజనీకాంత్‌కు తెలుగు రాష్ట్రం,రాజకీయాలపై అవగాహన లేదన్నారు.రజనీకాంత్ వ్యాఖ్యలతో ఎన్టీఆర్ ఆత్మక్షోభిస్తుందన్నారు.ఎన్టీఆర్ అభిమానులను బాదపెట్టేలా రజినీకాంత్ మాట్లాడారన్నారు.చంద్రబాబు లేనప్పుడే హైదారాబాద్ అభివృద్ధి చెందిందన్నారు.విదేశాల్లో తెలుగువారు ఉద్యోగాలు పొందడానికి కారణం వైఎస్సార్ అన్నారు.ఇందుకు చంద్రబాబు కారణం కాదని రజినీకాంత్ తెలుసుకోవాలన్నారు.ఆయన రాజకీయాలు మాట్లాడను అంటునే తెలియని అంశాలు చెప్పి జనంలో అభాసు పాలయ్యారన్నారు.చంద్రబాబు ఎంతమంది రజనీకాంత్‌లతో అబద్ధాలు చెప్పించుకున్నా, జనం ఆయనను తిరిగి ముఖ్యమంత్రిని చేయరన్నారు.రాష్ట్రంలో సీఎం జగన్‌కు విశేష జనాదరణ ఉందన్నారు. ఆయనకు అంత ప్రజాభిమానం ఉంది కాబట్టే చంద్రబాబు పొత్తుల కోసం ఆరాటపడుతున్నారన్నారు.జగన్‌కు ఉన్న ఫాలోయింగ్‌ను చూసి అక్కసుతో సభలో ఒళ్ళు మరిచి, సభ్యతారాహిత్యంతో చంద్రబాబు మాట్లాడుతున్నారన్నారు.

## బిసిలనుఅణగదొక్కుతున్నవైకాపాప్రభుత్వం:'ప్రత్తిపాటి'ధ్వజం

### మే 8న ఉప్పాడలో 'మత్స్య కార గర్జన'

చిలకలూరిపేట,ఏప్రిల్29,ప్రభాతవార్త: రాష్ట్రంలో బీసిలను అణగతొక్కే విధంగా వైసిపి ప్రభుత్వం




వ్యవహరిస్తుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం కాకినాడలో జరిగిన బీసిల అఖిలపక్షం కార్యాచరణ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బీసిలు సగానికి పైగా ఉన్నారని, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కోట, మరియు 16,800 పదవులు ఉన్నాయని, సబ్‌ప్లాన్ నిధుల మళ్లింపు జరుగుతుందని, నామినేటెడ్ పదవులలో బీసిలకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు.బీసిలపై దాడులు చేయడం, తప్పుడు హత్యకేసులు బనాయించడం, వైసిపి ప్రభుత్వ హయంలోనే జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఉప్పాడలో మే 8వతేదీన జరగనున్న మత్స్యకార గర్జన పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష బీసి నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చె నాయుడు, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, మాజీ హోం మినిష్టర్ నిమ్మకాయల చినరాజప్ప,మాజీమంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, కొల్లు రవీంద్ర, బండారు సత్యనారాయణ మూర్తి, జవహర్, చిక్కాల రామచంద్రరావు, రాజమండ్రి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్, మాజీ ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, వర్మ, కాకినాడ టిడిపి ప్రదాన కార్యదర్శి పి శ్రీనివాస్‌బాబు, పలువురు మాజీ ఎమ్మెల్యేలతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బిసి జనాభా గణన సిఎం జగన్ మంచి నిర్ణయం

### పలు భాషల చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నా : సినీనటుడు సుమన్

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బిసి జనాభా గణన చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయం మంచి పరిణామమని సినీ నటుడు సుమన్ అన్నారు. సినీ పరిశ్రమలో 45సంవత్సరాలు పూర్తి అయ్యిందని, ప్రస్తుతం పలు భాషల చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నానన్నారు. రాజకీయాల్లోకి వచ్చే విషయంపై ఎన్నికల సమయంలోనే స్పష్టత ఇస్తానని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ విభజన సమయంలో టిఆర్ఎస్‌కు మద్దతిచ్చానని, తెలంగాణా అభివృద్ధికి మరో ఐదు సంవత్సరాలు కాలం కావాలన్నారు. బిజెపి నుంచి బయటకు వచ్చానని, మళ్ళీ బిజెపిలోకి వెళ్ళే అవకాశం లేదని ఆయన ఖరాఖండిగా తేల్చిచెప్పారు. శనివారం ఉదయం అభిమానులతో కలసి నటుడు సుమన్ తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఏడుకొండలస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు తన పట్ల, ప్రభుత్వ విధానాల పట్ల నమ్మకం ఉంచినందుకు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ట్విటరు వేదికగా ధన్యవాదాలు తెలిపారు.జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వేలో 1.45 కోట్లు కుటుంబాలకు వైఎస్సార్సీపీ కార్యకర్తలు వెళ్ళారు,వారి విజ్ఞప్తి అదేస్థాయిలో స్పందించి సీఎం జగన్‌కు మిస్డ్‌కాల్ చేసారు.ఈ అంశాలను సీఎం జగన్ తన ట్వీట్‌లో ప్రస్తావిస్తూ దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని భారీ మెగా పీపుల్స్ సర్వేగా జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిలి చింది, ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా విజయవంతం చేసిన రాష్ట్ర ప్రజలకు, వైఎస్సార్సీపీ క్యాడర్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.సుపరిపాలన, ప్రభుత్వ విధానాలపై అంచలమైన నమ్మకాన్ని ఉంచి ఫోన్లు చేసి మద్దతు తెలిపిన 1.16 కోట్లు కుటుంబాలకు, పార్టీ క్యాడర్ ధన్యవాదాలు అంటూ సీఎం ట్వీట్ చేసారు.ీ ం ప్రజలకు మరింత సేవ చేసేందుకు దేవుని దయ, మీ చల్లని ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని ట్వీటరులో స్పష్టం చేసారు.

# కార్మికులు సమ్మెకు వెళ్లినా పారిశుధ్యంకు డోకా లేదు

### జీతాలు ఇవ్వకపోవడం సబబుకాదు: బిజెపి నేత వాకాటి నారాయణరెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** సులభ్ కాంట్రాక్టు కార్మికులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా సమ్మెకు వెళ్ళడం మంచి పద్ధతికాదని, ఆరునెలలుగా కాంట్రాక్టు సంస్థలు జీతాలు ఇవ్వకపోవడం సబబుకాదని బిజెపినేత వాకాటి నారాయణరెడ్డి అన్నారు. తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీని,అవసరాలను దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె చేయడం మంచిదికాదని, కార్మికులు జీతాల అంశాన్ని టిటిడితో చర్చించి నిర్ణయం తీసుకునిఉంటే బాగుండేదన్నారు. 1,600మంది కార్మికుల సమ్మెతో తిరుమలలో పారిశుధ్యం ధోకా లేకుండా పరిశుభ్రతకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని అభినందించారు. శనివారం ఉదయం ఆయన శ్రీవారి ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జెఇఇ మెయిన్-2023లో కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థుల అఖండ విజయం

హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్-2023లో ఫలితాల్లో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో మొదటి 10 లోపు 3 ర్యాంకులు, 100 లోపు 18 ర్యాంకులు సాధించారు. డి ఫణీంద్రనాథ్‌రెడ్డి ఆలిండియా 5వ ర్యాంక్, ఆర్ గ్రేస్ ఏజెంల్‌బాయ్ 5వ ర్యాకర్, ఎం అవినాష్ కుమార్ 10వ ర్యాంక్ సాధించారు. మొదటి 100లోపు వివిధ కేటగిరీల్లో 5, 5, 10, 12, 15, 18, 29, 32, 42, 47, 61, 70, 70, 72, 75, 77, 88, 88 వంటి 18 ర్యాంకులు సాధించడం గమనార్హం. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

# జగనన్నే మా భవిష్యత్తు విజయం వెనుక ప్రజామోదం

**అచ్చంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం అనూహ్య రీతిలో విజయవంతమైందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై అచ్చంపేట జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయన్నారు. సుమారు 1.10 కోట్ల మంది మిస్డ్ కాల్స్ రూపంలో జగనన్నకు మద్దతు తెలిపారన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 94,916 ఇళ్ళకు గాను గృహసారథులు,

సచివాలయ కన్వీనర్లు కలిసి 82,210 ఇళ్ళను సందర్శించారన్నారు. జగనన్నకు మద్దతుగా 60,917 మిస్డ్ కాల్స్ వచ్చాయన్నారు. నియోజకవర్గంలో 64 శాతం ప్రజలు జగనన్నకు మద్దతు తెలిపారన్నారు. అనంతరం ఐదు మండలాల కన్వీనర్లు ప్రజా మద్దతు పుస్తకాలను ఎమ్మెల్యే శంకరరావుకు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఐదు మండలాల కన్వీనర్లను ఎమ్మెల్యే శంకరరావు సన్మానించారు.

# క్రీడల్లో స్నేహపూర్వక పోటీ ఉండాలి

### : ఎమ్మెల్యే శంకరరావు

**అచ్చంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

ఆటలు మానసికోల్లాసం కలుగుతుందని, స్నేహపూర్వక పోటీతో క్రీడల్లో పాల్గొనాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండలం తాళ్ళచెరువులో నియోజకవర్గస్థాయి తాళ్ళచెరువు ప్రీమియ్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా టోర్నమెంట్ నిర్వహిస్తూ యువతలో ఉత్సాహాన్ని నింపుతున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మ విజయ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి రజిని కృష్ణనాయక్, సర్పంచ్ కంబాల వీరబాబు, చిన్నశ్రీను, అంబటి నారాయణ, జానీ, సాయిరెడ్డి, బాబు, ఆర్ల రెడ్డి, చిన్నయల్లమందయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రయ్య, నెల్లూరి చంద్రబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# 'నేటితరానికి వావిలాల స్ఫూర్తి'

**సత్తెనపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** నేటి తరానికి వావిలాల గోపాలకృష్ణయ్య స్ఫూర్తి అని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం వావిలాల గోపాలకృష్ణయ్య 20వ వర్ధంతిని వావిలాల స్మృతివనంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వావిలాల విగ్రహానికి అంబటి



రాంబాబు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, వావిలాల గోపాలకృష్ణయ్య మనుమడు మన్నం సోడేకర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్తెనపల్లి గడ్డలో జన్మించిన మహానుభావుడు గోపాలకృష్ణయ్య సేవలను కొనియాడారు. బ్రిటీష్ వారి పుల్లరి పన్నుపై వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాగూర్‌మీరాన్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ బాబూరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, వావిలాల ప్రజ్వల సంస్థ ప్రతినిధులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ పేరిట చలివేంద్రం ప్రారంభం

**రాజుపాలెం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలోని యూనియన్ బ్యాంక్ సమీపంలో మెయిన్‌రోడ్డు ప్రక్కన జనసేన పార్టీ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ పేరు మీద ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అనంతరం ఆయన మాట్లాడారు.

దేశభక్తుడైన జనసేన పార్టీ అధినేత కె.పవన్‌కళ్యాణ్ ప్రజల బాగోగులుకై పాటుపడినటువంటి వ్యక్తుల పేరు మీద పథకాలు ప్రవేశపెట్టాలని భావించారని అందులో భాగంగానే ఈ వేసవికాలంలో రాష్ట్రమంతటా డొక్కా సీతమ్మ పేరుతో ఉచిత మంచినీటి చలివేంద్రాలు ప్రారంభించాలని జనసేన పార్టీ ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం రాజుపాలెం గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు వావిలాల గోపాలకృష్ణయ్య వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నారపుశెట్టి కోటేశ్వరరావు, పగడాల నరసింహారావు, పెమ్మా రమేష్, చెవుల ఆంజనేయులు, పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'పంట మార్పిడితో అధిక లాభాలు'

**పెదకూరపాడు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** : మండలంలో రైతుల పంట మార్పుల ద్వారా చాలా మంది అధిక లాభాలు పొందుతున్నారని ఎఫ్‌పె గుంటూరు బాబు తెలిపారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న పంట పొలాన్ని శనివారం ఆయన పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.2 లక్షల వరకు పెట్టుబడిని ఇస్తుందని పూర్తి ఉచితమని తెలిపారు. జామ తోటలో మునగ తోటలో నిమ్మతోటలు, బొప్పాయి, మామిడి తోటలో గడ్డి పెంపకం లాంటి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు శ్రద్ధ చూపించాలని కోరారు.

# 'దివ్యాంగులకు అండగా ఉంటాం'

**క్రోసూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

దివ్యాంగులకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వికలాంగులకు ప్రభుత్వం



ఉచితంగా మంజూరు చేసిన ట్రై మోటార్ సైకిళ్ళు పంపిణీ చేశారు. క్రోసూరు మండలంలో-5, అచ్చంపేట మండలంలో-2, బెల్లంకొండ, పెదకూరపాడు మండలాలకు ఒక్కొక్కటి ట్రై మోటార్ సైకిళ్ళు మంజూరయ్యాయి. వాటిని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు లబ్దిదారులకు అందజేశారు. ట్రై మోటార్ సైకిళ్ళు అందుకున్న లబ్దిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కెకెఆర్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు

## ఏడు వికెట్ల తేడాతో కెకెఆర్‌కు తప్పని ఓటమి



**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 39వ మ్యాచ్ కోల్‌కత్తా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే విక్టరీ సాధించింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్‌మూడు వికెట్ల నష్టానికి 17.5 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. దీనితో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 51పరుగులుచేసాడు. రెండుఫోర్లు ఐదు సిక్సులు కూడా సాధించాడు. కెకెఆర్ బౌలర్లకు శంకర్ చుక్కలుచూపించాడు. శుభమన్‌గిల్ 35 బంతుల్లో 49 పరుగులుచేసి ఎనిమిది ఫోర్లుఊడా బాదాడు. డేవిడ్‌మిల్లర్ 18 బంతుల్లో 32పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లు ఆయనచేతిలో ఉన్నాయి. హార్ధిక్ పాండ్యా 20 బంతుల్లో 26 పరుగులతోరాణించారు. కెకెఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా, ర్సెల్, సునీల్ నరైన్‌లు తలో వికెట్‌తీసారు. విజయంతో గుజరాత్ టైటాన్స్ టాప్‌కు దూసుకుపోయింది. 180 పరుగుల లక్ష్యంతో గుజరాత్ టైటాన్స్‌కు ఓపెనర్లు మంచి బోణీ ఇచ్చారు. శుభమన్‌గిల్ క్లాసీ బౌండరీలతో స్కోరు బోరున దపరుగులు పెట్టించాడు. సాహా యాంకర్‌రోల్ ప్లేచేసాడు. ఈ జోడీ జోరుకు రస్సెల్‌బ్రేకులువేసాడు.

పది పరుగులుచేసిన సాహాను ఔట్‌చేసాడు. 41 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యానికి తెరపడింద. ఇ తర్వాత కెప్టెన్ హార్ధిక్‌పాండ్యాతోకలిసి గుజరాత్ ఇన్నింగ్స్‌ను గిల్‌ముందుకునడిపాడు. ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. రెండో వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని హర్షిత్‌రాణా బ్రేకులువేసాడు. 20 బంతుల్లో 26 పరుగులుచేసిన హార్ధిక్‌ను ఔట్‌చేసాడు. ఆకాసేపటికే 49 పరుగులుచేసిన గిల్‌కూడా నరైన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

కెకెఆర్ బౌలర్ల వ్యూహాన్ని డేవిడ్ మిల్లర్, విజయ్‌శంకర్‌లు తిప్పికొట్టారు. ఇద్దరు మెరుపులు మెరిపించారు. విజయ్‌శంకర్ స్పిన్నర్ల బౌలింగ్‌లో విరుచుకుపడ్డాడు. క్షణాల్లో మ్యాచ్‌స్వరూపమే మార్చేశాడు. వరుణ చక్రవర్తివేసిన 17వ ఓవర్‌లో మూడు సిక్సర్లు బాది 24 పరుగులు పిండుకున్నాడు.

దీంతో మ్యాచ్ గుజరాత్‌వైపు మళ్లింది. ఈక్రమంలో 24 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసుకున్నాడు. అదేజోరుతో తన జట్టుకు విజయం తెచ్చాడు. అంతకుముందు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఫైలింగ్ టోటల్‌చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది. కెకెఆర్ బ్యాటింగ్‌లో రహ్మానుల్లా గుర్జాబ్ 39 బంతుల్లో 81 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, ఏడు సిక్సర్లుకూడా సాధించాడు. చివరిలో బర్త్‌డే బాయ్ రస్సెల్ 19 బంతుల్లో 34పరుగులుచేసాడు.

కోల్‌కత్తాకు మంచి టోటల్ ఇచ్చాడు. గుజరాత్ బౌలర్లలో షమీ మూడు వికెట్లతో సత్తాచాటాడు. జోషువా లిటిల్ నూర్ అహ్మద్ చెరోరెండువికెట్లు తీసారు.

## పంజాబ్ క్రికెటర్లకు ప్రీతి ఆలూపరాఠాలు!



**మొహాలి:** బాలివుడ్ నటి ప్రీతి జింటా ఐపిఎల్‌ఫ్రాంచైజీలోని పంజాబ్‌కింగ్స్‌కు సహాయజమాని. ప్రస్తుతం ఐపిఎల్ సీజన్‌లో తన జట్టునుప్రోత్సహించే ఆమె గతంలో తనకు ఎదురైన అనుభవాన్ని అభిమానులతో పంచుకుంది. 2009 సీజన్‌లో పంజాబ్‌క్రికెటర్లకోసం 120కిపైగా ఆలూ పరాఠాలను చేసినట్లు గుర్తుచేసుకుంది. ప్రీతిని ఒకక్రీడా ఛానెల్ యాంకర్ చేసిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను వెల్లడించింది. అబ్బాయిలు ఎంత తింటారనే విషయం మొదటిసారి అప్పుడే నాకు తెలిసింది. మేం దక్షిణాఫ్రికాలో టోర్నీ జరిగినపుడు అక్కంతా వారికి మంచి పరాఠాలు పెడుతున్నట్లు అనిపించలేదు. వెంటనే నేను చెఫ్‌లవద్దకువెళ్లి మీకు పరాఠా ఎలాచేయాలో నేర్పుతా అని చెప్పానన్నారు. అదిచూసిన ఆటగాళ్లు అన్నిరకాల పరాఠాలు చేయడం వచ్చా అని అడిగారని, అప్పుడే తాను మ్యాచ్‌లో మీరు గెలిస్తే ఆలూపరాఠాలుచేసిపెడతానని చెప్పానని, వారు విజయం సాధించారుని, దీనితో మా పంజాబ్‌క్రికెటర్లకోసం 120 పరాఠాలను తయారుచేసానని, ఇక అప్పటినుంచి ఆలూ పరాఠాలుచేయడం ఆపేశానని ప్రీతి జింటా సమాధానం ఇచ్చింది. వెంటనే ఆసమాధానం విన్న పక్కనే ఉన్న హర్భజన్‌సింగ్ స్పందిస్తూ ఇర్ఫాన్‌పఠాన్ ఒక్కడే 20 పరాఠాలు తిన్నాడని చెప్పడంతో అక్కడ అంతా నవ్వులు వెల్లివిరిసాయి.



## రాహుల్ స్కోరుపై నెటిజన్ల సెటైర్లు!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్‌జెయింట్స్ ఐదు వికెట్ల నష్టానికి 257 పరుగులుచేసి సునామి సృష్టించింది. ఐపిఎల్‌లో రెండో అత్యధికస్కోరు నమోదుచేసింద. ఇ కైల్‌మేయర్స్, స్టోయినిస్ అర్ధసెంచరీలకు ఆయుష్ బదౌని 43 పరుగులు, నికోలస్‌పూరన్ 45 పరుగులు తోడయి లక్నోభారీ స్కోరుకు మద్దతిచ్చింది. బదులుగా పంజాబ్‌కింగ్‌స 19.5 ఓవర్లలో 201పరుగులకే పరిమితం అయింది. లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ బ్యాట్‌తోచేసింది. రాహుల్‌వల్లే లక్నో ఇంత భారీ స్కోరుచేసిందని నెటిజన్లు పోస్టులు వెల్లువెత్తించారు. ఈమ్యాచ్‌లో రాహుల్ 12 రన్స్‌చేస్తే తొమ్మిది బంతులు మాత్రమే ఎదుర్కొన్నాడు. రాహుల్ త్వరగా ఔట్ కావడంవల్లనే లక్నో భారీ స్కోరు సాధించిందని చెప్పారు. ఆ జట్టు 16 ఓవర్లలోనే 200 పరుగులుచేయడానికి కారణం కూడా ఇదేనని చెప్పారు. అందుకే ఐపిఎల్‌లోనిమిగిలిన జట్లు ఈ అంశం చూసి రాహుల్‌ను త్వరగా ఔట్‌చేయండంటూ నెటిజన్లు సెటైర్లువేస్తున్నారు. ఇదే మంచి వ్యూహం అంటున్నారు. రాహుల్ త్వరగా ఔట్ అయితే లక్నో మోస్ట్ డేంజరస్ టీమ్ అంటూ జనాలు సెటైర్లు వేస్తున్నారు. ఈసీజన్‌లో రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్న లక్నో అత్యధిక స్కోరకు 159/8. అదే రాహుల్ 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఉన్న సందర్భాల్లో ఆజట్టుచేసిన అత్యల్ప స్కోరు 193/6. ఈసీజన్‌లో రాహుల్ ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌ల్లో 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఎదుర్కొనగా మూడు సందర్భాల్లో జట్టు 200కిపైగా రన్స్‌చేసింది. రాహుల్‌ఫ్యాన్స్ మాత్రం ఆతడిని వెనకేసుకొస్తున్నారు. 193 చేసిన పిచ్‌కాకుండా మిగతావన్నీ బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లే. అదే రాహుల్ రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్నది కఠినమైన పిచ్‌లపైనే అని సమర్థిస్తున్నారు.

## సెలక్షన్‌టీమ్ మీటింగ్స్‌లో నేనెప్పుడూ లేను!: రవిశాస్త్రి




**ముంబయి:** బిసిసిఐ సమావేశాల్లో లెక్కకుమించిన సభ్యులు పాల్గొనడం బిసిసిఐ రూల్స్‌కు విరుద్ధమని మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి వెల్లడించాడు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో టీం సెలక్షన్ సమావేశాల్లో చాలామంది పాల్గొనేవారని అంతమంది పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమన్నాడు. తనకు ఈ సమావేశాలపై ఎలాంటి అనుభవం లేదని, నేను జట్టుతో ఉన్న ఏడు సంవత్సరాల్లో ఒక్కసారికూడా సెలక్షన్ మీటింగ్‌కువెళ్లలేదని అన్నాడు. నన్ను ఎవ్వరూ ఆహ్వానించలేదు కూడా అని ఈ లాంగ్‌రన్‌లో జట్టులోని కుర్రాళ్లతోనే చాలాసమయం గడుపుతామని, కాబట్టి సెలక్టర్లు ఏం ఆలోచిస్తున్నారో తెలుసుకోవడం చాలా ముఖ్యమని ఓటింగ్ అవకాశం ఇవ్వకపోయినా సెలక్టర్‌దోరణి తెలుసుకోడానికైనా ఈ సమావేశంలో పాల్గొనాలని వివరించాడు. ప్రస్తుతం సెలక్టర్లమీటింగ్‌లో కోచ్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ ఇద్దరూ పాల్గొంటున్నట్లు తెలుస్తోందని, సెలక్టర్ల ఆలోచనావిధానం తెలిస్తే జట్టుకు ఏంకావాలోచేసే ఛాన్స్ ఉంటుందని, కానీ తనకు ఎప్పుడూ ఈ మీటింగ్‌లో పాల్గొనే ఛాన్స్‌రాలేదన్నాడు. అసలు ఈ మీటింగ్ ఎలా ప్రారంభం అవుతుందో కూడా తనకు అవగాహన లేదన్నాడు. ఎలా మొదలవుతాయో ఎలా ముగుస్తాయోకూడా తెలియదని, గడచిన మూడునాలుగేళ్లలో చాలామంది పాల్గొన్నారని, రూల్స్‌ప్రకారం ఈ మీటింగ్స్‌లో వాళ్లు పాల్గొనకూడదని, ఇది బిసిసిఐ రాజ్యాంగానికి విరుద్ధమని, కానీ వాళ్లంతా పాల్గొన్నట్లు సమాచారం ఉందని రవిశాస్త్రి అన్నాడు.

## రోహిత్ బర్త్‌డేకు భారీ కటౌట్!



**హైదరాబాద్:** ముంబయి ఇండియన్స్ టీమ్ కెప్టెన్ రోహి త్‌శర్మ 37వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరగను న్నాయి. హైదరాబాద్‌లో రోహిత్‌కు ఉన్న కోట్లాది అభిమా నులందరూ కలిసి భారీఎత్తున కటౌట్ ఏర్పాటుచేస్తు న్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 1987 ఏప్రిల్ 30న జన్మించిన రోహిత్‌శర్మ ఆదివారం 36వ బర్త్‌డే జరుపకుంటున్నారు. ఓపక్క ఫ్రాంచైజీ ముంబయి ఇండి యన్స్ ఘనంగ ఏర్పాట్లుచేస్తుంటే ఆతడి ఫ్యాన్స్‌కూడా ఘనమైన ఏర్పాట్లుచేస్తున్నారు. హైదరాబాద్‌లోని రోహిత్ అభిమానులు ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో 60 అడుగుల కటౌట్ ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. సుదర్శన్‌థియేటర్‌ముందు ఈభారీ కటౌట్‌ను ఏర్పాటుచేస్తామని చెపుతున్నారు. భారత్‌లో ఒక్రికెటర్‌కు ఇంత భారీ కటౌట్ ఏర్పాటుచేయడం ఇదేప్రథమం. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో సినిమా హీరోల కటౌట్‌లే దర్శనమిస్తాయి. కానీ రోహిత్‌శర్మ బర్త్‌డే కారణంగా ప్రత్యేకంగా ఆతని కటౌట్‌ను ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. నగరంలో రోహిత్ అంటే చాలామంది పడిచచ్చేవారున్నారు. వారంతా ముంబయి ఇండియన్స్‌ను అందుకే అభిమానిస్తారు. సన్‌రైజర్స్‌తో హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో ముంబయి అభిమానులు, సన్‌రైజర్స్ అభిమానులతో గొడవలుపడిన విడియోలు కూడా హల్‌చల్‌చేసాయి. అంతపిచ్చిగా అభిమానించే ఫ్యాన్స్ రోహిత్ బర్త్‌డేకు ఈ భారీ కటౌట్ ఏర్పాటుచేసి తమ అభిమానాన్ని చాటుకోవాలని భావిస్తున్నారు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526 .RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14